THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Thirtysecond Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 24th March, 1979.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Opening of Medical College at Nellore

397—

* 3942-(B) Q.—Sri Pellakuru Ramachandra Reddy (Kovuru) :—
Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether there are representations from the people of Nellore district pending for a long time for opening a medical college at Nellore;

(b) whether it is a fact that some philanthrafic people have come forward with donations; and

(c) whether it is also a fact that a good suitable big hospital building is available at Nellore for the location of the Medical College?

ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి (శ్రీ ఎ. మదన్ మోహన్) :—(ఎ) అవునండి. ఆధునిక వైద్యంలో ఎట్టి ప్రైవేట్ వైద్య కళాశాలను ప్రారంభించటాన్ని ప్రోత్సహించరాదని ప్రభుత్వం నిర్ణయించింది.

(బి) అవునండి.

(సి) అవునండి. వైద్య కళాశాలకు ఏర్పాటు చేయటానికి ఆ భవనం సరిపోదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (వెంకటగిరి) :— దీనిని పరిశీలించి నెల్లూరులో ఒక వైద్య కళాశాలను ప్రారంభించడానికి నిర్ణయం తీసుకుంటారా ? వారు ఎంత విరాళం ఆఫర్ చేసారు. ఆ వ్యక్తుల పేర్లేమిటి ?

---

*An asterisk before the name indicates confirmation by the Member.

Sri A. Madan Mohan :—Sir, Dr. C. P. Ramaswamy Iyyar Educational Trust registered under the Societies Registration Act with head quarters at Madras, proposed to start a Medical College at Nellore. Later on, a Citizens' Committee, Nellore have also met and passed a resolution and they have also requested the Collector and Superintendent of Police to be associated with the Committee. The Chief Secretary has permitted them to be associated with the Committee. The Committee wanted to start a raffle to collect funds and for which they wanted the permission of the Government. Apart from the point whether permission should be granted or not, Government is not interested in starting any private medical college. Medical Council of India has laid down certain norms. Unless a particular medical college comes up to certain standards as envisaged by the Medical Council of India, it will not be recognised by the Medical Council of India and there is every possibility of the Medical Council de recognising such college if it differs from what has been laid down. That being the situation, we thought that we should not encourage any more medical colleges. As it is we have taken over private medical colleges viz. Kakatiya Medical College, Warangal and Rangaraya Medical College, Kakinada and the Government had a sad experience however sincerity and enthusiasm the people have got in starting these medical colleges, and finally the entire burden of these two colleges has fallen upon the Government and the Government was put in an embarassing position.

As, I have already submitted, the Medical Council is not encouraging any private colleges, thus the question of allowing any private medical college does not arise.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—ప్రయివేటు మెడికల్ కాలేజీకన్నా ప్రభుత్వ పరంగా అక్కడ మెడికల్ కాలేజీ పెట్టడానికి ప్రయత్నం చేస్తారా ఆ విరాళం తీసుకొని.

Sri A. Madan Mohan:—No Sir. We have reduced the number of seats in the medical colleges as per the directions of the Medical Council of India. They have actually laid down certainl normal. It depends upon (1) Students population; (2) medical facilities made available and (3) teaching hospitals should have certain standards. All these three conditions have to be taken into consideration before we really think of starting a medical college. The question of starting any private medical college does not arise at the moment.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి (నెల్లూరు):- దొడ్ల సుబ్బారెడ్డిగారు ఈ హాస్పిటల్‌కు 100 ఎకరాల స్థలం ఇచ్చినప్పుడు అక్కడ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడానికి సంకల్పించారు నెల్లూరు ప్రజలు ప్రభుత్వ పరంగా సహాయం చేస్తే విరాళాలు ఇవ్వడానికి ఎప్పటినుంచో సిద్ధంగా ఉన్నారు. కాబట్టి అటువంటి ఆలోచన ఏమైనా పరిశీలిస్తారా?

Sri A Madan Mohan:—Sir, we had with us another resolution passed by the Chamber of Commerce, Eluru. They wanted to start a similar medical college. From Nalgonda also some people came and discussed with me about the starting of a private medical college; and there is no end. We cannot concede to one request and refuse the other.

Sri A. Eswar Reddy (Tirupathi):—When people can afford for their education, what is wrong in starting a medical college? ఇప్పుడు మణీపాల్‌లో టి.ఎ. పాయ్ అనే ఆయన ఎడ్యుకేషన్ సొసైటిని పెట్టి చక్కగా నిర్వస్తున్నారు. మన రాష్ట్రంలో ఫిలాంతరపిస్ట్సు చాలా మంది ముందుకు వచ్చి నిధులు ఇచ్చి బిల్డింగులు ఇస్తామని అంటే అటువంటిది ప్రారంభించడానికి అభ్యంతరమేమిటి? వీరికి కాపిటేషన్ ఫీజు మీద నిబంధనలు పెట్టుకోండి లేక అడ్మిషన్సుకు నిబంధనలు పెట్టుకోండి. కాని చదువుకొని వైద్యులు కావాలంటే మన రాష్ట్రం పరిరక్షించదా?

శ్రీ ఎ మదనమోహన్:—కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీని 17 లక్షలతో వారు మొదలు పెడితే ఈనాడు 51 లక్షలు అయ్యింది, ఇంతవరకు ప్రభుత్వం తరఫునుంచి ఫెసిలిటీసు ఇచ్చారు. కాకినాడ రంగరాయ ప్రయివేటు మెడికల్ కాలేజీ ట్రస్టువారు 92 లక్షలు ఇవ్వవలసి ఉంది. ఇంతవరకు వారు చెల్లించ లేదు. ఆరంభంలో ఎంతో ఉత్సాహంగా చేసినా మళ్లీ మొత్తం ప్రభుత్వం నెత్తిమీద పడుతుంది కనుక అటువంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు.

శ్రీ బి. సమ్మయ్య (పర్కాల ఎస్.సి):—మన రాష్ట్రంలో 2 ప్రయివేటు మెడికల్ కాలేజీలు ఉన్నాయి. 1. కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజి. 2. కాకతీయ మెడికల్ కాలేజీ. 1977లో కాకతీయ మెడికల్ కాలేజీని ప్రభుత్వం తీసుకున్నది. ఇంతవరకు అక్కడున్నటువంటి సర్వీసు మాటర్సును డిసైడు చేయలేదు. జూన్, జూలై మాసాలలో కొంత మంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారు. అటువంటివారి సమస్యలు తీర్చలేదు. కాబట్టి మంత్రిగారు ఈ విషయంలో తగు చర్యలు తీసుకుంటారా?

మిస్టరు స్పీకరు :—ఈ ప్రశ్నకు మీరు అడిగిన సప్లిమెంటరీకి సంబంధం లేదు.

శ్రీ బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు):—అధ్యక్షా, నెల్లూరు పట్టణంలో గవర్నమెంటు హాస్పటల్‌కి సంబంధించి వెయ్యి పడకలు ఉన్నాయి. గవర్నమెంటు హెడ్‌క్వార్టర్సు హాస్పటలు 250 పడకలున్నాయి. టి. బి. హాస్పటలులో 250 పడకలు, మెటర్నిటి హాస్పటలు, అలానే సిడియాట్రిక్ హాస్పటల్, మొత్తం వెయ్యి పడకలు మెడికల్ కౌన్సిలు నిర్ణయించిన అన్ని స్టాండర్డ్సు కూడా నెల్లూరు పట్టణంలో ఉన్నాయి. మెడికల్ కాలేజి స్థాపించేదానికి పునరాలోచన చేయించడానికి మంత్రిగారు పూనుకుంటారా? 8-40 a. m.

శ్రీ ఎం మదన్‌మోహన్:—నెల్లూరు అవసరాలను గాని లేక నెల్లూరులో ఉండబడే ఫెసిలిటిస్ దృష్టిలో పెట్టుకుని కాదండి. రాష్ట్రవ్యాపితంగా మనకు

వచ్చే ప్రెజర్సు ఏమిటి ? మనకు ఉన్న అనుభవము ఏమిటి, మెడికల్ కౌన్సిలు వారి ఆలోచన ఏమిటి, ఈ మూడింటిని దృషిలో పెట్టుకొని ప్రభుత్వం ఆలోచించ వలసి ఉంటుంది కనుక ప్రస్తుతం అటువంటి ఆలోచన ఏమీ లేదు.

## Distribution of Vitamin 'A' to the children to prevent blindness

398—

*3827 Q.- Sarvasri M. Omkar (Narsampet), M. Yarraiah Reddy (Bhadrachalam) K. Satyanarayana (Repalley) and Smt. M. Swarajyam (Thungathurthy):--Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that the Hon'ble Chief Minister announced on 16-1-79 that 90% of the children in the State would be covered by a programme of free distribution of vitamin 'A' to prevent blindness; and

(b) it so, when will it come into force?

ఆరోగ్య వైద్యశాఖా మంత్రి (శ్రీ ఎ. మదన్ మోహన్):—(ఎ) అవునండి.

(బి) అది 1979, మే నెలలో అములులోకి వస్తుంది.

శ్రీ ఎం. ఓంకార్ :—రాష్ట్ర వ్యాపితంగా అన్ని ప్రాంతాలలో అమలు జరుపుతారా, లేక సెలెక్టెడ్ ప్లేసెస్‌లోనేనా ? ఇది ఎంత కాలం ఉంటుంది, శాశ్వతంగా ఉండేదేనా లేకపోతే ఎక్స్‌పరిమెంటల్‌గా నెలా రెండు నెలల వరకేనా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ముఖ్యమంత్రిగారు సరోజినిదేవి హాస్పటల్‌లో మాట్లాడుతూ చెప్పారు. నాడు డాక్టర్ వర్మ అని వారు కూడా వచ్చినారు. వారు తన ఉపన్యాసంలో ఈ విషయం చెప్పినపుడు చైల్డు ఇంటర్ నేషనల్ ఇయర్ కనుక మనకు సెంటర్ నుంచి వచ్చే సహాయాన్ని దృష్టిలో పెట్టుకొని, వేరే ఆర్గనైజేషన్సు ఇచ్చే సహాయాన్ని దృష్టిలో పెట్టుకొని అదనంగా రాష్ట్రము కూడా ఖర్చు పెట్టి దీనిని క్రాష్ ప్రోగ్రాముగా నడుపుతాము అన్నారు. ఇది ఏదో సెలెక్టెడ్ ప్లేసెస్‌లో కాదు మొత్తం రాష్ట్ర వ్యాప్తితంగా ఇది నడపబడుతుంది. ఇది మే నెల నుంచి అములులోనికి వస్తుంది.

## Treating the Scavenging staff as Class IV Employees in Municipalities

399—

*3942-F. Q-Sri B. Sammaiah (Parkal):--Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that the scavenging staff working in Municipalities are not being regarded as Class IV employees ;

(b) if so, the reasons therefor;

(c) whether the Government will consider to treat the scavenging staff as Class IV Employees in Municipalities giving them pay scale equivalent to Class IV employees and providing medical facilities; and

(d) if so, the steps taken by the Government in this regard?

మునిసిపల్ పరిపాలన శాఖామంత్రి (శ్రీ వడ్డె నాగేశ్వరరావు):— (ఎ), (బి) పారిశుద్ధ్య సిబ్బంది పురపాలక సంఘాలలో ప్రజారోగ్య పనివారుగా పనిచేస్తున్నారు. వారికి నిర్ణీత జీతం చెల్లించేవారు. 1-4-1977 నుండి వారికి రూ. 155-3-185-4-205 స్కేలు నిర్ణయించి, 4వ తరగతి ఉద్యోగులకు వర్తించే పింఛను, గ్రాట్యుటీ సెలవు ప్రయోజనాల వంటి అన్ని ఇతర ప్రయోజనాలు ఇస్తున్నారు.

(సి), (డి) ప్రజారోగ్య పనివారికి రూ. 155-3-185-4-205 స్కేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ స్కేలు 4వ తరగతి ఉద్యోగుల స్కేలు కన్నా కొద్దిగా తక్కువగా వుంది. పురపాలక సంఘాలకు స్వంత డిస్పెన్సరీలు ఉన్నచోట్లలో వారు ఉచిత చికిత్స సదుపాయం పొందుతున్నారు.

శ్రీ బి. సమ్మయ్య :—రాష్ట్రవ్యాపితంగా పురపాలక సంఘాలలో పని చేసేటటువంటి పారిశుద్ధ్య సిబ్బంది యొక్క సమస్య ఇది. రెండు సంవత్సరముల క్రితము రాష్ట్రవ్యాపితంగా పురపాలక సంఘాలలో పనిచేసేటటువంటి వీరంతా స్ట్రైకు చేయడం కూడా జరిగింది. నాలుగవ తరగతి ఉద్యోగులుగా వీరిని ట్రీట్ చేయాలి అని, మరి మంత్రిగారే చెప్పారు కొన్ని స్కేల్సు పెంచామని. మరల వారే చెబుతున్నారు. నాలుగవ తరగతి సిబ్బంది కంటే కొంచెము తక్కువగా ఉందని. అటువంటి ఆ భేదము ఎందుకు ఉండవలసి వచ్చింది ? మరి దీనిని ఇప్పటికైనా ప్రభుత్వము సవరించి నాలుగవ తరగతి ఉద్యోగునకు సమానంగా వారికి జీతాలు ఇస్తూ నాలుగవ తరగతి ఉద్యోగులకు ఉన్న సదుపాయాలు అన్నీ వీరికి కలిగిస్తారా ? ముఖ్యంగా వారు స్కావెంజింగు స్టాఫ్ కాబట్టి వారు ఎప్పుడు మురికి వీధులతోటి పని చేస్తారు కనుక వారికి ప్రత్యేకమైన మెడికల్ సదుపాయాలు కలిగించడానికి ప్రభుత్వము ఇప్పటికైనా తగిన చర్య తీసుకుంటుందా ?

శ్రీ వడ్డె నాగేశ్వరరావు :—ఈ డిమాండు ఇప్పుడు పే రివిజన్ కమీషనులో ఉంది. వారి పరిశీలనలో ఉంది. త్వరలో ఆ విషయాలు అన్నీ వారికి కావలసిన సబ్బులు, తుడుచుకోడానికి గుడ్డలు అవి ఇవ్వడం, చేస్తాము. మందులు మనకు మునిసిపాలిటీలలో ఉన్న డిస్‌పెన్సరీస్‌లో వారికి ఉచితముగానే ఇస్తున్నామని కూడా మనవి చేస్తున్నాను. అట్లా ఎక్కడైనా ఇవ్వడంలేదు అని వేరేగా నాకు తెలియపరిస్తే నేను తప్పకుండా చర్య తీసుకుంటాను.

శ్రీ పి. బి. తిరుమలయ్య (వికారాబాద్ ఎస్.సి.) :—మున్సిపాలిటీలో పని చేసే ఈ ఉద్యోగులకు 150, 200 రూపాయలు ఇస్తే ఈ వేళ ధరలు పెరిగి పోయాయి, మీకు తెలుసు. ఎప్పుడూ వెయ్యి రూపాయలు ఉన్నవారికే పెంచుతున్నారు. వీరు రోడ్లు మురికి కాలువలు సాపు చేసే ఉద్యోగులు. రాత్రి 5 గంటలకు లేచి ఇది వారు చేయవలసి వస్తుంది. వీరు 24 గంటలూ కూడా పనిచేస్తూ ఉంటారు. మరి వారికి జీతాలు సరిపోతాయా ? మంత్రిగారు దీనిపైన తగు చర్య తీసుకుంటారా ?

శ్రీ వడ్డె నాగేశ్వరరావు :— వీరి యూనియస్ పెద్దలు, ప్రభుత్వమువారు అంగీకరించిన స్కేల్సు. కొద్ది తేడాలు కూడా ఉన్నవి. పరిశీలించి ఇవ్వాలి అనే నిర్ణయంలో ఉంది. ఇది తొందరలో ఈ నెలాఖరు లోపల ఈ పే కమీషనర్ నిర్ణయం తీసుకుంటారు.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపూర్) :— సెప్టెంబరులో ఎగ్రిమెంటు జరిగింది. మంత్రికి, స్కేవెంజింగు స్టాప్‌కి, నాయకులం రికి మధ్య సెప్టెంబరులో ఎగ్రిమెంటు జరిగినది. అప్పుడు ఎగ్రిమెంటు జరిగితే ఇంతవరకు జి. ఓలు రాలేదు వీరు మరల అక్కడనుంచి ఇక్కడకు వచ్చి తిరిగి వివిధ డిపార్టుమెంటు వారందరిని కలిశారు. మేము కూడా పోయి కలిశాము. వారు ఆలస్యము చేస్తున్నారు. ఆ జి. ఓ. ఇవ్వని కారణం చేత అక్కడ అమలు జరగడంలేదు. మరల మేము స్ట్రైకు చేయవలసిన పరిస్థితి వచ్చింది అని చెబుతున్నారు. అందువల్ల గ్రాట్యుటీ, మెడికల్ ఫెసిలిటీస్ వగైరాలకు వెనువెంటనే జి. ఓ.లు ఇస్యూ చేసి అందుకుంటారా ?

శ్రీ వడ్డె నాగేశ్వరరావు :— మాదగ్గర జరిగినటువంటి పరిష్కారంలో కొన్ని జి. ఓలు ఇవ్వడం జరిగింది. ఇంకా కొన్ని జి. ఓలు ఇవ్వలేదని యూనియస్ నాయకులు కూడా నాకు చెప్పడం జరిగింది. అది త్వరలో ఇచ్చేదానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. నేను వారికి ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది. కాని పని ఒత్తిడి వల్ల కొంత ఆలస్యము అయినమాట వాస్తవమే. అయితే ఈ నెలాఖరులోపల వారికి అమోదం జరిగినటువంటి విషయాలలో తప్పకుండా జి. ఓ.లు ఇచ్చేదానికి ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి రామసుబ్బారెడ్డి (లక్కిరెడ్డిపల్లి):— అధ్యక్షా, ముఖ్యంగా వీరిని నాలుగవ తరగతి ఉద్యోగులుగా పరిగణించేదానికి ప్రభుత్వానికి ఇంత ఆలస్యము అయితే ఎట్లా ? వీరికి నాలుగవ తరగతి వారికి ఇచ్చే అన్ని సౌకర్యాలు కలుగజేస్తూ వీరిని కూడా నాలుగవ తరగతి ఉద్యోగులుగా పరిగణించాలని కోరుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— యూనియన్ ప్రతినిధులు గవర్నమెంటు మధ్య ఎగ్రిమెంటు జరిగి చాల కాలము అయింది కదా. ఇంతవరకు జి. ఓ లు రాక పోవడానికి కారణం ఏమిటి ? దీనికి బాధ్యులు ఎవరు. అస్తమానం మళ్ళీ మళ్ళీ స్ట్రయికు జరిగే పరిస్థితులు ఉన్నాయి కదా.

శ్రీ వడ్డె నాగేశ్వరరావు :— ఇప్పుడు ఉన్న సెక్రటరీ నటరాజన్‌కి వీరికి మధ్య కొన్ని ఇంగ్లీషు పదాలు తేడాలు వచ్చినాయి. ఆ తేడాలు సవరించి మరల ఏర్పాటు చేయమని చెప్పడం కూడా జరిగింది.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లి) — ఒడంబడికని ఆ రోజు వారు వ్రాసుకొని సంతకము పెట్టారు. ఇంగ్లీషు మనకు కొత్తది కాదు. అందరికీ తెలుసు. ఎక్కడ అమలు జరిపారు ? ఏది ఇంకా అమలు జరపవలసి ఉంటుంది ?

ఇప్పటికి ఆరు మాసాలు అయిపోయింది. ఆరుమాసాలు జరిగిపోయినా మంత్రిగారి సమక్షంలో జరిగిన ఒడంబడికకు దిక్కు లేకపోతే ఎట్లా ?

శ్రీ పూల సుబ్బయ్య :—ఎగ్రిమెంటప్పుడు మేమంతా ఉన్నాము. కె. ఎల్. మహేంద్ర ఉన్నారు. ఆ రోజున ఆ ఇంగ్లీషు పదాలకు భాష్యం చెప్పబడింది. భాష్యం చెప్పినప్పటికి కూడా వారు అమలు జరపక పోవడానికి కారణం ఏమిటి ? ఏమి ఒప్పుకొని జి. ఓ.లు ఇచ్చారు ? ఏ భాగాలు ఇంకా జి. ఓ.లు ఇవ్వలేదు ?

శ్రీ వడ్డె నాగేశ్వరరావు :—తతిమావి అన్నీ ఇచ్చాముగాని; పెన్షన్ గ్రాట్యుటీ ఒకటి, నాలుగవ తరగతి ఉద్యోగులుగా శలవులు ఒకటి, ఇంకా ఒకటి రెండు ఉన్నాయి కోటేశ్వరరావుగారు కూడా మొన్ననే వచ్చి సంప్రదిస్తామని చెప్పడం కూడా జరిగింది.

Starting of Modern Dairy At Srikakulam

400—

3518-Q-Sri Nallapareddi Sreenivasulreddi (Venkatagiri):—Will the Minister for Animal Husbandry be pleased to state: 8-50 a.m.

(a) whether there are proposals to start one modern dairy at Srikakulam and milk chilling centres at Tuni, Narisipatnam, Paderu, Araku, Chintapalli and Venkatagiri: and

(b) the time by which they will be started?

పశు సంవర్ధనశాఖ మంత్రి (శ్రీ బి. రామదేవ్):—

(ఎ) శ్రీకాకుళంలో ప్రస్తుతం పాలను చలువచేసే కేంద్రం ఉంది. ఒక చిన్న తరహా పాడి పరిశ్రమ కేంద్రంగా మార్చాలని ఆంధ్రప్రదేశ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ సంకల్పించింది. అంతేకాక తుని, వెంకటగిరి, నర్సీపట్నంలలో చిన్నతరహా శీతలీకరణ కేంద్రాలను: పాడేరు, అరకు, చింతపల్లిలలో చలువ చేసే చిన్నతరహా కేంద్రాలను స్థాపించాలని కూడ ఆ సంస్థ సంకల్పించింది.

(బి) (1) శ్రీకాకుళంలో చిన్నతరహా పాడి పరిశ్రమ కేంద్రం సుమారు ఒక ఏడాది తరువాత సిద్ధం కాగలదు, దానికి అవసరమైన స్థలం లభ్యంకావడం లేదు.

(2) తునిలో చిన్నతరహా శీతలీకరణ కేంద్రం 1979, ఫిబ్రవరిలో పని చేయడం ప్రారంభించగలదు.

(3) నర్సీపట్నంలో చిన్నతరహా శీతలీకరణ కేంద్రం దాదాపు 1979, జూలై నాటికి పని ప్రారంభించగలదు.

(4) వెంకటగిరిలో నెలకొల్పబడుతున్న చిన్నతరహా శీతలీకరణ కేంద్రం పని దాదాపు 1979, డిశంబరు నాటికి పూర్తి కాగలదు.

(5) పాడేరు, అరకులలో పాలను చలువచేసే చిన్నతరహా కేంద్రాలు 1979 మార్చి ఆఖరులో పని ప్రారంభించడానికి సిద్ధంకాగలవని ఆశించబడుతున్నది.

(6) చింతపల్లిలో పాలను చలువచేసే చిన్నతరహా కేంద్రం 1979 సెప్టెంబరు నాటికి సిద్ధం కాగలదని ఆశించబడుతున్నది.

శ్రీ ఎన్. శ్రీనివాసుల్ రెడ్డి :—శ్రీకాకుళం డైరీకి ఎంత ఖర్చవుతుంది? మిగతాచోట్ల పెట్టే మిల్క్ ఛిల్లింగ్ సెంటర్స్‌కు ఒక్కొక్క దానికి ఎంత ఖర్చవుతుంది? వీటి కెపాసిటీ ఎంత?

Sri B Ramdev : —Sir, it is proposed to construct at a cost of Rs. 12.70 lakhs and 6,000 litres is the capacity per day. Out of this Rs. 12.70 lakhs, Rs. 4.7 lakhs has been provided from the Six Point Formula and the balance has to be provided under plan scheme 1979-80. Inspite of several efforts we have not been able to acquire a suitable site for the centre, so far. Mini Chilling Centre, Tuni : —Rs. 15.50 lakhs has been provided from the Six Point Formula programme. The Civil works are completed except some minor works which are under completion; Mini Chiling centre at Narsibeth :—Rs. 5.00 lakhs were provided already and Rs, 7.00 lakhs from the plan fnds during 1977-78 and 1978-79; Mini Chiling Centre at Venkatagiri : —Rs. 5.00 lakhs were provided from Six Point Formula Programme and Rs. 2.00 lakhs are providing from Small Farmers Developing Agency programme and Rs. 4.00 lakhs was provided under normal plan funds Mini Chiling Chiling Centres at Peduru, Araku and Chitapalli : — These have been established with the assistance of I.T.D.A., i.e., Integrated Tribunal Development Agency provided by the District Collector for the benefit of the Tribals in the area. The estimated cost of each unit is Rs. 4.50 lakhs.

Sri N. Srinivasul Reddy:—Sir, what is the capacity?

Sri B. Ramdev:— Sir, the Chiling Centres capacity vary from 4 to 6 lakh litres from season to season.

శ్రీ వి. నరసింహారావు (కొత్తూరు) :—శ్రీకాకుళం జిల్లాలో స్థల సేకరణ ఎందుకు చేయలేదు? ఒకవేళ శ్రీకాకుళం పట్టణంలో లేకపోతే అది తాలూకా కేంద్రానికి తరలించి అయినా ఆ స్థలం సేకరించి త్వరగా కట్టించేందుకు ప్రయత్నం చేస్తారా?

శ్రీ బి. రాందేవ్ :—మీరు సహాయం చేయండి. చూపించండి, వారు తీసుకుంటారు.

శ్రీ ఎమ్. ఆదయ్య :—తునిలోని మిల్క్ ప్రాజక్టు ఏ దశలో ఉంది? ఎప్పుడు పూర్తి అవుతుంది?

శ్రీ బి. రాందేవ్ :—ఈ నెలాఖరులో చేయగలము. లేదా ఏప్రిల్‌లో అవుతుంది.

Supply of Frozen Semen from Vizag to Srikakulam District Key Village Centres.

401—

* 3939—N-Q.-Sri V. Narasimha Rao:—Will the hon. Minister for Animal Husbandry be pleased to state:

(a) whether it is a fact that Semen supply from Semen collection centre to the key village centres and insemination centres is stoppd in Srikakulam district since one month:

(b) if so, the reasons therefor;

(c) whether there is any proposal before the Government to distribute Frozen semen from Visakhapatnam district key village centre;

(d) if so, when; and

(e) if not, the reasons therefor?

శ్రీ బి. రాందేవ్ :—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) అవునండీ.

(డి) 1973, ఆగస్టు నుండి.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ ప్రశ్న 1978కి సంబంధించింది అనుకుంటాను. ఆ కాలంలో 1978లో సెంట్రలైజుడు సెమన్ కలెక్షన్ సెంటర్, శ్రీకాకుళంలో, మూడునాలుగు పశువులు చచ్చిపోయిన తరువాత అకస్మాత్తుగా మూడు రోజులు సెమన్ కలెక్షను అపి సప్లయి చేయలేకపోయింది. తరువాత దానిని రెస్టోరు చేసినారు. ఇప్పుడు ఏమీ ఇబ్బంది లేదు. ఫ్రోజన్ సెమన్ కూడా ఆగస్టు నుంచి సప్లయి చేస్తున్నారు కంటయినర్సు వచ్చిన తరువాత వేరే సెంటర్సులో కూడా చేయగలము.

శ్రీ వి. నరసింహారావు:—మంత్రి ఎ. కి సమాధానం లేదు అని చెప్పారు. పాలకొండ, వీరఘట్టానికి కీ విలేజి సెంటర్సు ఓపెన్ చేశారు. ఆ కీ విలేజి సెంటర్సుకు కనీసం 2 మాసాల నుంచి సెమన్ సప్లయి చేయలేదు. విశాఖపట్టణం నుంచి వస్తున్న ఫ్రోజన్ సెమన్ అయినా సప్లయి చేయడానికి లేకుండా ఉన్నందున అక్కడి రైతులు ఇన్‌మినేషన్ చేయించుకోవడానికి బాధపడుతున్నారు. తమకు వచ్చిన సమాచారం తప్పు. ఫ్రోజన్ సెమన్ గానీ మామూలు సెమన్ గానీ సప్లయి చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ బి. రాందేవ్:—ప్రయత్నం చేస్తాను. మూడు రోజులే సప్లయి చేయలేదని చెప్పినారు.

I think this pertains to 1978 and the Centralised Semon Collection Centre. Frozen semon was supplied. Regarding Frozen semon Plant,

it is at Vizag under Swiss programme and this plant is under operation and it is supplyiug frozen semon. There is another Liquid Nitrozen Plant with Swiss Assistance, which is going to be erected shortly, at Srikakulam. అక్కడ ఆ ప్లాంటు వచ్చిన తరువాత ఇబ్బంది ఉండదు. తొందరగా ఫ్రోజెన్ సెమన్ సప్లయి చేయమని ఎక్కువ సెంటర్సుకు ఆదేశాలు ఇస్తాము. No sooner the containers are received that will be considered.

### Irregular Payment of Maktha of Temple Lands by tenant of Lakshminarasimha vari Temple, Barriplem.

402—

* 3944-(O)-Q—Sri M. Venkaiah Naidu (Udayagiri) :—Will the Minister for Planning and Endowment be pleased to state :

(a) whether it is a fact that th tenant of Sri Lakshminarasimha Swamy vari Temple, Barr p 'en village in Tenali Taluk, Guntur district is irregular in paying the maktha of temple lands;

(b) if so, for how many years he was defaulter;

(c) the action taken by the Government to recover the dues:

(d) whether it is also a fact that the lease deed was entered into with the present lessee by one of the Hereditary trustees of the temple;

(e) whether he is related to the trust e; and

(f) the action taken against the trustee who was responsible for the loss of the temple income?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ వి. వెంకట నారాయణ):—(ఎ) అవునండి.

(బి) ఆయన 1974-75, 1976-77 నుండి 1978-79 వరకు మొత్తం నాలుగు సంవత్సరాలకు కౌలు చెల్లించలేదు.

(సి) ఈ నాలుగు సంవత్సరాలకు కౌలుదారు ఆంధ్ర ప్రదేశ్ కౌలుదారి చట్టంలోని 8వ విభాగం క్రింద దాఖలు చేసిన రిమిషను పిటిషను తెనాలి, తహసీల్దారు వద్ద పెండింగులో ఉన్నందున బకాయిలు వసూలు చేయడానికి వీలు కాలేదు.

(డి) అవునండి.

(ఇ) అవునండి.

(ఎఫ్) గుంటూరులోని అసిస్టెంటు కమీషనరు దేవాదాయ చట్టంలోని 26వ విభాగం క్రింద అనువంశిక ధర్మకర్తపై ఆరోపణలు మోపి, ఆయనను సస్పెండు చేశారు. విచారణ పెండింగులో ఉంది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు.— 74 నుంచి 79 వరకు మక్తా కట్టలేదు. ప్రకాశం జిల్లాలో మెట్ట ప్రాంతంలో అయితే పంట పండలేదనవచ్చు. తెనాలిలో ఒక తుఫాను సందర్భంలో తప్ప పంటలు పండాయి. అతను తాసిల్దారుతో కుమ్మక్కయి పండనట్లుగా వ్రాయించుకోడానికి గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నాడు దాదాపు వ్రాసాడని కూడా తెలిసింది. తాసిల్దారు అతని రెవ్యూ పిటిషన్ ఏక్సెప్టు చేశాడని తెలిసింది. అందువల్ల దీంట్లో కొంత ఫ్రాడ్ ఉంది. మంత్రి ఇంకేదన్నా మార్గం చూసి దానిని రాబట్టడానికి ప్రయత్నం చేస్తారా ? Suspension is not a punishment. ట్రస్టీని సస్పెండ్ చేశారు ట్రస్టీ మేల్లుకు ఉయన. అయన కౌల్దారుడు. ఆయన దగ్గర నుంచి 4 సంవత్సరాల మక్తా రాబట్టడానికి ఏమి చర్య తీసుకోబోతున్నారు?

శ్రీ వి. వెంకటనారాయణ:— అది నిజమే ఈయన అనువంశిక ధర్మకర్త అనే పేరుతో తన దగ్గర బంధువుకు కౌలుకు ఇచ్చాడు. వారు వీరు కలిపి ఏదో సాకుతోటి ఈ తాసిల్దారు కోర్టులో పెండింగులో ఉన్న మాట వాస్తవం. ఇక్కడ జాప్యం అవుతున్న మాట కూడా వాస్తవం. అందువల్ల పరిష్కారం దేవాలయానికి అనుకూలంగానో, వ్యతిరేకంగానో తాసిల్దారు ఒక ఆర్డరు వేసి మనకు పంపిస్తే గానీ మనం ముందు చర్యలు తీసుకోడానికి, ముందుకు వెళ్ళడానికి వీలులేదు. ఈ అనుమానం ఉండబట్టే అసిస్టెంటు కమిషనర్ వెంటనే అతని మీద చార్జి పెట్టి సస్పెండ్ చేశాడు. పోతే హైకోర్టుకు కూడా పోయి చేశారు ఇప్పుడు ఫిట్ పర్సన్‌ను ఒకరిని వేశాము. ఈయనను కూడా థర్డ్ పార్టీగా చేస్తూ కోర్టులో డిపార్టుమెంట్ పిటిషన్ పెట్టింది. ఇది పరిష్కారం కావడానికి కొద్ది రోజులు మాత్రంపడుతుంది. అయనకు ఇతరాత్రా ఆస్థి కూడా ఉంది. అది తప్పక వసూలు చేయబడుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— చర్యలు డిపార్టుమెంటు ద్వారా బాగానే జరిగాయి. 74 నుంచి ప్రతి సంవత్సరానికి ఆ సంవత్సరం మక్తా కట్టనప్పుడు నోటీసు ఇచ్చారు కదా ? ఇచ్చినప్పుడు రిప్లయి ఇస్తారు కదా ? లేక రెవ్యూ పిటిషన్ దాఖలు చేసుకొని ఉండాలి. మరి అటువంటప్పుడు దాని మీద డెసిషన్ ఇవ్వాలి కదా ? తహసిల్దారు నాలుగు సంవత్సరాల నుంచి రిప్రజెంటేషను పెడితే దాని మీద డెసిషన్ ఇవ్వకుండా పెండింగులో పెట్టడానికి కారణాలు ఏమిటి ? తహసిల్దారును ఎడ్రసు చేసి దానిని త్వరగా డిస్పోజఫ్ చేయమని చెప్పే అధికారం ప్రభుత్వానికి ఉందా ?

శ్రీ వి. వెంకటనారాయణ:—దేవాదాయశాఖ పడుతున్న యిబ్బందులలో 9-00 a.m. ఇది ముఖ్యమైనది. రెవెన్యూ అధికారుల సహాయం పూర్తిగా దొరకడం లేదు. ఇది ఒక చోటే కాదు. అన్ని చోట్లా మేము ఇబ్బంది పడుతున్నాము. వారికి అభ్యర్థనలు పంపిస్తున్నాము. వారు తమకు ఉన్న ఉద్యోగములో ఈ టెనెన్సీ లెజిస్లేషన్ ఒక చిన్న భాగమని వాయిదాలు వేసినప్పుడు ఈ పార్టీ సర్టిఫికేట్లు పెట్టి వాయిదాలు వేసుకుంటున్నారు. ఈ ప్రాతిపదిక తీసుకొని రెవెన్యూ శాఖతో తప్పక ఉత్తరప్రత్యుత్తరాలు జరిపి వెంటనే పరిష్కారము చేయడానికి తప్పక ప్రయత్నం చేస్తాము.

శ్రీ యం. అదెయ్య (పాయకరావుపేట):— దేవుడి సొమ్ము పట్టుకు పోతున్నా వారిని పట్టుకోలేకపోతున్నాము. వారి భూములు ఎవరు అయితే పంచు కుంటున్నారో వారినుంచి శిస్తును సరయిన సమయములో రాబట్టలేక పోవడం చాలా అన్యాయం. రాష్ట్రంలో ప్రతిచోటా ఇదే పరిస్థితి జరుగుతోంది. అధికారులు ఈ భూముల విషయములో చర్యలు తీసుకోకపోతే వాటిని మింగివేయడం కూడా జరుగుతుంది. కాబట్టి మంత్రిగారు తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి. వెంకటనారాయణ:— గౌరవనీయ సభ్యులు అదెయ్యగారు చెప్పిన ఆవేదన నాకు కూడా ఉంది. ఏదో విధముగా డబ్బు ఎగగొట్టడానికి మార్గంఏమిటా అనిఆలోచిస్తున్న సమాజములో ఇప్పుడు ప్రస్తుతం ఉన్నాము. అందుచేత ఈ ప్రతిబంధకాన్ని ఈ అవరోధాన్ని తప్పించుకోడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కొరటాల సత్యనారాయణ:— ఈ రైతు కౌలు 1974–75 నుంచి బకాయి ఉన్నాడు రెవ్యూ పిటిషన్సు 10 సంవత్సరాలుగా ఉన్నాయి. 1974–75 లో పెట్టిన వాడు 1975–76 లో కూడా పెట్టాడు. పెట్టినప్పుడు ఎవరైనా అధికారిని పంపి ఆ భూమిలో ఎంత పంట పండిందే సర్వే చేస్తారు. రెవెన్యూ అధికారులతో మన ఎండోమెంట్సు అధికారులను ఎందుకు పంపలేదు. ఒక సంవత్సరం పండకపోతే రెండు, నాలుగు సంవత్సరాలలో ఆ భూమిలో ఎంత పండినదీ అంచనా వేయడానికి ఎందుకు పంపలేదు. ఆ బకాయి ఎంత ఉన్నది ?

శ్రీ వి. వెంకట నారాయణ :—1974 – 75 లో 10.38 కేజీలు, 1976–77 లో 65 బస్తాలు, 1977–78 లో 65 బస్తాలు, 1978–79 లో 92 బస్తాలు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఇతను ఏమో తిరునాళ్లు జరుపుకున్నాడు; దేవుడికి తిరునాళ్ళు మానేశాడు.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి:—1971 నుంచి 1974 వరకు ఈ టెనెన్సీ యాక్టుతో పీల్లు చేసుకుంటున్నారు. తహసిల్దార్లకు వేరే వర్కు పెడతారు. వీరు టెనెన్సీ కేసుల విషయములో రైతులతో లాలూచీ పడుతూ ఉంటారు. అందువల్ల దేవస్థానాలకు అన్యాయము జరుగుతోంది. అందుచేత ప్రత్యేకంగా దీనిని తీసివేయడమో లేక ప్రత్యేకంగా ఇందుకు తహసిల్దార్లను అప్పాయింటు చేసి ఈ కేసులు పరిష్కారము చేస్తారా ?

శ్రీ వి. వెంకటనారాయణ :—రెవెన్యూశాఖ వారిని పదే పదే అడుగుతున్నాము. వారు పరిశీలిస్తున్నామని సమాధానము చెప్పుతున్నారు. ఈ భూములు అమ్మి, కేష్ చేసి దేవాలయాలకు సరయిన ఆదాయం తెప్పించడానికి ప్రస్తుతం మనకు ఉన్న ప్రతిబంధకాలలో ముఖ్యమైనది ఇదే.

శ్రీ ఇ. సుబ్బారావు (కూచినపూడి) :—ఈ వేలంపాట ప్రతి సంవత్సరం పెడితే వారు ముందు కడతారు, కాబట్టి మనకు ఈ అవస్థ రాదు. దానిని ఒక సంవత్సరం చేసి ప్రతి సంవత్సరం వేలంపాట పెడితే మంచిదని చెపుతున్నాను.

శ్రీ వి. వెంకటనారాయణ :—అది వారి సూచనే.

శ్రీ పూల సుబ్బయ్య :—ఎప్పుడైతే 1974 లో మక్తా ఇవ్వలేదో అప్పుడే అతనిని ఎవిక్టు చేసే హక్కు ఉందికదా. ఎందుకు చర్యలు తీసుకోలేదు. మక్తా ఇవ్వకపోతే అసలు టెనెన్సీ ఆక్టు కూడా రక్షించదు. ఎవిక్టు చేయించే దానికి తహసిల్దారుకు హక్కు ఉంది. కాబట్టి 1974 లోనే కట్టకపోతే ఎందుకు ఎవిక్టు చేయించడానికి చర్యలు తీసుకోలేదు ?

శ్రీ వి. వెంకటనారాయణ:—కోర్టులకు పోవాలి. ఉన్న చిక్కు, లోపమూ అక్కడే ఉంది. ఫిజికల్‌గా ఎవిక్టు చేయించడానికి వీలులేదు. సూమోటోగా అధికారం లేకుండా ఉంది.

**Sri P. Subbaiah** :—It is only Tahsildar, not the Court.... కాబట్టి తహసిల్దారు దగ్గర పెట్టుకుంటే ఎందుకు డిలే అయింది ?

శ్రీ వి. వెంకటనారాయణ :—ఎప్పటికప్పుడు పెడుతున్నాము. జుడీషియల్ పవర్స్ క్రింద ఆ మన ఆర్డర్ ఇవ్వాలని, మనము డిఫాల్టర్ అని చెపుతున్నా విచారణలోనే కాలయాపన చేస్తున్నారు.

Upgrading of Post-Graduate Centre at Anantapur

403—

*3758 Q.-Sri A. Eswara Reddy :—Will the Minister for Education be pleased to state :

[a] whether it is a fact that the Central Government has turned down the request of the State Government to upgrade the Post-Graduate Centre at Ananthapur: and

[b] if so, the resons therefor?

విద్యాశాఖా మాత్యులు (శ్రీ బి. వెంకట్రామ రెడ్డి).—(ఎ) (బి) లేదండి. ఆ విషయం విశ్వవిద్యాలయ నిధుల సంఘం పరిశీలనలో ఉంది.

శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి :—లోగడ పి. వి. నరసింహారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నంబూరు, వరంగల్ పి.జి. సెంటర్లను యూనివర్సిటీలుగా చేశారు. అనంతపురం పి.జి. సెంటరుకు ఉన్న భూమి బాగుంది. బిల్డింగ్సు ఉన్నాయి. అనేక ఫాకల్టీస్ ఉన్నాయి. ఈ రాయలసీమ ప్రాంతమునకు మాత్రం ఈ నిర్లక్ష్య వైఖరి ఎందుకని అడుగుతున్నాను. కేంద్రము వెంటనే దీనిని ప్రత్యేక యూనివర్సిటీగా ప్రకటించాలని, అలా ప్రకటించేలా చేయమని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—నేను గౌరవసభ్యుల అభిప్రాయముతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఈ విషయములో మేము చాలా కృషి చేస్తున్నాము. ఇటీవల కేంద్ర విద్యా మంత్రిగారితోటి, తరువాత యు జి.సి వారితోటి కూడా చర్చలు జరిపాము. దీనిని వెంటనే రెసిడెన్సియల్ యూనివర్సిటీగా చేయాలనే విజ్ఞాపన చేయడం జరిగింది. వారు కొన్ని క్లారిఫికేషనులు కావాలని అంటే 1–3–1979 న వారికి వ్రాయడం జరిగింది. తిరిగి ఆంధ్ర యూనివర్సిటీ నుంచి, ఉస్మానియా

యూనివర్శిటీ నుంచి కొంత సమాచారం కావాలంటే ఆ సమాచారం పంపిస్తూ ఉన్నాము. This will be taken up expeditiously.

శ్రీ పూల సుబ్బయ్య :—కేంద్రములో అది సంజీవరెడ్డి యూనివర్శిటీయా లేక కృష్ణదేవరాయ యూనివర్శిటీయా అని తర్జన భర్జనలో ఉందని మాకు వర్తమానం వస్తోంది. ఈ రెండింటిలో ఏది?

శ్రీ బి. వెంకటార్రామరెడ్డి :—ఆ వర్తమానము నాకు అందలేదు.

Mr. Speaker :—Question No. 404 is postponed at the request of the Member.

Changing the System of Elections to the Market Committee Members

405—

*3424 Q.-Sri B. Arumugam [Vepanjeri] —Will the Minister for Marketing be pleased to state:

whether there is any proposal to elect all the members of the Marketing Committees by conducting elections, doing away with the present system of electing some members from businessmen and nominating others from agriculturists and Scheduled Castes?

శ్రీ యం. యస్. వి. ప్రసాదరావు (మార్కెటింగు శాఖామంత్రి) :— అధ్యక్షా, అటువంటి ప్రతిపాదన ప్రస్తుతానికి ప్రభుత్వ ఆలోచనలో లేదు. కాని జరిగిన రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్‌ల సదస్సు తీర్మానం ప్రకారం అక్టోబరులో డైరక్టరు గారు పరిశీ చేస్తున్నారు. వారి నుండి నిర్దిష్టమైన ప్రతిపాదనలు రాగానే ప్రభుత్వం తప్పక పరిశీలిస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. ఆర్ముగం :—ప్రస్తుతం నామినేట్ చేస్తున్నారు. ఈ నామినేట్ చేసేటప్పుడు అసలు నిజమైన వ్యవసాయదారులను, వ్యవసాయం అంటే ఏమిటో తెలియని వారిని నామినేట్ చేస్తున్నారు. ఈ నామినేట్ చేసే పద్ధతివల్ల యస్.సి.లకు వచ్చేదానికి అవకాశాలు లేవు. అందువల్ల ఇందులో యస్.సి. వారికి కూడ అవకాశం వచ్చేలా నామినేట్ చేసే పద్ధతిలో మార్పు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. యస్. వి. ప్రసాదరావు :—అసలు భూమిలేని వారికి నామినేట్ చేసే ప్రశ్నే లేదు. అక్కడి నుంచి సర్టిఫికేట్సుతో సహితముగా వచ్చినప్పుడే చేస్తారు. యస్.సి.లకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తాము.

శ్రీ వి. బి. తిరుమలయ్య :—ఈ నామినేట్ చేయడములో హరిజనులను చేయడం లేదు. అవకాశం ఇవ్వడం లేదు అంటే హరిజనులు వ్యవసాయదారులు కారా? వారిని కూడా నామినేట్ చేసేటందుకు మంత్రి వర్యులు ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. యస్. వి. ప్రసాదరావు :—హరిజనులను నామినేట్ చేయడం జరుగుతుంది. ప్రత్యేకంగా వారికి రిజర్వేషన్ను పెట్టాలని కూడా ఆలోచన చేస్తున్నాము.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఈ మార్కెటింగు కమిటీలకు నామినేట్ చేయడం అనేది ఒక పెద్ద చెడు అలవాటు. వీలైనంత తొందరలో మార్కెటింగు కమిటీలకు ఎలక్షన్ను జరిపే ప్రతిపాదన ప్రభుత్వం ముందు ఉందా ? ఆ వివరాలు సభకు తెలియజేస్తారా ? ఇప్పుడు జరిగే నామినేషన్ను ఏ ప్రాతిపదిక మీద చేస్తున్నారు ? హరిజనులకు, మిగతా బలహీనవర్గాలను నామినేట్ చేస్తున్నారు కదా, వారికి సరయిన ప్రాతినిధ్యం ఉందని వారు భావిస్తున్నారా ?

శ్రీ యం. యస్.వి ప్రసాదరావు : —ఈ ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర లేదని ఇందాక మనవి చేశాను. డైరక్టరు గారు పరీక్ష చేస్తున్నారు. ఆ పరీక్ష అనంతరం ఆయన చెప్పిన ప్రకారంగా మేము చేయడానికి సిద్ధముగా ఉన్నాము.

శ్రీ యం వెంకయ్యనాయుడు :—వారు ఈ ప్రతిపాదనలు ప్రభుత్వం ముందు లేవన్నారు.

శ్రీ ఎమ్. ఎస్. వి. ప్రసాదరావు :—ఎలక్షన్ను విషయం రాష్ట్ర సదస్సులో కొన్ని తీర్మానాలు చేశారు. ఆ తీర్మానాలను ఆయన పరీక్ష చేస్తున్నారు. ఆ రిపోర్టు వచ్చిన వెంటనే పరిశీలనలోకి తీసుకుంటాము.

శ్రీ కొరటాల సత్యనారాయణ :— ఇప్పటికి ఎన్నికలు జరుగుతున్నాయి ముగ్గురిని మాత్రం వ్యాపారస్థు నుంచి ఎన్నుకుంటారు. తక్కిన వారిని నామినేట్ చేసేది యాక్టులో వున్నది. అది డిఫెక్టివ్. వ్యాపారస్థుల నుంచి ముగురిని ముగ్గురిని మాత్రం ఎన్నుకొని రైతుల ప్రతినిధుల నందరిని ప్రభుత్వం నామినెట్ చేసే అధికారాన్ని ఆ చట్టంలో రూల్స్ పెట్టుకున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటి అంటే వ్యవసాయదారుల ప్రతినిధులు వ్యవసాయదారులచే ఎన్నుకోబడ డానికి వీలు లేకుండా వ్యాపారస్థులను మాత్రం ఎన్నుకోవడం, వ్యవసాయదారులను ప్రభుత్వం నామినేట్ చేసే విధానం చాల అధ్వాన్నంగా ఉన్నది. ప్రభుత్వం వెంటనే దీనిని మారుస్తుందా? ఎప్పుడూ మారుస్తుంది?

శ్రీ ఎమ్. ఎస్. వి. ప్రసాదరావు :—డైరక్టరుగారు పరీక్షిస్తున్నారు అని చెపుతున్నాను. ఆయన రిపోర్టు వచ్చిన వెంటనే పరిశీలనకు తీసుకుంటాము.

Sri S. Jaipal Reddy :—Sir, it is a piece of legislation. లెజిస్లేషన్ను కన్సిడర్ చేసేది సెక్రటేరియట్లోగాని డైరక్టరేట్లో కాదు. డైరక్టరు కన్సిడర్ చేస్తారు అంటున్నారు. It should be considered by the Secretariat and the Minister, for it concerns a policy and a piece of legislation.

శ్రీ ఎమ్. ఎస్. వి. ప్రసాదరావు:-మార్కెట్ కమిటి చైర్మెన్ల రాష్ట్ర సదస్సు జరిగి ది. అందులో కొన్ని తీర్మానాలు వారు చేశారు. వాటిని పరిశీలించమని ఆయనకు పంపించాము. ఆ రిపోర్టు వచ్చిన వెంటనే చూస్తాము.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :– ఏ ప్రతినిధులను నామినేట్ చేసున్నారో, ఆ నామినేషన్స్‌లో సెడ్యూల్డు కాస్టు, బలహీనవర్గాల వారికి సరైన ప్రాతినిధ్యం వచ్చినదని భావిస్తున్నారా?

శ్రీ పూల సుబ్బయ్య:—కొన్నిటికి ఎలక్షన్స్ జరిగిపోయినాయి. మార్కాపూర్ మొదలైన వాటికి ఎలక్షన్స్ జరిగి చాలా ఏండ్లు కేసుకొని వెళ్ళిపోయారు. వ్యాపారస్థుల దగ్గర నుంచి నలుగురు నామినేషన్ చేయబడిన వారు మొత్తంగా వచ్చారు. అందువల్ల తక్షణమే సవరణ తీసుకువచ్చి, పాలసీ మాటర్ కాబట్టి డైరెక్ట్‌గా మీరు లా డిపార్టుమెంట్ వారు కలిసి ప్రాసెస్ చేసి ఎమెండుమెంట్ తీసుకువచ్చి యిటువంటి అక్రమాన్ని అరికడతారా? లేకపోతే రైతాంగానికి అన్యాయం జరుగుతుంది. వ్యాపారస్థులు రైతులను బలిచేస్తారు

శ్రీ ఎం. ఎస్. వి. ప్రసాదరావు:— ప్రస్తుతం యాక్టుతో ఉన్నటువంటి విధానం అన్యాయం, అక్రమం అని చెప్పలేను గాని యివ్వాళ జరుగుతున్నటువంటి నామినేషన్ పద్ధతి అన్ని వర్గాల వారికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— నామినేట్ చేయాలంటే, ఎలక్షన్స జరగాలంటే ఒక సిస్టమ్ ఉంటుంది, అన్ని వర్గాల వారికి ప్రాతినిధ్యం యిస్తున్నారు అంటున్నారు. ముస్లిమ్‌లకు ప్రాతినిధ్యం యిస్తున్నారా? మహిళలకు ప్రాతినిధ్యం యిస్తున్నారా?

శ్రీ ఎమ్.ఎస్.వి. ప్రసాదరావు:—వ్యవసాయదారులు అయితే వ్యవసాయదారుడు అని సర్టిఫికెట్ రెవిన్యూ డిపార్టుమెంట్ నుంచి వస్తుందో ఆయనను డైరక్టర్ గారు నియమిస్తున్నారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఇంతకుముందు కేసులలో యిరుక్కొని ఉంటే అవన్ని పరిగణలోకి తీసుకోవాలని గైడ్ లైన్స్‌లో లేదా ?

9-10 a. m శ్రీ ఎమ్. ఎస్.వి ప్రసాదరావు:— యాక్టులో నిబంధనలు ఉన్నంతమేరకు ఆయన మీద అలాంటి అభియోగాలు ఉన్నప్పుడు తిరస్కారం చేయడం జరుగుతుంది, సవ్యంగా ఉన్నట్లయితే అతనిని నామినేట్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె. గోవిందరావు:— యాక్టులో చాల అన్యాయమైన ప్రొవిజన్స ఏర్పాటు చేయబడ్డాయి, ఒకప్పుడు ఆ యాక్టు పాస్ అయింది. వ్యాపారస్థులను మాత్రం ఎన్నుకోవడం. ఏ రైతులు అయితే నడిపించాలో ఆ రైతులను నామినేట్ చేయడం ఈ పద్ధతి బాగాలేదు. ఇది అన్యాయం అని భావించి దీనిని మార్పు చేయడం కోసం హై లెవెల్‌లో డెసిషన్ తీసుకొని దానికి కావలసిన ఏమెండుమెంట్ తీసుకువస్తారా ?

శ్రీ ఎం.ఎస్. వి. ప్రసాదరావు:– రైతులందరిని ఏ విధంగా ఓటర్లుగా చేర్చాలనే దానిమీద పరిశీలన చేస్తున్నారు. వారు ఏవో కొన్ని సూచనలు చేశారు. ఆ మేరకు ఏదైతే బాగా ఉంటుందనేది ఆయన చూసి రిపోర్టు యిచ్చిన వెంటనే మేము చూస్తాము.

## Transfer of Powers of Sanctioning Water Pipe Connections from P Rs to Z.Ps.

406—

*3934 L.-Q - Sarvasri V. Sobhanadreeswara Rao (Vuyyuru,) K B. Siddaiah (Puthur), S. Jaipal Reddy (Kalwakurthy) and M. Venkaiah Naidu (Udayagiri):—Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the power of sanctioning the permission for new water pipe connections has been transferred from Panchayats to the Assistant Engineers., Zilla Parishad; and

(b) whether the Government are thinking of vesting the power to the Panchayats again in view of the complaints from the people that they are experiencing difficulty with the Assistant Engineers in getting new pipe connections?

పంచాయతీరాజ్ శాఖా మంత్రి (శ్రీ ఎమ్. బాగా రెడ్డి):—(ఎ) లేదు.

(బి) ఉత్పన్న కాదు.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు:— క్రొత్తగా టాప్ కనెక్షన్స్ ఇవ్వాలంటే లోకల్ పంచాయతీ పవర్ ఉన్నది అంటున్నారు. ఒక విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు పంచాయితిలో క్రొత్తగా టాప్ కనెక్షన్స్ యివ్వమని కొంతమంది గ్రామస్థులు పిటిషన్స్ పెట్టుకుంటే పంచాయితి వారు మాకు పవర్ లేదు. జిల్లా పరిషత్‌ను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను అడగమన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను అడిగితే కలెక్టరు-గారు ఎవరికీ కనెక్షన్స్ యివ్వవద్దు అన్నారు కలెక్టరుగారికి అప్పీల్ చేసుకోమన్నారు. దానిని గురించి మంత్రిగారు విశదీకరిస్తారా?

శ్రీ ఎం. బాగా రెడ్డి:— అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌కు మటుకు పంచాయితి కమిటీకి అధికారాలు ఉన్నాయి. టెక్నికల్ శాంక్షన్ వరకు అసిస్టెంట్ యింజనీర్స్‌కు పవర్స్ ఉన్నాయి. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ పవర్స్ మాత్రం పంచాయితి కమిటీకి ఉన్నాయి.

శ్రీ ఎం వెంకయ్య నాయుడు:- అసలు ఇవ్వాలా లేదా అని పాలసీ డెసిషన్. We have decided not to give any new tap connections. అని జిల్లా పరిషత్ వారు చెపుతున్నారు. The Panchayat is ready: the panchayats have applied for taps in the village.

శ్రీ ఎం. బాగా రెడ్డి:— గ్రామ పంచాయితి వారి డబ్బు ఖర్చు పెట్టుకొని వారు చేస్తున్నారు కాబట్టి కలెక్టరుగారికి? యింకెవరికి, ఏ అధికారాలు లేవు; గ్రామ పంచాయితి కమిటి నిర్ణయం తీసుకొన్నప్పుడు వారి దగ్గర ఫండ్స్ ఉన్నప్పుడు చేయవచ్చు.

Sri M Venkaiah Naidu:— Will the Hon'ble Minister give a direction to the Collector, Krishna, regarding Gudlavalleru Panchayat affair.

శ్రీ వి. రంగారావు (బందరు):— గుడ్లవల్లేరులో జరిగిన సంగతి చెప్తున్నాను, ఎగ్జిక్యూటివ్ యింజనీర్ యివ్వరు. ఆయన చేతిలో పెట్టుకున్నారు ఇదంతా ఎందుకు జరుగుతున్నదో అర్థం కావడం లేదు.

శ్రీ ఎం. బాగారెడ్డి:— వారు చెప్పినది నేను కనుక్కుంటాను.

## Regularisation of Services of Supervisors appointed under emergency basis in P.R. Engineering Department

407—

*3937-D-Q.—Sarvasri K.B. Siddaiah (Putturu), B. Arumugam (Vepanjeri), and N.P Venkateshwara Chowdary (Chittoor):—Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) the number of supervisors appointed on an emergency basis in the P.R. Engineering Department;

(b) the total service put in by these emergency supervisors;

(c) whether there is any provision to recruit supervisors though the Public Service Commission and whether the emergency supervisors will be affected by the same; and

(d) whether there is any proposal to regularise the services of the emergency supervisors?

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—

(ఎ) 118 మంది.

(బి) 6 నెలల నుంచి 7 సంవత్సరాలు.

(సి) సూపర్‌వైజర్ల ఉద్యోగాలకు పబ్లిక్ సర్వీసు కమీషను ద్వారా అభ్యర్థులను నియమించాలన్న నిబంధన వున్నది. నేరు నియామకం నిమిత్తం, కమిషనుకు ఖాళీలు తెలియజేయబడ్డాయి. ఇప్పటికే సర్వీసులో వున్న తాత్కాలిక సూపర్‌వైజర్లు కూడ నేరు నియామకానికి అభ్యర్థులుగా హాజరు కావడానికి అర్హులై ఉంటారు. తాత్కాలిక సూపర్‌వైజర్లు ఎవరైనా నేరు నియామకానికి కమిషను జరిపే ఎంపికలో నెగ్గని పక్షంలో, అలా నెగ్గని సూపర్‌వైజర్లు దెబ్బతింటారు.

(డి) అభ్యర్థుల్ని ఎంపికచేసే నిమిత్తం, కమిషనుకు ఖాళీలు అంచనా ఇదివరకే పంపబడింది. అత్యవసర సూపర్‌వైజర్లు నేరు నియామకములో ఎంపికయ్యే పక్షంలో వారి సర్వీసులు రెగ్యులరైజు చేయబడతాయి.

శ్రీ పూల సుబ్బయ్య:— ఇది చాల సర్వీసెస్‌లలో వస్తున్నది. సివిల్ యింజనీరింగ్‌లో వచ్చినది డాక్టర్స్‌లో వచ్చినది. ఇప్పుడు పంచాయతీరాజ్ డిపార్టుమెంట్‌లో వచ్చినది. ఆరు నెలల నుంచి 7 సంవత్సరాల వరకు ఉన్న వారు ఉన్నారు. ఇప్పుడు పిలిస్తే ఫ్రెషర్స్ వస్తారు. వీరు వస్తారు. ఈ ఎగ్జామినేషన్‌లో ఫ్రెషర్స్ పాస్ అవుతారు గాని 7 సంవత్సరాల నుంచి వున్న వారు మరచిపోయి ఉంటారు. కాబట్టి వారికి స్పెషల్ క్వాలిఫైంగ్ టెస్టు కండక్టు చేసి ప్రత్యేకంగా వారిని రెగ్యులరైజ్ చేసే విధానం ప్రభుత్వం అవలం భిస్తుందా? లేకపోతే 7 సంవత్సరాల సర్వీస్ గడిగలో కలిసిపోయి వారు ఇంటికి పోయి పిల్లలు వారు అవస్థ పడవలసిన పరిస్థితి వస్తుంది. కాబట్టి మానవతా దృష్టితో ప్రభుత్వం ఆలోచన చేసి వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ చేస్తుందా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— మిత్రులు పూల సుబ్బయ్యగారి అభిప్రాయంతో నేను కంప్లీట్‌గా ఏకీభవిస్తున్నాను. ఈ మధ్య ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం ప్రకారం స్పెషల్ క్వాలిఫైంగ్ టెస్టు కాకుండా సీనియర్ ఆఫీసర్స్‌తో కూడిన కమిటి ఏర్పాటు చేసినాను. ఆ కమిటీ ఒక నెలలోపల నిర్ణయం తీసుకొని రెగ్యులరైజ్ చేయాలనే నిర్ణయం కూడ తీసుకున్నాము.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట):—వ్రాత పూర్వకమైన సమాధానంలో ఒకవేళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టెస్టులో సెలక్టు కాకపోతే వారు దెబ్బతింటారు అన్నారు. వారు దెబ్బతినే సందర్భంలో ఎప్పియర్ కావడం ఎందుకు? ఈ సంగతి యిదివరకు డాక్టర్స్ విషయంలో కూడ వచ్చినది. డబ్బులు తీసుకొని సెలక్టు చేస్తున్నారని. ఇటీవల పాస్ అయినవారు సెలక్టు అవుతారు 7,8 సంవత్సరాల సర్వీస్ ఉన్నవారు సెలక్టు కారు. మరచిపోయే సమస్య లేదు డేటు డే ఎఫైర్ కాబట్టి, ఇరెస్పెక్టివ్ ఆఫ్ ది పబ్లిక్ సర్వీస్ కమిషన్ మినిమమ్ సర్వీస్ పెట్టి రెగ్యులరైజ్ చేయండి.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— ప్రభుత్వం అదే నిర్ణయం తీసుకొన్నది.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):—అధికారులను నియమించి వారి ద్వారా పరిశీలన చేయిస్తాం అన్నారు. వారి పరిశీలన పూర్తైయి, ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకునేదాకా పబ్లిక్ సర్వీసు కమీషన్ నుండి కాండిడేట్స్‌ను పిలిపించడం ఆపుచేస్తారా? 9-20 a. m.

శ్రీ ఎం. బాగారెడ్డి :—పబ్లిక్ సర్వీసు కమీషన్ కంటే, ముందే మేము నిర్ణయం తీసుకుంటామని మనవి జేస్తున్నాను.

## Establishment of a girls Polytechnic at Vijayawada

408—

*3833-Q.--Smt. Mallu Swarajyam (Tungaturti), Sarvasri M. Yarraiah Reddy (Badrachalam), A. Lakshminarayana [Miryalguda M. Omkar:—Will the Minister for Technical Education & Indian Medicine be pleased to state:

(a) whether it is a fact that the Government have decided to establish a Girls' Polytechnic at Vijayawada; and

(b) if so, when it will be established?

శ్రీ టి. హయగ్రీవాచారి :—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్న కాదు.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇటీవల అనేక అభ్యర్థనలు రావడం దృష్ట్యా మంత్రిగారు ఎక్కడయినా హామీలు యిచ్చిన మాట వాస్తవమేనా? పోనీ, ఆ పట్టింపులేమీ లేకుండా, ఇప్పుడయినా అక్కడి ప్రజల అభ్యర్థనను పరిశీలించి, ఇలాంటిది ఏర్పాటు చేయడానికి సిద్ధపడతారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి.- హామీ ఎట్లా యిస్తాం. 50 లక్షలకు పైగా వుంటేగాని దీనిని ఏర్పాటు చేయడం వీలు కాదు. విజయవాడ నుండి కొన్ని లెటర్సు వచ్చాయి, లాండ్ ఇస్తామని, డబ్బు యిస్తామని, ప్రయత్నం చేద్దాము అన్నారేగాని యింకొకటి కాదు. ప్రకాశం జిల్లా నుండి, ఇతర ప్రాంతాలనుండి కూడా అభ్యర్థనలు రావడం జరిగింది. నిన్న కౌన్సిల్ లో డిబేటులో కొంతమంది సభ్యులు మాట్లాడుతూ, చెన్నారెడ్డి గారు, హయగ్రీవాచారి గారు తెలంగాణా ఉద్యమ నాయకులు, కాని తెలంగాణాలో లేదని, అందుకు తాము సత్యాగ్రహం చేస్తామని అన్నారు. ఏమి చేసినా, ఫండ్సు లేవు, స్థానికుల సహాయంతో ఆరంభించాలనుకున్నాం. రాజేశ్వర రావు గారు సిరిసిల్లలో ఏర్పాటు చేయించడానికి ముఖ్యమంత్రి గారిని ఒప్పించారట. మంచిదే. ఫండ్సు లేకపోవడంవలన, స్థానికుల సహాయంతో ప్రయత్నం చేద్దామనుకుంటున్నాం.

శ్రీ ఎం. ఓంకార్ :- సహాయం అంటే ఏమి చెయ్యాలి? డబ్బు ఇవ్వాలా, భూమి ఇవ్వాలా? ఏ రూప లో చెయ్యాలి సహాయం?

శ్రీ టి. హయగ్రీవాచారి:— డబ్బూ కావాలి, భూమి ఇవ్వాలి. భూమి—పది పదిహేను ఎకరాలు లేసేదే కాదు. మినిమమ్ అయిదు లక్షలయినా డబ్బు వుండాలి, అప్పుడు పని చెయ్యవచ్చు. అలాగే ప్రియారిటీస్‌ను బట్టి కూడా యిది చేయవలసి వుంటుంది. లేనిచోట ముందు మొదలుపెడతాం, స్థానికుల నుండి లాండ్, డబ్బు ఉండాలి.

శ్రీ పోతిన చిన్న (విజయవాడ వెస్ట్):— మినిస్టరుగారు భూమి, సహకారం కావాలి అన్నారు. విజయవాడలో, విద్యాధరపురంలో 30 ఎకరాలు ఎక్వయిర్ చేసి, మునిసిపాలిటీ వారిది వున్నది, గవర్నమెంటువారు ఆ స్థలము తీసుకోవచ్చు. మిగతా సహాయం వారికి కావలసిన ధనసహాయం నేను సేకరించి యివ్వడానికి ప్రయత్నిస్తానని మనవిజేస్తున్నాను. ఆ స్థలం మునిసిపాలిటీ క్రింద వుంది, దానిలో 15 ఎకరాలు మీరు తీసుకోండి, డబ్బు రూపకంగా కావలసింది బెజవాడ పట్టణంలో మీకు కావలసిన సదుపాయం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని తమ ద్వారా నేను మంత్రిగారికి మనవిజేస్తున్నాను.

శ్రీ టి. హయగ్రీవాచారి:— అది నేను పరిశీలన చేస్తాను.

L. A Qs. postponed from 8-3-1979.

Epidemics due to "Cyclic Periodiscity"

241—

*2874: Sri Kasu Venkata Krishna Reddy:—Will the Minister for Heatlh & Medical be pleased to state:

(a) whether there is any indication of a threat of severe empidemic due to "Cyclic Periodicity" in our state; and

(b) if so, the precautionary measures taken by the Government?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—

(ఎ) అవునండి.

(బి) ఈ క్రింది నిరోధక చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులను ముందుగానే హెచ్చరించడం జరిగింది.

(i) గేస్ట్రోఎంటెరిన్ కలరా వ్యాధులు సోకినప్పుడు, ప్రబలినప్పుడు ఆ విషయం తక్షణమే తెలియజేయడం;

(ii) స్థలంలో సరియైన చికిత్స ఏర్పాటు చేయడం;

(iii) కట్టుదిట్టంగా పరిసరాలను పరిశుభ్ర పరచే చర్యలు తీసుకోనడం;

(iv) గేస్ట్రోఎంటెరిన్, కలరా వ్యాధులు అణచడానికి బ్లీచింగు పౌడర్, ఏ. సి. వ్యాక్సిన్, ఫినైలు, నువాన్ వంటి మందులు, క్రిమిసంహార కాలు అవసరమైన పరిమాణంలో సేకరించడం, భద్రపరచడం,

(v) గేస్ట్రోఎంటెరైటిస్, కలరా వాధ్యులు సోకకుండా తీసుకోవలసిన నిరోధక చర్యలు గురించి కరపత్రాలు ముద్రించడం, రేడియోలో ప్రచారం చేయడం, సినిమాలు స్లయిడులు ప్రదర్శించడం ద్వారా ప్రజలకు బోధించడం.

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి (నర్సరావుపేట) :— అధ్యక్షా, హెల్త్ మినిస్టర్ గారు డాక్టర్ గారి లాగా చెబుతున్నారు. ప్రికాషనరి మెథడ్స్ ఏమి తీసుకుంటే యిది రాదో, మా ప్రాంతంలో గురువాయపాలెం అనే గ్రామంలో కలరా వచ్చి పది మంది చనిపోయారు. దగ్గర వున్న పి.హెచ్.సి. డాక్టరు వద్దకు వెళ్ళి చెప్పినా తగిన చర్య తీసుకోవడం జరగలేదు. కాబట్టి, ఇకముందు రోజుల్లో డాక్టర్సులో ఎక్స్‌పర్ట్సును కొంతమందిని దీనికొరకు ప్రత్యేకించి, వారి ద్వారా కలరా, మశూచి యీ రాష్ట్రం నుండి తీసివేయడానికి నిర్దుష్టమైన కార్యక్రమమేదయినా తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— ఇది సైక్లిక్ పిరియాడిసిటీ అంటే, ప్రతీ అయిదు సంవత్సరాలకు అధిక వర్షపాతం వలన, ఇతరత్రా జాట్ బ్రేక్ కావడం జరుగుతుంది. ఈ సంవత్సరం కూడా జాట్ బ్రేక్స్ వస్తాయని మా అంచనా, వస్తాయని ప్రజలకు ముందే ఉద్బోధించడం, తగు చర్యలు తీసుకోమని జిల్లా కలెక్టర్లను వారి సిబ్బంది సహకారం ఇవ్వమని కోరడం, మా డిస్ట్రిక్టు మెడికల్

ఆఫీసర్సు సఫిషియంట్ స్టాక్సు పెట్టడం, ఎడ్యుకేట్ చేయడం రేడియో ద్వారా, ఇతరత్రా ఇవన్నీ ప్రివెన్షన్‌కు పనికి వస్తాయి ఔట్ బ్రేక్ అయిన తర్వాత తగ్గవచ్చు, తగ్గకపోవచ్చు, అందుకని అడ్వాన్సుగా నిర్ణయం తీసుకుంటున్నాం. ఇంక, వారు చెప్పిన పి. హెచ్. సి. విషయం మొదటి సారిగా నా దృష్టికి తీసుకువస్తున్నారు, వారు నాకు నోట్ యిస్తే, నేను తగిన చర్య తీసుకుంటాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల — 'సైక్లిక్ పిరియాడిసిటీ అన్నారు. వారు కూడా అంగీకరించారు. దీనికిగల కారణాలు పరిశీలించారా?

Sri A. Madan Mohan : -There are vagaries of nature sometimes you get excess rains and because of excess rains naturally the water gets Polluted; Sometimes in the Villages the human excreta gets-mixed up with the water. all these things get accumulated and insanitary conditions prevail.

శ్రీ గౌతులచ్చన్న (సోంపేట) :—రాష్ట్రంలో ముఖ్యంగా అటు శ్రీకాకుళం జిల్లాలోగాని, తూర్పు గోదావరి, అమలాపురం, ప్రాంతంలోగాని, రామచంద్రాపురం ప్రాంతంలోగాని బోదకాలు ఎలిఫెంటాసిస్ యీ కంప్లెయింట్ చాలా తీవ్రంగా అభివృద్ధి చెందుతున్నది. దీని నివారణకు ప్రత్యేక కార్యక్రమమేదయినా ప్రభుత్వం ఆలోచించిందా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— వారు పెద్దవారు, నేను వారి ముందు పిల్లవాడిని ir, you also agree with me it would be a separate question.

శ్రీ గౌతులచ్చన్న :—జనరల్ నేచర్‌లో వుండడంవలన యీ ప్రశ్న వేశాను. ఎలిఫెంటాసిస్ కూడా చాలా తీవ్రమైనది. అది ప్రభుత్వ దృష్టికి రాలేదా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— శ్రీకాకుళం ప్రాంతంలో కూడ సర్వే జరుగుతున్నది. ఎన్డెమిక్ ఏరియా అని గమనించడం జరిగింది. అందుకని చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి) :—అధ్యక్షా, ఈ కొశ్చెన్ నాకు అర్థంకాలేదు. మినిస్టరు గారు చెప్పిన ఆన్సర్ కూడా అర్థం కాలేదు. సైక్లిక్ పిరియాడిసిటీ ఎపిడెమిక్స్ విషయంలో ఉంటుందనే మాట మంత్రిగారు ఒప్పుకున్నారు. ఒప్పుకుంటూ యివి సీవియర్ రెయిన్స్ వచ్చినప్పుడు వస్తాయని అన్నారు. There is no cyclic periodicity about rains; when there is no cyclic periodicity about rains there cannot be cycle periodicity of epidemics which are the by product of heay rains.

Sri A. Madan Mohan :—Mr. Jaipal Reddy is trying to be very intelligent as is usual with him. Excess of rains and vagaries occur once in 5 years usually; that is the assessment of doctors and others who make research on this. నేను సైక్లిక్ పిరియాడిసిటీ వుంటుందని ఒప్పుకున్నాను. రాజేశ్వరరావుగారు కారణాలు అడిగినప్పుడు అధిక వర్షాపాతం, వేగరీస్ ఆఫ్ నేచర్ అని చెప్పాను

శ్రీ ఎమ్. ఓంకార్ :—నేను డాక్టరును కాకపోయినా కళ్లున్నాయి, చూస్తున్నాను. ప్రతి ఐదు సంవత్సరాలకు అని ఎందుకు అంటున్నారో తెలియదు. ఇదివరలో ప్రతి సంవత్సరం చేసేవారు. ఈ సంవత్సరం ఇవ్వడం లేదు. ప్రతి సంవత్సరం రావడం ఉంది. గాస్ట్రో ఎంటిరిటిస్ వేరు, కలరా వేరు అనే సిద్ధాంతం చెబుతున్నారు. రెండు ఒకటిగానే ఉంటాయి. మందులు దొరకడం లేదు. —లకు బ్లీచింగ్ పౌడరు కూడా దొరకడం లేదు. తగిన మందులు సప్లయి చేసి ప్రతి సంవత్సరం యాంటీ-కలరా ఇనాక్యులేషను చేస్తారా ? 9-30 a.m.

శ్రీ ఎ. మదనమోహన్ :—ప్రతి సంవత్సరం చేసే విషయమే. సైక్లిక్ పిరియాడిసిటీ, ఎక్సెస్ రైన్స్, ప్రతి సంవత్సరం రావడం.—వేటికి వాటికే చెప్పడం జరిగింది. సైక్లిక్ పిరియాడిసిటీ ఉంటుంది, ఎక్సెస్ వర్షాల వల్ల కూడా రావచ్చు ప్రతి సంవత్సరం రావడం కూడా ఉంటుంది. ఎక్కడా మందులు లేవనేది జనరల్ స్టేటుమెంటు నా దృష్టికి తెస్తే ఎక్కడ లేవో అక్కడ సఫిషియంట్ స్టాక్ ఎవైలబుల్ అయ్యేట్లు చేస్తాను.

శ్రీ డి. కొండలరావు (చింతలపూడి ఎస్.టి):—మీరేదు ప్రాంతంలో ఎలక్ట్రిసిటీ ఉద్యోగులకు పెట్టిన డిస్పెన్సరీలో ఉద్యోగులు కాని వారికి వైద్యం చేయడం లేదు. దీనిపై వ్రాసాను. ఏమి నిశ్చయం తీసుకున్నారో తెలియడం లేదు. ఉద్యోగులు కాని వారికి కూడా ట్రీట్ మెంటు చేయడానికి మందులు సప్లయి చేస్తారా ?

(జవాబు లేదు)

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—మదనమోహన్ అంటే ఏమిటి ఈ ఎట్రాక్షన్ ? ఆయన వద్ద హెల్తు లేదు.

మిస్టర్ స్పీకర్ :—అందరికి హెల్త్ కావలసిందే కదా.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—మోహన్ కాబట్టి మోహం ఏమైనా ఉందా ?

## Prohibition of Private Practice by Government Doctors

242—

*2032:-Sri Ch. Kasaiah:—Will the Minister for Health & Medical be pleased to state :

(a) whether there is any proposal before the Government to prohibit private practice by the Government doctors; and

(b) if not, the reason therefor ?

శ్రీ ఎ. మదన మోహన్:—

(ఎ) లేదండి.

(బి) ఆంధ్రప్రదేశ్ వైద్య, సర్వీసుల ప్రత్యేక నియమావళిలోని 18వ నియమం ప్రకారం, కొన్ని వర్గాలకు చెందిన డాక్టర్లు కన్సల్టేషన్ ప్రాక్టీసు చేసేందుకు వారికి అనుమతి ఇవ్వబడింది.

శ్రీ సి.హెచ్. కాశయ్య (కొత్తగూడెము) :— ప్రవేటు ప్రాక్టీసును బాన్ చేయాలి అన్నది చాలా మంది ప్రకటిస్తున్న అభిప్రాయం. ఆంధ్రప్రదేశ్ అసిస్టెంటు సివిల్ సర్జన్ అసోసియేషను రికగ్నైజ్ ఐన సంస్థ, ఒకే ఒక సంస్థ. వారు తీర్మానం చేసి ప్రవేటు ప్రాక్టీసును బాన్ చేయాలని ప్రభుత్వానికి మెమొరాండం ఇచ్చారట. అది పరిశీలనలో ఉందా? నిరుద్యోగులైన డాక్టర్లు చాలామంది ఉన్నారు కదా. ప్రభుత్వం వెంటనే ఒక నిర్ణయం తీసుకుని నిరుద్యోగులైన డాక్టర్లను ఉద్యోగంలోనికి తీసుకోవడానికి వీలుగా ప్రవేటు ప్రాక్టీసును ఎందుకు బాన్ చేయకూడదు?

Sri A. Madan Mohan :—It is true that the Civil Assistant Surgeons Association have passed a resolution and they have also given me a representation. That is under examination. That apart, the ban was imposed in our state on 1-11-68 when Sri P. V. Narasimha Rao was the then Health Minister. Later it was imposed. On 1st May they have decided again to lift the ban on private practice, because it was not working very well and the experience has been a little sad and again the entire thing was reconsidered in 1977 by then Government. The Council of Ministers on 14-8-1977 have met and discussed in detail and ultimately the then Government also deferred after taking into various aspects into consideration. Recently the Karnataka Government also imposed a ban on private practice. I am not saying that it is undesirable. Personally speaking I am for a ban on private practice, but you will have to take the entire thing into consideration. It may look ideal but when it is put in to practice it should be a pragmatic approach. That is under consideration.

Even Karnataka Government's experience has not been very happy. Supposing if we have to impose a ban on private practice by what extent the State exchequer has to be burdened further? The estimate approximately is to the tune of Rs. 1 1/2 crores. These aspects have to be taken into consideration. Nothing can be said at this moment.

Sri S. Jaipal Reddy :— Government having been once bitten is twice shy, The conditions in 1968 are different. There were no unemployed doctors then. Two basic changes have occurred since then;

1. unemployment situation among doctors has worsened very much since then. 2. Doctors who are employed are themselves demanding a ban. Therefore, in view of the changed conditions there is a need to consider all these things.

Sri A. Madanmohan :— It is not true to say that the Government had deferred. Government has been considering and reviewing the position. As I have submitted a ban was imposed and it was reviewed in 1970. Again it was reconsidered by the then Government in 1977 and the Council of Ministers have taken a decision. I have said all these things. I have not said whether the Government is going to accept or reject it.

శ్రీ బి. సమ్మయ్య :— 1968 లో ప్రైవేటు ప్రాక్టీసును రద్దు చేయడం వల్ల కలిగిన పరిస్థితులను గురించి మంత్రిగారు చెప్పారు. ప్రవేటు ప్రాక్టీసుకు అవకాశం ఉండి కూడా కొందరు డాక్టర్లు ఒకే సెంటరులో 10 సంవత్సరాలు

ఇంకా పైగా ఉండి అక్కడ ప్రైవేటు ప్రాక్టీసు అభివృద్ధి చెందిన తరువాత అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేస్తే కదలకుండా రెండు మూడు సంవత్సరాలు సెలవు పెట్టి ప్రైవేటు ప్రాక్టీసు కొనసాగిస్తున్నారు. అటువంటి డాక్టర్లు రాష్ట్ర వ్యాపితంగా చాలా మంది ఉన్నారు. హాస్పిటల్సులో డాక్టర్లు లేకుండా పోతున్నారు. నిరుద్యోగులైన డాక్టర్లకు ఉపాధి కల్పన లేకుండా చేస్తున్నారు. రోగుల అవసరానికి రాకుండా ఉన్నారు. అటువంటి వారు ఎంతమంది ఉన్నారు? లీవ్ కాన్సిలు చేసుకుని డ్యూటీలో చేరేట్లు చర్య తీసుకుంటారా? లేదా వారిని తీసివేసి నిరుద్యోగులైన డాక్టర్లకు ఉపాధి కల్పిస్తారా?

Sri A. Madan Mohan.—I agree with the Member. రాష్ట్ర వ్యాపితంగా అటువంటి డాక్టర్లు ఉన్న మాట వాస్తవమే. They are very few. ఐనా వారి విషయంలో చాలా స్ట్రిక్టుగా డిసిప్లినరీ చర్య తీసుకుని సర్వీసు నుంచి తొలగించడానికి నోటీసు ఇవ్వాలని చెప్పడం జరిగింది It cannot be in greater majority. We have already initiated action. That is in the process.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—సొంత లాభము కొరకు ప్రైవేటు ప్రాక్టీసుకు అవకాశం వున్నంతకాలము ఇదే సమస్య వస్తుంది. ప్రైవేటు ప్రాక్టీసును ఏ డాక్టరు చేసుకోనకుండా డాక్టర్లను పబ్లిక్ సర్వీసెస్ క్రింద తీసుకొని తమ ఆధీనములో వుంచుకొని ఎన్ని హాస్పిటల్స్ పెట్టినా పోస్ట్ చేస్తూవుంటే యిబ్బంది వుండదు. బ్రిటన్‌లో ఇటువంటి పద్ధతి వుంది. డాక్టర్లందరను ప్రభుత్వము క్రింద పెట్టుకొన్నప్పుడు వారికి ఉద్యోగాలు వచ్చే అవకాశం వుంటుంది. అందువల్ల హెల్త్ సర్వీసెస్‌ని నేషనలైజ్ చేసేదానికి ఆలోచిస్తారా?

Sri A. Madan Mohan :—I am in hundred percent agreement with the hon. Member. I am really thinking on similar lines. I am trying to see to what extent we can get the response.

Sri Y. S. Rajasekara Reddy (Pulivendala) :-If the Government really wants to do away with the private practice of the employed doctors it can definitely do. ప్రభుత్వ హాస్పిటల్‌లో అడ్మిషన్ కావాలంటే ముందు డాక్టరు యింటికిపోయి ఆయనకు ఇవ్వవలసిన ముడుపు చెల్లిస్తేనేగాని అడ్మిషన్ దొరకడం లేదనేది అందరకు తెలుసు. పేదవారు డబ్బు యివ్వలేక అవస్థ పడుతూనే వున్నారు. అందువల్ల ప్రైవేటు ప్రాక్టీసును బ్యాన్ చేయడానికి ఎందుకు ఆలోచించకూడదు?

Sri A. Madan Mohan :—I have made myself sufficiently clear on this issue.

Posting of Unemployed Medical Graduates to Primary Health Centres

243—

*3521 : Sri Nallapareddi Sreenivasul Reddi :— Will he Minister for Health & Medical be pleased to state :

(a) whether the State Government have decided to post unemployed medical graduates to sub-centres of the Primary Health Centres on a consolidated pay;

(b) if so, the time by which the decision will be implemented; and

(c) whether the said doctors will be allowed private practice?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—

(ఎ) లేదండి, అయితే, గౌరవ గ్రామీణ వైద్యుల పథకం క్రింద, నిరుద్యోగులైన పట్టభద్రులు ప్రాక్టీసు పెట్టుకోడానికి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఉన్న ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకోవచ్చు. అయినప్పటికీ, ఆయన ఆ ఉపకేంద్రంలో పని చేసే ప్రభుత్వ సిబ్బంది క్రిందికి రారు.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) అవునండి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (వెంకటగిరి) :—రాష్ట్రములో అన్ ఎంప్లాయిడ్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఎంత మంది వున్నారు? వారిని ఎప్పటిలోగా ప్రభుత్వ సర్వీసులోకి అబ్జార్బ్ చేస్తారు? చేయలేకపోతే వేరే విధంగా సౌకర్యాలను కల్పిస్తారా?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఆనరరీ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ విషయంలో 1975లో మొదటి సారిగా నిర్ణయం తీసుకోనడం జరిగింది. దానికి ప్రోపర్ రెస్పాన్స్ రాలేదు. అందుచేత నేటి ప్రభుత్వం దానిలో కొంత సడలింపు చేసి వారికి అవసరమైన సబ్ సెంటర్ లో అక్కడున్న ప్రభుత్వ సిబ్బందిని వాడుకోనకుండా ప్రాక్టీసు చేసుకుంటే అభ్యంతరం లేదని అన్నాము. రెస్పాన్స్ బాగా వస్తున్నది. మనకు వుండే వనరులను బట్టి చేయగలుగుతాము తప్ప టూకీగా చెప్పడానికి వీలులేదు.

## L. A. Q. POSTPONED From 5-3-1979

### SHIFTING OF GOVT. FRUIT JUICE FACTORY AT KODUR

214-

*3401 Sarvasri N. Venkatasubbaiah and Y. S. Rajasekara Reddy :-Will the Minister for Agriculture be pleased to state :

(a) whether there is any proposal to shift the Government Fruit Juice Factory at Kodur to Coastal Andhra area ; and

(b) if so, the reasons for the same ?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ వై. వెంకటరావు) :—(ఎ) కడప జిల్లా, కోడూరు రైల్వే స్టేషనుకు సమీపంలోగల అనంతరాజుపేటలోని పండ్లు నిల్వచేసే కర్మాగారాన్ని విజయవాడకు తరలించాలని లోగడ సంకల్పించబడింది. కాని ఆ ప్రయత్నం విరమించబడింది.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### DEEP X-RAY AND COBALT THERAPY UNITS AT GUNTUR & TIRUPATHI

408—A

* 3950-U Smt. D.Indira, Sarvasri M. Venkaiah Naidu and Dr. V. Sivarama Krishna Rao :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether there is any proposal to start deep X-Ray and Cobalt Therapy units at Guntur and Tirupathi ;

(b) if so, whether action will be taken to start them immediately ; and

(c) if not, whether the Government are aware of the plight of the people of Andhra region for not having these facilities in this region ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—(ఎ) ప్రస్తుతానికి తిరుపతిలో ఒక డీప్ ఎక్స్-రే యూనిటును మాత్రమే నెలకొల్పే ప్రతిపాదన ఉన్నది.

(బి) చర్య ఇదివరకే తీసుకొనబడింది. ప్రస్తుత సంవత్సరంలో తిరుపతిలోని ఎస్. వి. ఆర్. ఆర్. ఆసుపత్రిలో కోబాల్టు బ్లాకును, 60 పడకల వార్డును నిర్మించే పనిని చేపట్టడానికి ప్రభుత్వం మంజూరు ఇచ్చింది.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి డి. ఇందిర (తెనాలి) :—తిరుపతి గురించి చెప్పారు. గుంటూరు గురించి ఏ విషయం సమాధానం చెప్పలేదు. గుంటూరులో డీప్ ఎక్స్‌రే యూనిట్ వున్నా సంవత్సరానికి 10 రోజులయినా పని చేస్తున్నట్లుగా వినలేదు. ప్రతి సారి అక్కడ నుంచి ఇక్కడి కాన్సర్ హాస్పిటల్‌కి రిఫరెన్స్ పంపిస్తూ వుంటారు. వందల కొద్దీ పేషంట్సు వచ్చి యిబ్బంది పడుతున్నారు. అక్కడకు వెడితే రోగులు చెట్ల క్రింద ఏ విధంగా అవస్థ పడుతున్నారో చూడవచ్చు. కోబాల్ట్ యూనిట్ తిరుపతి లోను, కర్నూలు, గుంటూరు ప్రాంతాలలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకొంటారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :— ఆంధ్ర ప్రాంతములో విశాఖపట్నంలో కోబాల్ట్ యూనిట్ వుంది. కాకినాడలో పెట్టాలనే ఆలోచన వుంది. రాయలసీమ ప్రాంతములో లేనందువల్ల తిరుపతిలో కోబాల్ట్ యూనిట్ పెట్టాలని నిర్ణయం తీసుకోనడం జరిగింది. దానికి ప్రభుత్వం మంజూరు యిచ్చింది. ఒక దాని తరువాత మరొక హాస్పిటల్‌లో పెడతాము. అన్ని హాస్పిటల్స్‌లో అన్ని పరికరాలను పెట్టే స్టేజికి పోలేదు. ఒకదాని తరువాత ఒకటి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—తిరుపతిలో పెడుతున్నా మన్నారు. సంతోషము. తిరుపతికి, విశాఖకు మధ్య గుంటూరు వుంది. డబ్బును బట్టి ఫేజ్‌గా తీసుకోండి దగ్గర ప్రదేశాలలో వారికి సౌకర్యము కల్గించేముందు గుంటూరును టేక్ అప్ చేసి తరువాత ఇంకొకదానికి పెడితే బాగుంటుంది కదా.

శ్రీ ఎ. మదన్ మోహన్ :— తరువాత గుంటూరు వస్తుంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—విశాఖలో వుంది తిరుపతిలో పెడుతున్నారు. తరువాత గుంటూరులో పెట్టండి. తరువాత మిగిలిన చోట్ల పెట్టవచ్చు. కాకినాడలో పెట్టవద్దు అనడంలేదు. ప్రయారిటీస్‌లో మొదట గుంటూరుకు యిస్తారా?

Sri A. Madan Mohan : —I have no information as to at what stage it is there now. Keeping in view the views of the Members we will not deprive the Kakinada people and we will take up Guntur also as a priority.

Sri A. Eswara Reddy:—What are the facilities available for Cancer treatment at Tirupathi ? డబ్బువున్నవారు నెల్లూరుకో, మద్రాసుకో పోతారు. తిరుపతిలో డీప్ ఎక్స్‌రే ప్లాంటు పెట్టామన్నారు. రోగులకు సౌకర్యాలు అందడంలేదు. తగిన చర్యలు తీసుకుంటారా ?

Sri A. Madan Mohan:—I said deep x-ray unit is out-moded. That is why the Government proposed to have Cobalt unit. It is costlier than the deep x-ray unit. దానికొరకు మంజూరు చేశారు. ఎపుడు చేస్తారంటే, It is in the process. Unless the block is ready and the beds are ready you cannot keep the unit there.

శ్రీమతి డి. ఇందిర :—ప్రయారిటీస్ గురించి మాట్లాడుతున్నారు. అది సమస్యకాదు. హ్యూమనిటేరియన్ కన్సిడరేషన్ వుండాలి. ఇంత దూరము రావడానికి పేదప్రజలు తమ ఆస్తులను తాకట్టుపెట్టుకుని రావలసివస్తున్నదనేది గమనించాలి. ఇక్కడి హాస్పిటల్‌లో కోబాల్ట్ యూనిట్ వుంటే రెండవది స్టార్టు చేశారు. 4,5 లక్షలకంటె ఎక్కువ ఖర్చు కానపుడు అంతమాత్రం బడ్జెటులో ప్రొవైడ్ చేయలేరా ? విశాఖలో కోబాల్ట్ యూనిట్ వుంది. అది పని చేస్తున్నదో లేదో తెలుసునా ?

శ్రీ ఎ. మదన్ మోహన్:—పని చేస్తున్నది. తిరుపతిలో పెడుతున్నామని మనవిచేశాను. గుంటూరును ప్రియారిటీ లిస్టులో పెట్టాము.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె) :—విశాఖకు కాకినాడ దగ్గర. హైదరాబాదుకు గుంటూరు దూరము. అందువల్ల విశాఖకు, తిరుపతికి మధ్య వున్న గుంటూరులో పెట్టడానికి ఎందుకు ప్రియారిటీ యివ్వకూడదు? You have to give priority to Guntur.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి): —స్త్రీలకు గర్భ కుహరములో వచ్చిన కాన్సర్‌కు ఏదైనా చికిత్సకు తిరుపతిలో ఫెసిలిటీస్ వున్నవా ?

9-50 a.m. శ్రీ ఎ. మదన్ మోహన్:—సైటాలజి డిపార్టుమెంటు ద్వారా ఒక్క తిరుపతిలోనే గాక, రాష్ట్రవ్యాపితంగా పి. హెచ్. సి. ల వరకూ అక్కడ స్టాఫ్, అక్కడి డాక్టర్ల సహకారం తీసుకొని మొత్తం గ్రామీణ ప్రాంతాలలో వారి

బ్లడ్ తీసుకుని సామాన్యంగా 30, 40 సంవత్సరాల మధ్య వయసుగల లేడీస్‌లో ఈ కాన్సర్ వ్యాధి వస్తుంది కనుక ఇటువంటి కేసెస్‌ను డిటెక్ట్ చేసి వారి ట్రీట్‌మెంట్ కోసం ప్రయత్నం చేస్తున్నాము. తిరుపతి పూర్తికాగానే వారి సహాకారం అందుతుంది.

## Forward Community Candidate Securing Seat in Gandhi Medical College in the S. T. Reservation

408-B

* Q. No. 3951-T Sri Evuru Subba Rao :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that a candidate by name Sri P. Narayana be longing to forward community secured a seat in Gandhi Medical College in the year 1978–79 in the ST reservation quota;

(b) if so, the action taken in this regard; and

(c) whether there are any other such type of cases detected ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—(ఎ) లేదండి

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) అవునండి. ఒక కేసు కనుగొన్నారు.

శ్రీ ఇ. సుబ్బారావు :—క్యాండిడేట్ పేరు పి. నారాయణ. కాలేజీలో రిజిష్టరు నెంబరు 14403. అతని తండ్రి పేరు పి. రాజగోపాలరెడ్డి, ప్రొఫెసర్, ఎగ్రికల్చర్ కాలేజి, రాజేంద్రనగర్. తల్లి పేరు పుష్పమ్మ, ప్రిన్సిపాల్, హోమ్ సైన్స్ కాలేజి, హైదరాబాద్. రెడ్డు అయినప్పుడు మరి కొండ రెడ్డి అని వ్రాశాడేమో. 78–79 సంవత్సరంలో కుర్రవాడు చదువుతున్నాడు. He obtained a false certificate that he belongs to Scheduled Tribe caste and he obtained his seat under that category. ఇంత అన్యాయం జరిగినా లేదంటె ఎలాగండి. నేను పేరు చెప్పాను, తండ్రి పేరు చెప్పాను,

Sri A. Madan Mohan :—I am sorry to say the information of the hon. Member is ill-conceived and mis-conceived. I have never said that this boy belongs to backward class. I said he belongs to forward community. He has not produced any certificate to the effect that he belongs to scheduled tribe. He has been selected in the quota of the other classes. He has not claimed any benefit but there is one case that was detected in the Medical College who has produced a false certificate saying that he belongs to scheduled tribe. This has been investigated and he has been served with a show cause notice as to why he should not be dismissed and prosecution launched against him.

శ్రీ సి హెచ్. కాశయ్య:—డిటెక్ట్ అయిన విద్యార్థి పేరు ఏమిటి? అతని తల్లిదండ్రుల పేరు ఏమిటి?

Sri A. Madan Mohan:—The other candidate who has been served with a notice is B. Ramchander. He secured admission in the first year M.B.B,S. course in the year 1978-79. He cannot be treated

as scheduled tribe candidate as it has been revealed on enquiry that he does not belong to Naik i.e. scheduled tribe.

Mr. Speaker:—Subbarao gives a concrete case.

శ్రీ ఇ సుబ్బారావు:—అదర్ కాస్టు క్రింద వచ్చాడని మంత్రిగారు చెప్పారు. అదర్ కాస్టులో 200కి 162 మార్కులు రావాలి బి.సి కి 200కి 158 రావాలి. ఇతనికి 140 మార్కులు వచ్చాయి. బట్ హి ఈజ్ సెలెక్టెడ్. అదర్ కాస్టు క్రింద ఎలా సెలక్ట్ అవుతాడు?

Sri A. Madan Mohan:—On the basis of the information I can speak with authenticity that this boy has been considered only in other classes and he has not taken any concession either as scheduled caste or scheduled tribe candidate and he was selected in the general quota. If he has any other additional information than what has been made available to me, let him pass it on to me I will certainly enquire it.

మిస్టర్ స్పీకర్:—ఇన్ని మార్కులు వచ్చాయి అని సభ్యులు చెబుతున్నారు. అన్ని మార్కులతో జనరల్ కోటాలో సీటు రావడానికి వీలు లేదు కదా ఎట్లా వచ్చింది అని వారు అడుగుతున్నారు.

శ్రీ ఎ. మదన్ మోహన్:—ఎన్ని మార్కులు వచ్చాయో ఇన్ఫర్మేషన్ నా వద్ద లేదు. అది నాకు అందచేస్తే తప్పకుండా ఎంక్వయిరి చేయిస్తాను. The Government has no intention to shield whomsoever.

శ్రీ ఇ. సుబ్బారావు:—మాకు కాపీలు ఇవ్వరు. నాకు వచ్చిన ఇన్ఫర్మేషన్ 140 మార్కులు వచ్చాయి అని.

శ్రీ పి.సుబ్బయ్య:—వారు క్యాండిడేట్ పేరు, అతనికి వచ్చిన మార్కులు చెప్పారు. అది నిజం కాకపోతే అతనికి వచ్చిన మార్కులు, అతనికి వున్న అర్హతలు మంత్రిగారు చెప్పాలి. అసంపూర్తి సమాధానం కనుక పోస్ట్‌పోన్ చేయండి.

Sri A. Madan Mohan:-I am not prepared for such postponement. I said that supposing if there is any other information contra or other than the information that was made available to me I said I am prepared to get it enquired and whoever has furnished a false information I will see to it and action will be taken against him. When my department with a sense of confidence say that this boy was considered only in respect of other classes and not against a backward class, scheduled caste or scheduled tribe, there is no need for me to get all the detailed information. Since they are also claiming authority on the information that is with them, I said that I am prepared to take that information and I will go into it, enquire into it and if anybody gives false information I will see that action is taken, against them.

శ్రీ పూల సుబ్బయ్య:—ఇట్ ఈజ్ నాట్ కరెక్ట్ సర్. ప్రశ్న మొదట ఒకసారి చదవండి. Whether it is a fact that a candidate by name P. Narayana belonging to forward community secured a seat in Gandhi Medical College in the year 1978-79 in the S. T. reservation quota. He said no. ఆఖరున ఒకరున్నారని చెప్పారు. మార్కులు ఎన్ని వచ్చాయో సభ్యులు చెప్పినప్పుడు. It is his duty to furnish us the marks. He can't evade. If the Minister does not give us the marks we can presume that he has no information. Therefore, we request that the question be postponed and again fuller details should be furnished to the House.

Sri A. Madan Mohan :—I categorically said (no). He has not produced any such false certificate. Second thing is he has not taken admission in that category but he has been considered only against the general quota. That is sufficient. Then by way of additional information I said that there is one case that was detected and I have given that name. He can't expect me to have the marks. What I am saying is that supposing if they have any other information other than the one that was made available to me, I said I am prepared to go into that and take action. I am not prepared to see that the question is postponed.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—మంత్రిగారు చెప్పిన సమాధానంతో పెద్ద అభిప్రాయ భేదం లేదు. సభ్యులు మార్కులు చెప్పారు. అది నోటు చేసుకుని మంత్రిగారు ఇన్ఫర్మేషన్ ఇవ్వవచ్చు. అది ఎప్పుడు ఇస్తారో చెప్పండి. మాకు కావలసింది అదే.

Mr. Speaker :—I don't want to postpone the question. You can take the information from him and enquire into it.

Sri A. Madan Mohan :—I have already said it in so many words.

Mr. Speaker :—After inquiry you can inform the House.

శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపూర్):—అది సక్రమమా అక్రమమా అనేది The House must know. When the question has been admitted it becomes the property of the House. The answer should be placed on the Table of the House or else how can we know? There must be something fishy about it.

Sri A Madan Mohan :- Let them not use all poetic language. There is nothing fishy about it. If there is any false information, I have already said that action will be taken.

Mr. Speaker :—In the light of the information given by the Member you enquire into the matter and place your opinion and all those things on the table of the House.

Sri A. Madan Mohan :—I will do.

Running of Buses by Bhadrachalam Devastanam

408-C

3953-K— Sarvasri J. Chandramouli, and Ch. Kasaiah:— Will the Minister for Planning & Endowments be pleased to state:

(a) whether it is a fact that Bhadrachalam Devasthanam owns a fleet of buses and they have been running through an agent;

(b) the amount recieved by the devasthanam on account these buses, whether it is also a fact that the agent failed to remit these amounts;

(c) whether it is also a fact that the Trust Board have resolved to run these buses by the Department itself in the month of January 1979;

(d) if so, the reasons for which the State Government passed orders to hand over these buses to the agent, contrary to the decision and interest of the Trust Board;

(e) whether the Trust Board obtained stay orders from the High Court against the Government orders; and

(f) so, whether the Government would withdraw its order now?

ప్రణాళిక దేవదాయ శాఖలమంత్రి (శ్రీ వి. వెంకటనారాయణ) :-

(ఎ) అవునండీ.

(బి) 7-1-1979 తేదినాటికి రూ. 38,337-81 పైసలు రావలసివున్నట్లు తెలియజేయబడింది. ఆ బస్సుల మూలంగా ఏజెంటు నుండి దేవస్థానానికి వాస్తవంగా అందిన మొత్తం వివరాలు సిద్ధంగా లేవు. ఎందువల్లనంటే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు నివేదికలో ఆ విషయం తెలుపలేదు. పైన చెప్పిన విధంగా ఆ ఏజంటు బకాయీలను చెల్లించలేదని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు తెలియజేశారు.

రవాణావిషయాలకు సంబంధించిన అన్ని అధికారాలను ధర్మకర్తల మండలి అధ్యక్షునకు అప్పగించాలని భద్రాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షునకు అప్పగించాలని భద్రాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి 7-1-1979 తేదిన జరిపిన తనసమావేశంలో తీర్మానించింది. ధర్మకర్తల మండలి అధ్యక్షుడు 27-1-1979 తేదిన మండలికి ఒక నివేదికను సమర్పించారు. ఆ నివేదికలో రవాణా బస్సులను నడిపే బాధ్యతను దేవస్థానమే స్వీకరించాలని ఆయన సిఫార్సు చేశారు. కాని ఏజంటుతో లోగడ చేసుకొన్న ఒప్పందం 16-9-1978 తేదిన ముగియకముందే ధర్మకర్తల మండలి 7-9-1978వ తేదీన ఈ విషయాన్ని పరిశీలించింది. పూర్వపు ఏజంటు నియామకాన్ని మరో సంవత్సరం పాటు ధృవీకరించాలని సిఫార్సు చేసింది అయితే ఏజంటు సాలీనా చెల్లించవలసిన మొత్తం గత సంవత్సరం రూ. 70,000/-లు వుండగా ఈ సంవత్సరం దాన్ని లక్ష రూపాయలకు పెంచాలని, ఆ ప్రాతిపదికపైనే నియామకాన్ని ధృవీకరించాలని అందులో సిఫార్సు చేసింది. ధర్మకర్తల మండలి 4-10-1978 తేదిన జరిగిన తన సమావేశంలో పరిస్థితిని సమీక్షించింది. పైన తెలిపిన విషయంపై ప్రస్తుత ఏజంటును మరో సంవత్సరం పాటు కొనసాగించాలని ఏకగ్రీవంగా తీర్మానించింది.

(డి) వాస్తవంగా రావలసిన మొత్తాన్ని గురించి వివాదం ఉన్నది. ఆ ఏజెంటు మరొక సంవత్సరం పాటు కొనసాగించాలని లోగడ తీసుకున్న నిర్ణయం దృష్ట్యా ఒప్పందాన్ని రద్దుచేస్తూ ఎట్టి నోటీసు ఇవ్వబడలేదు. కనుక రెండవసారి ఒప్పందం ముగియకనుండే దేవస్థానం బస్సులను నడిపే బాధ్యతను స్వీకరించాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు నిర్ణయించడంవల్ల తనకు ఇబ్బంది కలిగిందని ఏజెంటు శ్రీ కె. మధుసూదనరావు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ మీదట ఈ విషయాన్ని గురించి విచారణ జరిపి రెండు వారాల లోపల నివేదించవలసిందని కమీషనరుకు ప్రభుత్వం ఆదేశించింది. ఈలోగా ఏజెంటునుండి రావలసిన బాకీలన్నీ తీరేవరకు రోజుకు రూ. 1000 ల చొప్పున చెల్లించి బస్సులు నడుపుకోడానికి ఏజెంటుకు అనుమతి ఇవ్వబడింది. ఉభయ పక్షాలవారు అనవసరంగా లేనిపోని వ్యాజ్యాలలో చిక్కుకొనకుండా చూడడం వాంఛనీయం అని భావించడంచేత పై విధంగా ఆదేశాలు జారీచేయబడ్డాయి.

(ఇ) అవునండి.

(ఎఫ్) ప్రభుత్వం 27-1-1979 తేదీనాటి 23/దేవాదాయ-II/79 నెంబరు మెమోలోనూ, 24-2-1979 తేదీననూ జారీచేసిన ఉత్తరువులపై ఆంధ్ర ప్రదేశ హైకోర్టు స్టే మంజూరు చేసింది. విషయం కోర్టు విచారణలో వున్నందున ఉత్తరువులను ఉపసంహరించుకొనే ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సి.హెచ్. కాశయ్య:— అధ్యక్షా, దేవస్థానం బస్సులు ఏజంటుకు యివ్వడం, ఏజంటు ద్వారా నడపడం, ఆ ఏజంటు బాకీ పడడం, ట్రస్టు బోర్డువారు తీర్మానం చేసి వారు నడపడమే జరిగింది ఏజంటు లేకుండా దాదాపు రెండు మాసాలు ట్రస్టుబోర్డువారే స్వయంగా నడిపారు. ఏజంటు నడిపినప్పుడు ప్రతి సంవత్సరం ట్రస్టుబోర్డుకు ఎంత యిస్తున్నాడు? వీరు స్వయంగా రెండు మాసాలు నడిపిస్తే దేవస్థానానికి ఎంత డబ్బు వచ్చింది? ట్రస్టు బోర్డు ప్రయోజనకరమైన పరిస్థితులలో జరిపినప్పుడు ప్రభుత్వం ఎందుకు యింతవరకు యిచ్చిన నిర్ణయాన్ని పునరాలోచన చేసి ట్రస్టు బోర్డు నిర్ణయాన్ని ప్రభుత్వం ఎందుకు ఎప్రూవ్ చేయకూడదు?

శ్రీ వి. వెంకటనారాయణ:— లాభం వస్తే ఎందుకు ఉపసంహరించకూడదని గౌరవసభ్యులు కాశయ్యగారి ప్రశ్న. అది తప్పక వాంఛనీయం. కాని ప్రభుత్వం ముందున్న సమాచారను ప్రకారం 67-76 వరకు స్వయంగా నడిపితే మూడు లక్షల నష్టం వచ్చింది. ఇతర దేవాలయాలలో ట్రాన్స్‌పోర్టును దృష్టిలోకి తీసుకున్నప్పుడు మనకున్న అనుభవం దృష్ట్యా దేవస్థానం మేనేజ్‌మెంటువారు యీ నిర్వాహకత్వం అయినటువంటి రాపోకల వ్యాపారంకన్నా వారికిచట్టప్రకారము వున్న విధులను నిర్వహించడానికి వారి కాలాన్ని వ్యయపడ్తే మంచిదని యిక్కడ వచ్చినప్పుడు నాకు కలసి చెప్పారు. రోజు వేయి రూపాయలు కడుతున్నారు. వేయి 1500 వరకు లాభం వస్తుందని, మెకానిక్సుకు అయ్యేది మేనేజ్‌మెంటుకు సంబంధించిన ఎక్స్‌పెండిచరు స్టేటుమెంటు రాలేదు. వాస్తవగా భద్రాచల

దేవస్థానానికి ఆర్థికంగా లాభదాయకం అని ప్రభుత్వం అభిప్రాయపడితే ఏ క్షణములో అయినా వారికి ఏది కావాలన్నా అది చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది మన అనుభవం. శ్రీశైల దేవాలయములో నడిపిస్తున్నాం. తిరుపతి తిరుమలలో ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. కి అందజేయడం జరిగింది. పూర్తిగా సమాచారం వుంటేనే గాని ప్రభుత్వం ఒక నిర్ణయం చేయ లేదు. ఏది ఎట్లా వున్నా ప్రస్తుత ప్రభుత్వం, నేను మంత్రిగా వున్నంతవరకు దేవస్థానానికి ఒక రూపాయి లాభం వచ్చే పని చేయాలనే తల్పం తప్ప దేవస్థానానికి నష్టం వచ్చే ఏ పని జరగదని సవినయముగా మనవి చేస్తున్నాను ఇది కోర్టులో వుంది. సబ్ జ్యుడిస్. షార్ట్ నోటీస్ క్వశ్చన్ ద్వారా యింతకన్నా వివరాలు నాకున్న సమాచారాన్ని బట్టి చెప్పలేను. కాశయ్యగారు చెప్పింది నిజమైతే ప్రభుత్వం తప్పక పునరాలోచన చేస్తుంది.

శ్రీ జె. చంద్రమౌళి :—అధ్యక్షా, దేవస్థానానికి ఎన్ని బస్సులు వున్నవి? ఆరు బస్సులు వున్నవని తెలుస్తున్నది ఆ ఆరు బస్సులవల్ల సంవత్సరానికి లక్ష రూపాయలు ఏజంటు ద్వారా వస్తుందని తెలుసున్నారు. అంటే సుమారు బస్సు ఒక్కొక్కటికి రోజుకు 35 రూపాయలకన్నా ఎక్కువ రేటుకు ఇచ్చినట్లు తెలుస్తున్నది. బజార్లో తిరిగే టాక్సీకి రోజుకు 60 రూపాయల చొప్పున ఇస్తేనేగాని రావడంలేదు, అందువల్ల మీరు లక్ష రూపాయలకు యిచ్చిన లీజు అన్యాయమని, ఎవరికో సహాయం చేయడానికి ఇచ్చారనే అభిప్రాయం ఏర్పడుతున్నది. దానికి మంత్రిగారు ఏమి సమాధానం చెబుతారు?

శ్రీ వి. వెంకటనారాయణ :—ఎవరికో సహాయం చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఎందుకంటే చిరకాలము నుండి ఆయనే ఏజంటుగా వున్నాడు. కొత్త వారికి సహాయం చేసేది కాదు. నికర ఆదాయం ఎంత? మెయింటెనెన్సుకు ఎంత అవుతుంది? పోతే హైకోర్టులో తేలిన తరువాత పూర్తి సమాచారం తెప్పించి సభవారికి మనవి చేయగలను. గౌరవసభ్యులు చంద్రమౌళిగారికి మనవి చేసేది అవశేశం దేవస్థానానికి లాభం వుందంటే తప్పకుండా ధర్మకర్తల అభిప్రాయం ప్రకారము ప్రభుత్వం చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం మధ్య మధ్యలో వినబడలేదు, అందుకే సమస్యలు వస్తున్నాయి. నాకు విన్పించింది నావద్ద వున్న యిన్ఫర్మేషన్ బట్టి చూచినా 78 సెప్టెంబరు అక్టోబరు నెలల్లో ట్రస్టుబోర్డు పాత ఏజంటు శ్రీ మధుసూధన రావుగారినే కంటిన్యూ చేయమని తీర్మానం చేసి కమీషనరుకు పంపించిందా? ఆ ట్రస్టు జనవరి నెలలో ట్రిన్స్‌పోర్టును నడిపే అధికారాలన్నింటిని కొత్తగా ఏర్పడినటువంటి చైర్మన్‌కు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు యిస్తూ తీర్మానం చేసిందని చెప్పారు అంతకుముందు అదే ట్రస్టు బోర్డు ఆ రీతిగా తీర్మానం చేసింది, కళ్యాణ్ చంద్రమౌళిగారు అధ్యక్షుడుగా వున్నప్పుడు ఆ రకంగా చేయడం ఏమిటి? ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాదు అయిన తరువాత దానికి భిన్నంగా యిది చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? రెండవది. అగ్రిమెంటులో యిటువంటి దెబ్బలాటలు వస్తే

కమీషనరు ఈజ్ ది ఫైనల్ అథారిటి అన్నప్పుడు కమీషనరుకు చెప్పకుండా ప్రభుత్వ అనుమతి లేకుండా దేవస్థానం హైకోర్టుకు రిట్ పిటీషనుకు పోయేదానికి అధికారం వుందా ? పోనీ అధికారం ఉందనుకున్నా గవర్నమెంటు ఇచ్చిన మెమో ప్రకారం ఇది విత్‌డ్రా చేసుకున్నారు. 30వ తేదీన ఉపసంహరించుకున్నట్లు, హైకోర్టు దానిని శాంక్షను చేసినట్లు ఉంది. హైకోర్టుకు పోతే ముందు స్టే ఆర్డరు ఇస్తారు. ఎప్పుడైతే ఆ కేసును విరమించుకున్నారో అప్పుడు ఆ స్టే ఆర్డరును డిస్‌మిస్ చేసి అది గవర్నమెంటుకు కమ్యూనికేట్ చేసారు. సర్వాధికారాలు ఛైర్మన్‌కు ఇచ్చారు. ఆయన అంతకుముందు చేయలేదు. మీ తీర్మానం ప్రకారము ఈ లక్ష రూపాయలు ఇమ్మని ఆయన అంతకుముందు చెప్పలేదు గవర్నమెంటు హైకోర్టు స్టేను ఖాళీ చేసి మీరు ఇచ్చిన మెమోరాండం ప్రకారం చేయమని చెప్పిన తరువాత ఇంతవరకు ఉన్న అగ్రిమెంటును ఛైర్మన్ త్రోసి వేయడంలో గల ఉద్దేశం ఏమిటి ? ఈ లక్ష రూపాయలు చొప్పున ఒక సంవత్సరంపాటు వారు ఇవ్వాలని ఆర్డర్లు పంపించామని అన్నారు.

శ్రీ వి. వెంకటనారాయణ :— అది ఇంటీరియం ఆర్డరు. 10-10 a.m.

శ్రీ పి. సుందరయ్య :— అది ఉన్నంతవరకు ఆర్డరు. అది ఎప్పుడైనా ఎగరగొట్టవచ్చును. ఈ ఆర్డరు ఏ తేదీన ఇచ్చారు. ఈ గొడవలు జరిగిన తరువాత ఇచ్చారా ? జనవరి నెలలో ఇచ్చారా? దేవస్థానానికి లాభం వస్తే ఇప్పుడు దానిని కూడా తీసివేసి వారు చేసుకుంటారు అనుకోండి. మాకు అభ్యంతరంలేదు. 6 బస్‌లు నడుపుతున్న ఆ దేవస్థానానికి 1977 లో 3 లక్షల వరకు తక్కువ రావడానికి కారణం ఏమిటి? దానికి బాధ్యులు ఎవరు? ఆ నాడు సూపరింటెండెంటుగా ఉన్నవారు కాని దేవస్థానంలో ఉన్న ఇతరులు కాని లంచాలకు అలవాటుపడి మిస్ మేనేజిమెంటు చేసారా ? దానిని గురించి ఎంక్వయిరీ ఏమైనా పెడతారా? ఆ మేనేజిమెంటు క్రింద నడపడం అంటే 3 లక్షలు వస్తుంది? దీనిని గురించి మీరు ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ వి. వెంకటనారాయణ :— వారి అభిప్రాయం తరచు మారుతూ ఉండడం వల్ల, ఇదివరకటి అనుభవాలను బట్టి సర్వ విషయాలు, న్యాయశాస్త్రంలోని సూక్ష్మాతి సూక్ష్మమైన విషయాలను కూడా పరిశీలించి ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేసారు. అందుచేత నేను ఇప్పటికి కూడా వ్యక్తిగతంగా ఇది దేవస్థానం వారు నడపడం వల్ల లాభం వస్తుందని నేను అనుకోను. దేవస్థానంవారు ఇతర సిబ్బంది మీద ఆధారపడవచ్చు ఎప్పుడూ రన్ చేసేవారు బళ్ల మెయిన్‌టెనెన్సు, మంచి చెడ్డలలో తగు శ్రద్ధ తీసుకుంటారు. ఏమైనా ధర్మకర్తల సంఘం ఒక అటానమస్ బాడీ. దీనిని ప్రభుత్వం నియమించింది. వారు అభిప్రాయపడుతున్నప్పుడు మేము శంకించడం మంచిదికాదు. ఏమైనా తొందరపాటుగా కోర్టుకు వెళ్లినట్లు కనిపిస్తున్నది. మేము ఇచ్చినది ఇంటీరియం ఆర్డరు. జాయింటు కమీషనరు లెవెల్‌లో వెళ్ళి అసలు ఆ ఏజంటు మనకు బాకి ఎంత, అతను కట్టే డబ్బు ఎంత, మనకు రావలసింది ఎంత అనేది పరిశీలించాలి. ఈ వ్యాపార సరళిని పాడు చేయకూడదనే అభి

ప్రాయం నాకు వ్యక్తిగతంగా ఉంది. ఆ అవకాశం ఇవ్వకుండా ఇప్పుడు కోర్టుకు ఈడ్చబడింది. ఇప్పుడు కోర్టు నిర్ణయం శిరోధార్యం తప్ప ఇంకొకటి కాదు. ఇది వ్యాపార సరళితో, లాభం వస్తుందనే ఊహాజనితమైన ఒక అభిప్రాయంతో చేసారు. అందుచేత దీనిని పరిశీలించాలి. సభ్యులు కొంచెము ఓపిక పట్టాలి. ప్రభుత్వం ఎవరి విషయంలో కాని ఇటు దేవస్థానానికి అటు ఏజంటుకు కాని రక్షణ ఇవ్వజాలదు. అతను 70 వేల రూపాయలు చొప్పున కొన్ని సంవత్సరాలు నడిపాడు. ఇప్పుడు డిమాండు ఎక్కువ అయింది, లక్ష రూపాయలు ఇస్తానని అన్నాడు. ఇది కోర్టు పరిధిలో ఉన్న విషయం కనుక ఇంతకన్నా ఎక్కువ చెప్పడానికి వీలు లేదు. ఆ బోర్డు కూడా ప్రభుత్వం నియమించిన బోర్డే.

శ్రీ పి. సుందరయ్య :—హైకోర్టు స్టే ఆర్డరు ఖాళీ చేసింది 31-1-79నాటికి హైకోర్టు ఖాళీ చేసింది. అది కాకుండా కోర్టుకు పోతే నాకు తెలియదు. ఆ ఆర్డరు ఖాళీ అయిన తరువాత కొత్తగా వెళ్ళి ఉంటే నాకు అభ్యంతరం లేదు.

శ్రీ వి. వెంకటనారాయణ :—కొత్తగా వెళ్లారు.

శ్రీ పి. సుందరయ్య :—ఎప్పుడు వెళ్లారు ?

శ్రీ వి. వెంకటనారాయణ :—ఇప్పుడు బోర్డువారు వెళ్లారు. 24-2-79న వెళ్లారు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు : గవర్నమెంటు ఎవరి పక్షాన ఉంది ?

శ్రీ వి. వెంకటనారాయణ :—ధర్మం పక్షాన ఉంది. ఏమీ బాధలేదు, మీరు శంకించనక్కరలేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—మేము మంత్రిగారి శీలాన్ని శంకించడం లేదు, ప్రభుత్వంయొక్క శీలాన్ని శంకిస్తున్నాము.

శ్రీ పి. సుందరయ్య :—అగ్రిమెంటు ప్రకారం గవర్నమెంటు పర్మిషను లేకుండా హైకోర్టుకు వెళ్ళడానికి లేదు. వారు పర్మిషను తీసుకున్నారా ?

శ్రీ వి. వెంకటనారాయణ :—లేదు. ఇంతవరకు ఈ సందేహాలన్నీ నాకూ ఉన్నాయి. ఇందులో తగు న్యాయం చేసి చెబుతాను.

శ్రీ పి. సుందరయ్య :—మీరు ఇంకొక లక్ష రూపాయలు అదనంగా చేసుకొనడానికి వేలం పెట్టి ఇచ్చినా మాకు అభ్యంతరం లేదు. కాని దేవస్థానానికి నష్టం రాకుండా చేయండి. కాని ఈ ధర్మకర్తల బోర్డుకు ఒక అధ్యక్షుడు ఉన్నప్పుడు ఒక తీర్మానం చేస్తుంది, ఇంకొక అధ్యక్షుడు వస్తే ఇంకొక తీర్మానం చేస్తుంది. ఈ బోర్డు ధర్మం సాధిస్తున్నదా, పక్షపాతం వహిస్తున్నదా ? అటు వంటప్పుడు ఈ బోర్డును తిరిగి పునర్నిర్మించడానికి ఏమైనా చేస్తున్నారా ?

Sri V. Venkatanarayana :—It is a matter of opinion. దీనికి గడువు ఇచ్చి వారికిసభ్యత్వాలు ఇచ్చాము. ఆ గడువు వరకు వెయిట్ చేసి చూడవలసిందే.

మిస్టర్ స్పీకరు :—షార్టు నోటీసు క్వశ్చన్ 408-డి, ఇన్‌ఫర్మేషను రాలేదు. అందుచేత దానిని పోస్టుపోన్ చేస్తున్నాను.

Calling Attention to Matters of Urgent Public Importance

re: Protected water supply scheme, in Narsannapeta Srikakulam District.

శ్రీ ఎం. బాగారెడ్డి (పంచాయతీరాజ్ శాఖామంత్రి) — శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జీవిత భీమా సంస్థ రుణసహాయ కార్యక్రమం క్రింద 10-20 a. m. రూ. 11.92 లక్షల అంచనా వ్యయంతో రక్షిత నీటి సరఫరా పథకం 1974లో మంజూరు అయింది ఈ అంచనా పూర్తి పంపిణీని సమకూర్చకపోవడం చేత గ్రామ పంచాయతి పూర్తి పంపిణీని కోరిన మీదట సదరు అంచనా రూ. 13.50 లక్షలకు సవరించబడింది. ఈ పథకం అన్ని విధాల 31-12-78 తేదీనాటికి పూర్తి చేయబడింది. అయితే ఇటీవల 1978, నవంబరులో వంశధార నదికి వచ్చిన వరదల వల్ల ఎడపోత బావిలో బురదమేట వేసింది నీటిని సేకరించే బావిని, వడపోత బావిని కలిపే నీటి గొట్టము కొట్టుకు పోయింది. అందుచేత గ్రామంలో నీరు సరఫరా చేయడం వీలుపడలేదు.

ఉత్తరోత్తరా వరద దెబ్బకు గురికాకుండా నివారించేందుకు రెండు బావులను కలిపే ప్రధాన గొట్టాన్ని మరికొంత లోతుగా ఏర్పాటు చేయవలసివుంటుంది. అంతేకాక నీటిని సేకరించే బావి వద్ద ఎనిమిది అంగుళాల వ్యాసంగల ఫిల్టరు పాయింటును ఏర్పాటు చేయాలని కూడ నిర్ణయించబడింది. ఫిల్టరు పాయింటును వేసేందుకు ఈ శాఖలో లభ్యంగాలేనట్టి రోటరి రిగ్ ఒకటి అవసరం. అందుచేత ఈ పని ఆంధ్రప్రదేశ నీటి పారుదల అభివృద్ధి సంస్థకు అప్పగించబడింది. పనిని పూర్తి చేయడానికి రూ 2.00 లక్షల మొత్తం అదనంగా విడుదల చేయబడింది. 8 అంగుళాల వ్యాసం గల బోరుబావి త్రవ్వి, దానిని అభివృద్ధిపరచే కార్యక్రమం చేపట్టడం జరిగింది. 31-3-79 తేదీ నాటికి సరఫరా కాగలదని ఆశించబడుతున్నది.

అధ్యక్షా, నిన్న సాయంత్రం వచ్చిన ఇన్‌ఫర్మేషను ప్రకారముగా ఇది బోర్ వెల్ కంప్లీట్ అయిపోయింది. క్లీనింగు జరుగుతోంది. పవరు కూడా కనెక్షను అబ్‌టైన్ చేసుకున్నాము. 31/3 వరకు నీటి సరఫరా చేయబడుతుంది.

శ్రీ కె. ఎ ఎన్. శుక్ల (హరిశ్చంద్రాపురం) :—ఇప్పుడు ఈ నరసన్న పేట వాటర్ వర్క్సు స్కీము ఇంతకన్న ప్రభుత్వ ధనము దుర్వినియోగము అయ్యే స్కీము ఇదివరకు రాలేదు అధ్యక్షా. ఎందుకంటే 1972 లో దీనికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఆ తరువాత పంచాయతీ రెండున్నర లక్షల రూపాయలు వారి పేరు క్రింద కట్టారు. 11 లక్షల 97 వేల రూపాయలకు ఎస్టిమేటు అయింది. 13½ లక్షల వరకు ఇప్పటిదాకా ఖర్చుపెట్టడం జరిగింది. దీనిలో ఒక క్రొత్త పద్ధతి ఇంకా ఇంజనీర్లు అవలంబించడంవల్ల ఈ స్కీము ఇంతవరకు

వర్క్యాటు కాకపోయిందేమో అని మేము అనుకుంటున్నాము. వంశధారనదిలో ఇన్‌ఫిల్ట్రేషనువలె ఒక నుయ్యి త్రవ్వారు. ఆ బావి పూడిపోయింది. 50 వేల రూపాయలు దీని క్రింద ఖర్చు అయింది. ఒక్క రూపాయి కూడా సక్రమమైన వినియోగం జరగలేదు. ఎందుకంటే దీనిలోపల 25 వేల రూపాయలు పెట్టి ఒక మోటారు ఆ బావిలోపల ఫిక్సు చేశారు. ఆ మోటారు కూడా ఇసుకలో పూడిపోయింది. అప్పుడు ఒరిజినల్ ఎస్టిమేటు ప్రకారం 15 మీటర్ల లోతు నుంచి ఇన్‌టేక్ వెల్‌కి ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్‌కి కనెక్షన్స్ పైప్స్ పెట్టాలి అంటే అది 15 మీటర్ల లోతున కాకుండా మామూలుగా పైన పెట్టడంవల్ల ఫ్లడ్సు రాగానే పైప్స్ కూడా వాష్‌ఆఫ్ అయిపోయాయి. మరి దీని యొక్క పైప్స్ పోవడం కాకుండా ఇప్పుడు ఆ నుయ్యి పనికిరాదు. దానిలో పెట్టిన మోటారు ఎక్కడ ఉందో తెలియదు. ఆ ఇన్‌ఫిల్ట్రేషను వెల్ కూడా పూర్తిగా పడిపోయింది. ఇన్‌టేక్ వెల్ కూడ దీనికి కనెక్షన్ లేదు. ఇప్పుడు మళ్ళీ బోరు వేయవలసిన పరిస్థితి వచ్చింది. దీనిని గురించి గత జూన్‌లో మంత్రిగారికి మేము ఒక కాల్ ఎటెన్షన్ ఇచ్చినప్పుడు ఆయన వారికి వచ్చిన ఇన్‌ఫర్మేషను ప్రకారం 30-6-78 నాటికి మీ నరసన్నపేట ప్రజలు నీరు త్రాగుతూ ఉంటారు, అని ఆయన ఇక్కడ ఇదే హౌస్‌లో చెప్పారు. ఇప్పుడు 31-3-79 నాటి వరకు వెళ్ళింది. కాని అక్కడ ఉన్న ప్రజలకు గాని మాకుగాని ఈ 31-3-79 కి నీళ్ళు అందిస్తారని నమ్మకం మాత్రంలేదు. ఎందుకంటే ఈరోజుకి అక్కడ పంపు చేయడానికి ఏ విధమైన అవకాశాలులేవు. వారు వేసిన పంపులు మొన్న వాష్ ఆఫ్ అయిపోయాయి. మరి పట్టుకొచ్చి నీరు ఇవ్వవలసిందే తప్ప పైపుల నీరు సప్లయి అయ్యే అవకాశం లేదు. ఇక రెండవ విషయము కొన్నిటికి మాత్రము పైపులు వేయడం జరిగిందిగాని మిగతా హరిజన కోలనీలకుగాని అదర్ వీకర్ సెక్షన్స్ ఉన్న వీధులకుగాని ఇది చేయడం జరగలేదు. దీని గురించి మంత్రిగారికి ఏదైనా సమాచారము ఉంటే ఒక స్టేట్‌మెంటు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :—అధ్యక్షా, గతములో చేసినప్పుడు కొన్ని పొరపాట్లు జరిగినట్లుగనే ఇందులో కనిపిస్తున్నాయి. బహుశ: ఈ విధంగా వరదలు వస్తాయని వారు విజువలైజు చేసి ఉండకపోవచ్చు. రెండవ విషయం 31 వరకు కంప్లీటు చేస్తాము అని ఇన్‌ఫర్మేషను వచ్చింది. కంప్లీటు కాకుండా ప్రభుత్వం 31-3-1979వ తేదీ నాడు నీరు సప్లయిచేసే ప్రయత్నం చేస్తుంది. తప్పకుండా అటువంటి ఆర్డర్సు కూడా నేను ఇష్యూ చేస్తాను అని మనవి చేస్తున్నాను. ఇక వేరే కోలనీసుకిగాని, వేరే లొకాలిటీస్‌కిగాని నీటి సప్లయ్ చేసే విషయం, డిస్ట్రిబ్యూటరీస్ విషయం ఈ కాల్ అటెన్షన్‌లో లేదు. అయినా నేను ఆ ఇన్‌ఫర్మేషన్ తెప్పిస్తాను.

శ్రీ కె. ఎ. ఎన్. భుక్త :—మేము కాల్ అటెన్షన్ ఇచ్చినప్పుడు అన్ని వీధులకి కూడా పైపు లైను లేదు వేయాలి అని ఇచ్చాము. మరి తమకు ఇన్‌ఫర్మేషను రాలేదేమో, అది కూడా వెరిఫై చేసి ముఖ్యంగా అక్కడ

పురుషోత్తమ నగర్ కోలనీ అని హరిజన కోలనీ కట్టించాము, తరువాత వీవర్సు ఉండే వీధి కూడా ఉంది. ఆ రెండు వీధులకు పైపు లైనులులేవు కనుక వేయించమని కోరుతున్నాను.

(2) Pest to the palm trees in Nuzivedu, Gannavaram, Bandar and Chinlalapudi Taluks.

The Minister for Excise (Sri P. Ganga Reddy) :—It is reported by the Director of Agriculture that as per the preliminary assessment of Assistant of Director of Agriculture, Nuzivedu there are about 6,90,000 Palmyrah trees, out of which 41,200 were affected by Budrot, in Gannavaram and Nuzivedu Taluks. The plant pathalogist of Andhra Pradesh Agriculture University has stated that the Palms which were not affected may not perish before June 1979, though "Zoospore" production may take place within the crown in the early hours of the morning due to dense dew up to February 1979. The subsequent bright sunlight may not favour easy infection. Thus, there is a gap of about 6 to 7 months before the onset of next monsoon. Further, the pathalogist has suggested to conduct a detailed village-wise survey of affected and healthy palms in the affected villages.

Accordingly, the Deputy Director of Agriculture, Krishna and Assistant Director of Agriculture, Nuzivedu were asked to conduct a detailed survey in the matter. The survey is in progress and being completed in a couple of months.

Further, the pathalogist has suggested for community action in controlling the budrot, with the help of the village officers, and the cost of control measures like cost of Chemicals (Fungicides), cost of climbing charges etc. may be estimated The amount will be arrived at only after the detailed survey which is now in progress.

However, the Deputy Director of Agriculture, Machilipatnam has come up with the following tentative proposals costing about Rs. 1 00 per tree

Protection of healthy trees from the infection of this deadly Budrot by resorting to spraying of 1% Bordeax mixture. It is also suggested as the spraying operation is a troublesome one, 10 Gms. of copperoxy chloride and 10 Gms. of B.H.C. 50% w.p.can be mixed and tied in an old cloth and the knot placed in the spindle of the healty and partially affected palms during summer months (ie.) April, May and June. After the onset of South West Monsoon, these chemicals will dissolve and protect the trees from the infection of the pisease.

The above proposals received from the Director of Agriculture are being pursued in Food & Agriculture Department.

శ్రీ పి. వెంకట్రావు (నూజివీడు):— మంత్రిగారు చదివింది సమగ్రంగా లేదు. నేను ఒక్క నూజివీడు, గన్నవరం విషయంలోనే అడగలేదు బందరు తాలుకాలో ఉంది చింతలపూడి ఏరియాలో ఉంది. తిరువూరు పేట ఏరియాలో ఉంది మైలవరం ఏరియాలో ఉంది. నేను దాదాపు 30, 40 మైళ్ళ ఏరియాలో చూడడం జరిగింది. లక్షలాది చెట్లు పడిపోయి చనిపోవడం జరుగుతున్నది. ఇవాళ్ల తాడిచెట్టు ఖరీదు సుమారు రు. 100 ఉంది అవన్నీ పనికిరాకుండా పోతున్నాయి. డిపార్టుమెంట్‌ను అడిగితే ఎవరో రిసర్చి స్కాలరు వచ్చి ఆ మందు పెట్టాలి, ఈ మందు పెట్టాలి అని చెప్పి వెళ్ళిపోయారు. తరువాత ఏమీ జరగలేదు. ఎక్సయిజ్ డిపార్టుమెంట్‌కు దీనివల్ల కోట్లాది రూపాయలు ఆదాయం వస్తుంది. కాబట్టి మీరు దీనికోసం రెండు మూడు లక్షలు మంజూరు చేసి దీనిని ఒక స్పెషల్ పర్పస్‌గా చూసి, ఎగ్రికల్చర్ డిపార్టుమెంట్‌ను ఇన్‌వాల్వ్ చేసి, రైతులను చేసుకోమనే పద్ధతిలో కాకుండా, హెలికాప్టర్ తోటి మందు చల్లించాలి. లేకపోతే నిచ్చెనలాంటిది వేసుకొని స్ప్రేయర్సుతో చేయవచ్చు. ఆ ఎఫెక్టెడ్ ఏరియాలో చుట్టుప్రక్కల క్లీన్ చేస్తేతప్ప ఈ ఎపిడెమిక్ ఆగదు. కోట్లాది చెట్లు చనిపోయే ప్రమాదం ఉంది. మీరు వెంటనే ఏదో ఒక నిర్ణయం తీసుకోకపోతే రైతాంగం సర్వనాశనం అయిపోయే పరిస్థితిఉంది. మీరు వారు వ్రాసిన రిపోర్టు చదవడంకాదు. It is also very vague and not clear. Is request you to come to a definite decision and do the needful to the ryots.

శ్రీ పి. గంగారెడ్డి: — చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతున్నదని నాకు తెలుసు. నాకు కూడా దాని విషయం పరిచయం ఉంది. ఎగ్రికల్చర్ మంత్రితో మాట్లాడి, కావలసిన చర్యలు తప్పక తీసుకుంటామని. హామీ ఇస్తున్నాను.

శ్రీ సి.హెచ్. వెంకటశేషారెడ్డి:-కామధేనువులాంటి తాడిచెట్లు పేదప్రజానీకం పాలిటి కల్పతరువులు. వీటి విషయంలో ఇప్పుడే భూసంస్కరణలు ఫలితంగా అనేక తాడిచెట్లు కొట్టేయడం జరిగింది. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆంధ్ర దేశంలో ఉండే ప్రతి తాడిచెట్టుకు కూడా ఈ వ్యాధి సోకకుండా సరైన చర్యలు తీసుకోమని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ పి. గంగారెడ్డి:—తాడిచెట్టు కల్పతరువు అని నాకు తెలుసు. దీని విషయం తప్పక చర్య తీసుకుంటాను.

శ్రీ పి. వెంకట్రావు:—మీకు నిధుల సమస్య కూడా వస్తుంది. ఎగ్రికల్చర్ డిపార్టుమెంట్‌లో నిధులు కేటాయిస్తారో ఏమి చేస్తారో గానీ రైతులను మీరే చేసుకోండి అని చెబితే మాత్రం అయ్యేది కాదు. మంత్రులు ఇద్దరూ కూర్చుని సంబంధించిన ఎమ్.ఎల్.ఎ లను ఆఫీసర్లను కూర్చోపెట్టి జాయింట్ మీటింగ్ వేసి

క్లియర్‌గా ఒక నిర్ణయానికి వస్తే, లోకల్‌గా రైతుల నుంచి ఏ సహాయం ఇవ్వాలో ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉంటాము, దానివల్ల సమస్య పరిష్కారం చేయడానికి వీలవుతుంది, ఆ జాయింట్ డేట్ ఫిక్స్ చేసి మమ్మల్ని అందర్ని కూర్చోపెడితే we will come with our own suggestions and you can go ahead with your programme.

శ్రీ పి. గంగారెడ్డి:— ఈ సెషన్ ముగించేలోగా ముందు ఆ మీటింగ్ ఏర్పాటు చేస్తాను, మా సోదరులతో మాట్లాడిన తరువాత డేట్ ఫిక్స్ చేస్తాము.

(3) re: Unhygienic Conditions in Government Headquerters Hospital Tenali, Guntur District.

The Minister for Health and Medical (Sri A. Madan Mohan):— Sir, There were a number of burrow pits around the Government Taluk Headquarters Hospital, Tenali, Guntur District, where the water used to be stagnated. Those pits have since been closed and the ground has been levelled by the Municipality, the drainage system was also repaired and the water is let out of the hospital premises and there is no complaint now in this regard. In respect of the Out-Patient block, the Roads & Buildings Department has attended to the repairs and the condition of the block is now satisfacsory.

శ్రీమతి డి. ఇందిర :— అది బ్రిటీష్‌వారి టైములో నిర్మించిన ఆస్పత్రి. ఇప్పుడు జనాభా లక్షపైన ఉంది. పరిసర గ్రామాలనుంచి కూడా ఎంతోమంది రోగులు వస్తూంటారు. ఆస్పత్రి రూప్ కంటే పల్లంలో ఉండడం వల్ల డ్రయినేజీ నీరు అంతా అందులో ప్రవేశిస్తున్నది. ఎన్నో ప్రణాళికలు అయ్యాయి. ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి. అయినా ఆ ఆస్పత్రి పరిస్థితి మారలేదు. దానికి కాంపవుండ్ వాల్ లేదు. దోమలు ఆ ఆస్పత్రిలో బ్రీడ్ అవుతున్నాయి. దీనికి కూడా 6 పాయింట్స్ ఫార్ములా అనో, డెవలప్డ్ ఏరియా అనో అనకుండా ఫండ్స్ యిచ్చి ఔట్ పేషెంట్ బ్లాకు కొత్తగా నిర్మించడానికి పూనుకుంటారా?

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— ఎప్పుడు రిపేర్ చేయించారు ? ఈ ప్రశ్న వచ్చాక రిపేరు చేయించారా, అంతకు ముందే రిపేరు అయిందా? If it is done within three or four days, it is O. K, అంతకు ముందు రిపేరు జరగలేదు వారికి వచ్చిన సమాచారం పొరపాటు అయివుండవచ్చు. డ్రెయిన్ వాటర్ లోపలకు వస్తున్నదని చెప్పాము. ఎప్పుడు రిపేరు జరిగింది చెపుతారా?

Sri A. Madan Mohan :— Sir, I said, since it has now been repaired ముందు జరిగిందని చెప్పలేదు. బహుశా వీరు నోటీసుకు తెచ్చిన తరువాత మాత్రమే మావాళ్ళు మేలుకొని చేసి ఉండవచ్చు.

శ్రీ ఇ. సుబ్బారావు :— నేను ఉండేది ఆ ఆస్పత్రి ప్రక్కనే. మంత్రిగారికి నమ్మకం లేకపోతే ఒకసారి వారిని వచ్చి చూడమనండి. చూసిన తరువాత వాటి రిపేరుకు పూనుకోమనండి

Mr. Speaker : -Yes, certainly he will see

(4) re : Non-utilisation of grants for the maintenance of roads, drainage etc. in the old city.

శ్రీ వి. నాగేశ్వరరావు :— హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను 1978-79 లో పాత బస్తీ గురించి రోడ్లు,మురుగు పారుదల పనుల కోసం ఈ క్రింది బడ్జెటు కేటాయింపులు చేసింది.

| | | | |
|---|---|---|---|
| (1) | రోడ్లు... .. ...... ... | రూ. | 30 లక్షలు |
| (2) | మురుగు కాలువలు | రూ. | 45 లక్షలు |
| | మొత్తం | రూ. | 75 లక్షలు |

(2) పైన తెలియ జేసిన రూ. 75 లక్షల కేటాయింపుకు తోడుగా, రూ 125 లక్షలు ఖర్చుకాగల 651 పనులకు పరిపాలనా మంజూరు, రూ 123 లక్షలు ఖర్చుకాగల 644 పనులకు సాంకేతిక మంజూరు ఇవ్వడం జరిగింది రూ 57 లక్షలు ఖర్చు అయ్యే 554 పనులకు కాంట్రాక్టులు కూడా ఇవ్వబడ్డాయి. రూ. 66 లక్షలు ఖర్చుకాగల మరో 90 పనులకు టెండర్లు అందాయి. వాటిని మునిసిపలు కార్పొరేషను ఖరారు చేస్తున్నది. ఈ పనులపై ఇంతవరకు రూ. 14 లక్షలు ఖర్చు అయింది.

(3) మునిసిపలు కార్పొరేషనులో ప్రధానంగా పాత బస్తీకి చెందిన 1,2,4 సర్కిళ్ళలోని ఇతర పద్దుల కోసం (పైన తెలియు జేసిన పాత బస్తీ కోసం చేసిన ప్రత్యేక కేటాయింపులు కాక) అసలు పనులు, నిర్వహణ, రోడ్లు, మురుగు కాలువలు. పార్కులు. ఆట స్థలాలు మొదలైన వాటి కోసం బడ్జెటులో రూ. 163 లక్షలు కేటాయింపు అయింది. ఈ రూ. 166 లక్షల కేటాయింపుకు అదనగా రూ. 192 లక్షలు ఖర్చు కాగల 1,667 పనలకు పరిపాలన మంజూరు, రూ. 191 00 లక్షలు ఖర్చు అయ్యే మరో 1,623 పనులకు సాంకేతిక మంజూరు ఇవ్వడం జరిగింది. రూ. 136 లక్షలు ఖర్చు కాగల 1,529 పనులకు కాంట్రాక్టులు ఇవ్వబడ్డాయి. రూ. 55 లక్షలు ఖర్చు అయ్యే 94 పనులకు సంబంధించిన టెండర్లు పరిశీలనలో ఉన్నాయి. 12-3-1979 వరకు రూ. 46 94 లక్షలు ఖర్చు అయింది. ఈ విధంగా పాత బస్తీ అభివృద్ధి తదితర పద్దుల క్రింద 1,2,4. సర్కిళ్ళకు రూ. 241 లక్షలు కేటాయింపు అయింది. కాగా రూ. 193 లక్షలకు కాంట్రాక్టులు ఇవ్వబడినాయి. 12-3-1979 వరకు రూ. 61.71 లక్షలు ఖర్చు అయింది.

(4) పనులు నిర్వర్తించడంలో ఎదురయ్యే ఇబ్బందులను గురించి సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంలో జంట నగరాలలోని శాసన సభ, శాసన పరిషత్తు సభ్యులతో 18-3-1979 తేదీన ముఖ్యమంత్రి గారి చాంబర్సులో ఒక సమావేశం ఏర్పాటు చేయబడింది. అయితే ఈ నిధులు మునిసిపలు కార్పొరేషన్‌వి కాబట్టి ఈ పనుల కోసం కేటాయించిన పైకం వృధా కాదు. ఇది వరకే మంజూరైన ఈ నిధులను తిరిగి చెల్లుబడి చేసి వాటిని 31-3-1979వ తేదీ తరువాత కూడా ఖర్చు చేయ వచ్చు. ఈ విషయంలో కార్పొరేషను చీఫ్ ఇంజనీరు, జోనల్ ఇంజనీర్లు అందరికి అవసరమైన ఆదేశాలు కూడా అందచేయడం జరిగింది.

شری باقر آغا ( یاقوت پورہ ) :- گذشتہ سال بلدیہ کے بجٹ میں ایک کروڑ چالیس لاکھ روپیہ رکھے گئے تھے جسمیں سے صرف ۳۹ لاکھ روپیہ خرچ کئے گئے باقی ایک کروڑ ایک لاکھ روپیہ ویسے ہی رکھے گئے ہیں۔ چیف منسٹر صاحب نے وعدہ کیا تھا کہ گذشتہ سال کے بجٹ کے پیسے اس سال کے بجٹ میں شریک کئے جائینگے ۔ اور دونوں کو ملا کر خرچ کیا جائیگا ۔ لیکن سال ختم ہونے کے باوجود اس رقم کے منجملہ صرف ۲۰ فیصد رقم صرف کی گئی ہے۔ اسکے علاوہ جو خرچ بتایا گیا وہ الگ الگ طور پر نہیں بتایا گیا ۔ بلکہ صرف یہ بتلایا گیا ہےکہ اتنا کام ہوا۔ حالانکہ ۲۰ فیصد سے زیادہ کام نہیں ہوا ۔ کبھی کہتے ہیں فائنس اویلایبل نہیں ہیں کبھی کوئی اور اعتراض کرتے ہیں ۔ جناب اسپیکر صاحب یہ لوگ نااہل ہیں اور کوئی کام نہیں کرسکتے ۔ کنٹراکٹرس چاہتے ہیں کہ خود اپنا اسفالٹ خرید کر کام کریں۔ لیکن عہدہ دار یہ چاہتے ہیں کہ بلدیہ سے اسفالٹ خریدا جائے ۔ تین مہینے پہلے وہاں کے اڈوائزری بورڈ کی میٹنگ ہوئی اسمیں کنٹراکٹرس کو اپنا اسفالٹ لانے کی اجازت دے دیگئی ۔ لیکن اڈوائزری بورڈ کے مشورہ پر عمل نہیں ہورہا ہے اسکے فیصلہ کو نظر انداز کیا جارہا ہے۔ میں صاف طور پر یہ کہنا چاہتا ہوں کہ چیف انجینیر راسن نائیڈو اور لچھمن راؤ سے بلدیہ کے کام مکمل نہیں ہوسکتے ۔ یہ ہمیشہ دیر کرنا اور خرابی پیدا کرنا چاہتے ہیں۔ وہ ہمیشہ اپنے ہی لوگوں کو فائدہ پہنچانے کا کام کرتے ہیں ۔ اور ہمیشہ یہی کہتے ہیں کہ یہ چیز نہیں ملتی وہ چیز نہیں ملتی۔ اب ایک نئے ایس او آئے ہیں وہ تیزی سے کام کررہے ہیں۔ باقی جو چیف انجینیر اور سپرنٹنڈنگ انجینیر ہیں ان سے کام نہیں ہوسکتا ۔ یہ لوگ منسٹر صاحب کے احکامات کی بھی تعمیل نہیں کرتے ان لوگوں کا تبادلہ کردینا چاہیئے اور منسٹر صاحب کے احکامات پر عمل کروانا چاہیئے۔

re : Non-utilisation of grants for the maintenance of roads, drainage etc. in the old city.

శ్రీ వి. నాగేశ్వరరావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా విషయాలు మనవిచేశారు. దీంట్లో సిక్స్ పాయింటు ఫార్ములా క్రింద ఉన్నటువంటి డబ్బును ఈ మార్చిలోపల ఖర్చు పెడుతున్నాము. పోతే కార్పొరేషన్‌కు ఎలాట్ చేసినది రు. 1.40 కోట్లు అని గౌరవ సభ్యులు చెప్పారు. అయితే దాంట్లో చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. కొన్ని కంట్రాక్ట్సు పిలిచినప్పుడు కంట్రాక్టర్లు వారి స్వలాభం కోసం కానివ్వండి, ఇతరత్రా కానివ్వండి వారు చాలా తక్కువగా రేట్లు కోట్ చేయడం జరుగుతూ ఉంది. మొన్న ముఖ్యమంత్రిగారి చాంబర్స్‌లో జరిగిన మీటింగులో మన గౌరవసభ్యులు మనవిచేయడం జరిగింది. ఆ రోజునే ఒక నిర్ణయం తీసుకోవడం కూడా జరిగింది. వారు 60 శాతం, 70 శాతం, 100 శాతం కార్పొరేషన్‌కు పెట్టిన టెండర్లు తక్కువగా పెట్టడం జరుగుతోంది. అందువల్ల పనులు ఆలస్యమయి ఎలాట్‌చేసిన డబ్బు కూడా ఖర్చు కాకుండా ఉంటోంది. ఈ కార్పొరేషన్ డబ్బువచ్చే సంవత్సరం బడ్జెటులో కేటాయించడం జరుగుతూ ఉంది. ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయం తీసుకొని ఇక ముందు అట్లా కాకుండా కొంత మేరకు నామినేషన్స్ ఇచ్చి పనులు తొందరగా చేసే ఏర్పాటు చేయాలని చీఫ్ ఇంజనీరు, సూపరింటెండింగు ఇంజనీరుకు ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది. దీని కోసం మరల రేపు 25వ తేదీన ఫైనలుగా కమిటి హాలులో మీటింగు ఏర్పాటు చేయడం జరిగింది. కార్పొరేషన్‌కు సంబంధించిన శాసనసభ్యులు. శాసనమండలి సభ్యులు ఆ రోజు జరిగే మీటింగులో అన్ని విషయాలు చర్చించి ఫైనల్‌గా నిర్ణయాలు తీసుకొని ముఖ్యమంత్రిగారి దగ్గర ఆర్డర్సు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇంజనీర్సు విషయములో గౌరవసభ్యులు చెప్పారు. ఆ విషయము కూడా దృష్టిలో పెట్టుకొని రేపు అందరి ముందు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

### (5) Scarcity of drinking water in Bobbili and Parvatipuram Municipalities.

#### 1. పార్వతీపురం నీటి సరఫరా పథకం

మునిసిపలు పరిపాలనా శాఖమంత్రి (శ్రీ పి. నాగేశ్వర రావు) — శ్రీకాకుళం జిల్లాలో పార్వతీపురం సెకండ్ గ్రేడు మునిసిపాలిటీకి చెందింది. 1971 జనాభా లెక్కల ప్రకారంగా దీని జనాభా 30,025. 1961లో ప్రారంభించిన నీటి సరఫరా పథకం రోజుకు తలసరి 14 గ్యాలన్ల చొప్పున 35,000 మందికి నీరు సరఫరా చేయటానికి ఉద్దేశించబడింది పట్టణానికి అయిదు మైళ్ళ దూరంలోనున్న నాగావళి ఏరు నుంచి నీటి సరఫరా జరుగుతున్నది. ప్రస్తుతం రోజుకు సుమారు 4 ½ లేదా 5 లక్షల గ్యాలన్లు సరఫరా అవుతున్నది.

ఈ పట్టణ జనాభా 1981 నాటికి 35 వేలకు పెరగగలదని అంచనా వేశారు. ప్రస్తుతం 5 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా చేస్తున్నారు. 1981 నాటికి రోజుకు తలసరి 20 గ్యాలన్ల చొప్పున రోజు సుమారు 7 లక్షల గ్యాలన్ల నీరు అవసరం కాగలదు. అందువలన వనరులను అభివృద్ధిపరచవలసి ఉన్నది అయితే అభివృద్ధి పథకాలు చేపట్టాలని మునిసిపాలిటీ నుండి విన్నపం అందలేదు. మునిసిపాలిటీ నుండి లాంచనప్రాయమైన విన్నపం అందిన మీదటను, ప్రజారోగ్య, మునిసిపలు ఇంజనీరింగు శాఖకు అవసరమైన నిధులను సమకూర్చిన తరువాతను దర్యాప్తు చేపట్టబడగలదు.

| | | |
|---|---|---|
| రోజుకు ఇప్పుడు సరఫరా చేస్తున్న నీరు | .. | 5 లక్షల గ్యాలన్లు |
| పబ్లిక్ కుళాయిల సంఖ్య | .. | 142 |
| ప్రయివేటు కనెక్షన్ల సంఖ్య | .. | 1000 |

#### 2. బొబ్బిలి నీటి సరఫరా పథకం

మన రాష్ట్ర ప్రభుత్వం, 7-10-1972 తేదీగల 773వ నెం జి ఒ ద్వారా రూ. 34.40 లక్షలు వ్యయం కాగల ఈ పథకాన్ని మంజూరు చేసింది. దానికి అవసరమయ్యే ఆర్థిక సహాయం ఈ క్రింది విధంగా సమకూరుతుంది.

| | | |
|---|---|---|
| 1. జీవిత భీమా సంస్థ రుణం | ... | రూ. 22.94 లక్షలు |
| 2. ప్రభుత్వ రుణం | ... | రూ. 6.85 లక్షలు |
| 3. గ్రాంటు | ... | రూ. 4.61 లక్షలు |
| మొత్తం | | రూ. 34.40 లక్షలు మంజూరు చేశారు |

ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీరు ఈ పథకానికి రూ. 34.40 లక్షలు మంజూరు చేశారు. దానిని అమలు పరచే పని చేపట్టబడింది. ఈలోగా మునిసిపాలిటీ వారి కోరికపై రూ. 1.229 లక్షలు ఖర్చు అయ్యే పైలెటు పథకాన్ని సమకూరిన పాక్షిక సహాయంతోటి పూర్తిచేశారు. 1976, అక్టోబరులో ప్రారంభమైన ఈ పథకం సంతృప్తికరంగా పని చేస్తున్నది. 1971 జనాభా లెక్కల ప్రకారం, దీని జనాభా 30,649. ఇప్పుడు రోజుకు సుమారు లక్ష గ్యాలన్ల నీరు సరఫరా అవుతున్నది. మునిసిపాలిటీ వారు మరో 13 ఫౌంటేన్లను ప్రతిపాదించారు. వాటిని ఇంతవరకు నెలకొల్పలేదు.

సర్వీసు రిజర్వాయరు పని తప్ప మిగిలిన చిన్న పనులు అన్నీ చేపట్ట బడినాయి. పంపుసెట్లను నెలకొల్పడం, మెయిన్ పంపులో కొన్ని కొరవ పనులను పూర్తి చేయవలసి ఉన్నది మిగిలిన చిన్న పనులు అన్నీ పూర్తి చేయబడినాయి. విద్యుత్ సరఫరా ఇంకా విడుదల కాలేదు. ఈ చిన్న పనులు పూర్తయిన మీదట ప్రధాన పథకాన్ని ప్రారంభించడం ద్వారా 12 లక్షల గ్యాలన్ల నీరు సరఫరా చేయడానికి వీలవుతుంది.

రూ. 34.40 లక్షలు అందింది. దానిలో 1979, జనవరి నెలాఖరు వరకు రూ. 31. లక్షలు ఖర్చు అయింది.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—బొబ్బిలి పట్టణం జనాభా 30,600 అన్నారు ఇప్పుడు 40 వేల జనాభా వున్నది షుగర్ ఫ్యాక్టరీ వున్న కారణాన జనసంఖ్య వేగంగా పెరిగింది. 40 వేల జనాభాకు ఏమాత్రం నీటి సదుపాయం లేకపోవడమే గాక యిప్పుడు ఆరు మాసాలు అయి వర్షం లేనందువల్ల కుండలు పట్టుకొని రెండు మైళ్ళు దూరం ఆడవాళ్ళు పోవలసి వస్తున్నది చాకలివారు బట్టలు ఉతకడానికి 10, 15 మైళ్ళ దూరం వెళ్ళవలసి వస్తుంది. మగవాళ్ళు వేరేపని లేకుండా కావిళ్ళలో నీటి సప్లయి చేసుకోవడం జరుగుతున్నది ఎమర్జన్సీ ఎయిడ్‌గా ఈ వేసవి కాలానికి నీరు అధికంగా సప్లయి అయ్యే మార్గం కావాలి. లారీలలో నీరు తెచ్చి సప్లయి చేయగలిగే స్థితిలో లేరు. అయినప్పుడు మునిసిపాలిటి తరపున ప్రభుత్వం వారి సహాయంతో ఎమర్జెన్సీగా నీటి సప్లయి జరిగేటట్లు విస్తార పథకం తొందరగా అమలు చేస్తారా ?

పార్వతీపురం 30 వేల చిల్లర జనాభా ఉండేది. యిప్పుడు అది 40 వేలకు పెరిగింది బొబ్బిలిలోను, పార్వతీపురంలోను రికార్డు పూర్వకంగా నాలుగు గంటలు సప్లయి అని వున్నా రెండు గంటలకంటె ఎక్కువలేదు. నాకు తెలుసు. స్నానానికి వెళ్ళేసరికి నీరు సప్లయి లేకపోవడం జరుగుతున్నది. నాలాంటి వాళ్ళు కుండీలు కట్టించుకొని నీరు నిలువచేసుకొనే వారికి తప్ప పబ్లిక్ టాప్స్‌పై ఆధార పడే సాధారణ జనానికి నీరు సప్లయిలేదు. వారితో ప్రపోజల్స్ పంపలేదు. పంపితే చేస్తాము అంటున్నారు. అక్కడ ఆఫీసర్స్ ఉన్నారు. కౌన్సిలర్స్ ఎక్కడా లేరు. ఈ పరిస్థితిలో ఎమర్జెన్సి భావంతో—యిది వేసవి కాలం. అక్కడ రాళ్ళు బ్రద్దలయ్యే వేసవి కూడ ఉంటుంది —దయచేసి తొందరగా నీటి సరఫరా జరిగే పని చేస్తారా?

శ్రీ వి నాగేశ్వరరావు :—పార్వతీపురం మునిసిపాలిటి అంత డబ్బు ఖర్చు పెట్టి చేసే స్థోమత లేని పరిస్థితిలో వున్నది. వారికి నీటి సరఫరా సరిపోని మాట వాస్తవం. దానిని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత వున్నది. తొందరలో అభి వృద్ధి చేయాలని పార్వతీపురం గురించి నిర్ణయం తీసుకొన్నాము.

బొబ్బిలి గురించి ట్యాంక్ ఖర్చుకు పూర్తి చేయడానికి అన్ని ఏర్పాట్లు జరిగినాయి. ఇప్పటికి రూ. 31 లక్షలు ఖర్చు పెట్టాము. మూడు నాలుగు లక్షల రూపాయలతో పూర్తి అవుతుంది. పూర్తి అయితే సమృద్ధిగా నీరు వస్తుంది. ఈ సమ్మర్ కు నీరు సప్లయి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. వెంకట కూర్మనాయుడు (బొబ్బిలి) :— బొబ్బిలి పైలట్ స్కీమ్ పనిచేయడం లేదు. 25 కుళాయిలు తయారైనాయి. బొబ్బిలి జనాభా 40 వేలు. 20 కుళాయిలలో రెండు కొళాయిలు మాత్రమే యిస్తున్నారు ఆ రెండు గంటల టైమ్ లో ఎవరికి నీరు అందకుండా ఉన్నది. స్త్రీ పురుషుల పొలాల వెంట పోయి రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి నీరు తీసుకుంటున్నారు. చాకళ్లు కూడ 10, 12 కిలోమీటర్లు వేగావతి నదికి పోయి బట్టలు ఉతుకుకొని రాత్రికి వస్తున్నారు. ఇటువంటి యిబ్బందులకు లోను అవుతున్నారు కాబట్టి వెంటనే ఆ పైలట్ స్కీమ్ పూర్తి చేయడమే కాకుండా ప్రభుత్వ వారు తాత్కాలికంగా లారీలతో నీరు సప్లయి అందిస్తారని ఆశిస్తున్నాను ఈ బోరింగ్ వెల్స్ 10, 12 ఎక్కడెక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు :— పైలట్ స్కీమ్ గౌరవసభ్యులు పనిచేయడం లేదన్నారు నాకు యిచ్చిన సమాచారం చేస్తున్నదని ఎగ్జామిన్ చేయించి సరిగా పనిచేయించే దానికి ప్రయత్నం చేస్తాను పెద్ద స్కీమ్ కూడ తొందరలో పూర్తి అవుతుంది పంపులు కూడ వేయాలని నిర్ణయం తీసుకొన్నారు. తొందరగా వేసి తొందరగా నీరు సప్లయి చేసేదానికి ప్రయత్నం చేస్తాను

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ఇప్పుడు ఈమీన్ రైతు పత్రికపై ప్రివిలేజ్ మోషన్. ఆ రిపోర్టు సభాసమక్షములో పెట్టినారు దానిలో సమాధాన వేడుకున్నారు కాబట్టి......

మిస్టర్ స్పీకర్ :- అడాప్షన్ చేసేటప్పుడు అది తరువాత వస్తుంది

## PAPERS LAID ON THE TABLE

G.O. Ms. No. 122, Finance and Planning (Plg.Wing-Plg V) Department dated 5-12-1978.

Sri V. Venkatanarayana :— Sir, I beg to lay on the Table a copy of the following notification with which an amendment to the collection of statistics rules, 1975 has been made as required under sub-section (3) of section 14 of the collection of statistics Act, 1953

| Reference to the G. O & date. | Reference to the Gazette and date. |
|---|---|
| G.O. Ms. No. 122, Finance and Planning (Plg. Wing-Plg. V) Department, dated 4-12-1978. | Rules supplement to Part-I of the Andhra Pradesh Gazette, dated 21-12-1978. |

Mr. Speaker :— Paper laid on the table.

The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1979.

Third Annual Report on the working of the Andhra Pradesh Forest Development Corporation Ltd. for 1977-78.

Sri. N. M. Nizam Vali :—Sir, I beg to lay on the Table a copy of the Third Annual Report on the working of the Andhra Pradesh Forest Development Corporation Ltd., for the financial year 1977-78 in pursuance of section 619-A of the Companies Act, 1956

Mr. Sperker :— Paper laid on the Table.

Amendments to the A. P. Forest Produce Transit Rules, 1970.

Sri N M Nizam Vali :— Sir, I beg to lay on the Table a copy of the amendments to the A. P. Forest Produce Transit Rules, 1970 issued in G O Ms. No. 524, Forest & Rural Development (For. III) Department, dated 25-7-1978 and published at pages 474 in Rules Supplement to Andhra Pradesh Gazette issue No. 34, dated 21-9-1978, as required under sub-section (3) of section 68 of the Andhra Pradesh Forest Act, 1967.

Mr. Speaker :— Paper laid on the Table.

Extension of Andhra Pradesh Forest Act to Scheduled Areas.

Sri N.M Nizam Vali.—I beg to lay on the Table a coyy of the notification issued in G.O.Ms.No 816, Forest & Rural Development Department (For III), dated 25-11-1978 regarding extension of Andhra Pradesh Forst Act to scheduled areas and published at page 1 of part 1 of Andhra Pradesh Gazette issue No. 1, dated 4-9-1979, as required under sub-section (3) of section 68 of the Andhra Pradesh Forest Act 1967,

Mr. Speaker :—Paper laid on the Table.

Presentation of the Reports of the Committee of Privileges.

Sri K Prabhakar Reddy :—Sir, I beg to present the following two reports of the Committee of Privileges-

1. First Report- The case relating to the Zamin Ryot-

ఎంప్లాయిమెంటు ప్రాఫిట్ బోనస్ ఇప్పించాము అన్నారు. 6,336 ఫ్యాక్టరీలలో ఇది ఇప్పించాముఅంటే దీనివల్ల రెండు లక్షల ముప్పయి ఆరు మంది కార్మికులకు వచ్చింది ఎంత అంటే-నష్టము వచ్చినా సరే ఇప్పించాము అన్నారు. రూ. 3 50 కోట్లు. అంటే తలకు ఎంత అవుతుంది అంటే సంవత్సరానికి రూ. 150 అంటే నెలకు రూ. 12. ఇవి మేము ఇప్పించాము అంటున్నారు. మాకు కనీస వేతనాలు లేవు, 12 మాసాలు పని చేస్తే ఒక మాసం జీతం అయినా బోనస్ క్రింద ఇస్తే అప్పులు తీర్చుకోవచ్చని వారు అనుకొంటున్నారు. ఇప్పుడు సమ్మె జరుగుతూ ఉంది అంటే లాకౌట్లు మొదలవుతున్నాయి. అవి పరిష్కారం కాకుండానే ఉన్నాయి. కార్మికుడు చీటికి మాటికి సమ్మె చేయడు. అనేక రకాలుగా రిప్రజెంట్ చేసి చివరకు చేస్తాడు. డిబిఆర్ మిల్లులో లాకౌట్. ప్రభుత్వ చట్టాలను అమలు జరపకుండా ధిక్కరించి మేనేజిమెంటు చేస్తూ ఉంటే దాని ఫలితంగా ఒక సమ్మె జరిగినప్పుడు దానిని పరిష్కారము చేయడానికి యాజమాన్యము మీద ఒత్తిడి చేసి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వం, లేబర్ డిపార్టుమెంటు చేసినప్పుడే పనికి వస్తుంది, లేకపోతే లేదు. ఆ దృష్టితో చూచి నప్పుడు ఈ ప్రభుత్వం, లేబర్ డిపార్టుమెంటు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించడ ములో పూర్తిగా ఫెయిల్ అయ్యాయని మాత్రము నేను చెప్పకతప్పదు.

శ్రీ జనార్ధన రెడ్డి:— అధ్యక్షా, నేను ఈ డిమాండ్సును బలపరుస్తూ కార్మిక మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్సుపై కొన్ని సూచనలు చేస్తున్నాను.

కార్మికుల మంచి కొరకు గవర్నమెంటు తరఫున ఎన్నో ఆక్ట్సు ఉన్నాయి. మినిమమ్ వేజెస్ ఆక్టు ఉంది, ఫ్యాక్టరీ ఆక్టు ఉంది, కాని ఈ ఆక్ట్సు ఎంతవరకు ఇంప్లిమెంటు అవుతున్నాయి అంటే అది మాకు అర్థం కావడం లేదు. ఈ ఆక్ట్సు ఇంప్లిమెంటు చేసేందుకు సరయిన మెషినరీ లేదు. ఫ్యాక్టరీలలో ఎక్కడయినా స్ట్రయిక్ జరుగుతూ ఉంటే లేక టూల్ డౌన్ స్ట్రైక్ అవుతూ ఉంటే, యూనియన్సులో గొడవలు అవుతున్నాయని ఆఫీసర్సుకు తాము స్పాట్ కు వెళ్ళాలంటే వారికి సరయిన వెహికల్సు లేవు. ఇంతకు ముందు మంత్రిగారు వెహికల్సు అరేంజి చేస్తున్నామని చెప్పారు. ఈ వెహికల్సు ఇప్పటికయినా అరేంజి చేయాలి. ఈ మధ్య ఆటోలు స్ట్రయిక్ జరుగుతోంది. ఆఫీసర్సు స్పాట్ లోకి పోవడానికి కష్టమవుతోంది. వారు మేనేజిమెంట్లు కార్లలో పోతే వర్కర్సులో అన్ రెస్టు అనేది ఏర్పడుతుంది, లేబర్ డిపార్టుమెంటు మీద చెడ్డ అభిప్రాయం ఏర్పడుతుంది, కావున మంత్రిగారు వారికి ట్రాన్స్‌పోర్టు అరేంజిమెంటు చేస్తే బాగుంటుందని వారిని కోరుతున్నాను. జంటనగరాలలో ఎన్నో పరిశ్రమలు ఉన్నవి ఇక్కడ ఉండే డిప్యూటీ కమిషనర్ ట్రాన్స్‌ఫర్ అవడం వల్ల వారి పని అసిస్టెంటు కమిషనర్ చూస్తున్నారు. అందువల్ల పనులు పెండింగులో పడుతున్నాయి. ఉదాహరణకు ఆంధ్ర ఎలక్ట్రికల్ ఫ్యాక్టరీ ఉంది. మేము 11వ నెలలో స్ట్రయిక్ నోటీసు ఇచ్చాము. మేనేజిమెంటు వారిని డెప్యూటీ కమిషనర్ పిలిస్తే ఇప్పటికీ వారు రావడం లేదు. ఇలా డిపార్టుమెంటు వారు పిలిచినప్పుడు రాకపోతే అక్కడి కార్మికుల గతి ఏమి కావాలి? దీనిపైన వారికి చెపితే మాకు పవర్స్ లేవు, వారిని పిలిస్తే రాకపోతే ఏమి చేయడానికి మా చేతిలో ఏమీ లేదని చెప్పారు. ఇట్లా మేనేజిమెంట్లను పిలిచినప్పుడు రాకపోతే వారు చట్టాలకు వ్యతిరేకముగా పోయినప్పుడు వారిని పిలచి పరిష్కారము చేయడానికి అధికారం ఉండాలి సుందరయ్యగారు చెప్పినట్లు వారికి రు. 15, రు. 20 ఫైను వేస్తే సరిపోదు. వారి చేత చట్టాలను ఇంప్లిమెంటు చేయించాలని మనవి చేస్తున్నాను. ఈ ఫ్యాక్టరీ ఇనస్పెక్టర్సు ఇనస్పెక్షనుకు వస్తే వారు అక్కడి యూనియన్ వారిని కలవకుండానే మేనేజిమెంటుతో మాట్లాడి బైట బైటనే వెళ్ళిపోతున్నారు. కావున అటువంటివి జరగకుండా ఫ్యాక్టరీ ఇనస్పెక్టర్సు గాని, లేబర్ డిపార్టుమెంటు ఆఫీసర్సుగాని అక్కడికి వచ్చినప్పుడు వారు యూనియన్ వారిని కలుసుకొని వారి కష్టసుఖాలు తెలుసుకొంటే బాగుంటుందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. 1976లో మినిమమ్ వేజెస్ ఆక్టు వచ్చింది. మరల ఇప్పటి వరకూ రివైజ్ చేయలేదు. రెండు మూడు సంవత్సరములు అయినప్పటికి రివైజ్ చేయలేదు. రివైజ్ చేస్తే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఇప్పటికీ ఫ్యాక్టరీలలో రోజుకు రెండు మూడు రూపాయలు ఇచ్చి కంట్రాక్టర్లు పని తీసుకుంటున్నారు. వారు కార్మికులకు సరయిన వేతనాలు ఇవ్వడం లేదు. మేనేజిమెంటువారు కంట్రాక్టర్లు ఎన్నో అవకతవకలు చేస్తున్నారు. వీటిపైన గట్టి చర్యలు తీసుకోవాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ కంట్రాక్టర్స్ సిస్టమ్ను తీసివేస్తే బాగుంటుందని కూడా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. కొన్ని జాగాలలో ఒగ్రిమెంట్సు అయినప్పటికి మేనేజిమెంటు ఇంప్లిమెంటు చేయడం లేదు. అటువంటి

వంటి వారి మీద గట్టి చర్య తీసుకొని ఇంప్లిమెంటు అయ్యేటట్లు చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను

హైదరాబాదు సిటీలో ఇయస్ఐ హాస్పిటల్ ఒకటి ఉంది. ఆ హాస్పిటల్ ఎన్నో పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు సంబంధించినది, మినిస్టరు గారు విజిట్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను ఆ హాస్పిటల్ లో కార్మికులు క్రిందనే పడుకుంటున్నారు, వారికి సరయిన మందులు దొరకవు, వారికి సరయిన విధముగా డాక్టర్లు చూడరు, వారు చాలా అవస్థలు పడుతున్నారు. ఈ హాస్పిటల్ కు ఎంతో మంది కార్మికులు పోయినప్పటికి వారికి సరిగా మందులు దొరకక బాధపడుతున్నారు. కార్మికుల జీతాల నుంచి డిడక్టు అయిన ఎమౌంట్సును ఒట్టి మందులు పంచినా సరిపోవు. ఆ హాస్పిటల్ సరిగా పనిచేయడం లేదు. ఒక కార్మికునకు ఏక్సిడెంటు అయితే నేను అక్కడ హాస్పిటల్ కు వెళ్ళాను. అక్కడ గంట సేపు ఉన్నప్పటికి డాక్టరుగారు రాలేదు. నేను వర్కర్సును అడిగాను. పరిస్థితి అట్లా ఉంది. ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వం వేరే డిమాండ్సు మీద శ్రద్ధ తీసుకుంటూ ఉన్నప్పుడు కార్మికుల డిమాండ్సు పైన శ్రద్ధ తీసుకొని ఇంకా బడ్జెట్ ఎక్కువ చేయాలి కార్మిక నాయకుడు కార్మిక మంత్రి అయినప్పుడు కేబినెట్ లో మాట్లాడి ఈ శాఖకు బడ్జెటును ఇంకా ఎక్కువ చేసి ఇంకొక హాస్పిటల్ ఏర్పాటు చేయవలసినదిగా మనవి చేస్తున్నాను.

డిబిఆర్ మిల్లు విషయములో మంత్రిగారు చెప్పారు. లాకౌట్ చేయడం మేనేజిమెంటు తప్పని చెప్పారు. వారు మేనేజిమెంటును ప్రాసిక్యూట్ చేశారా? 44 మంది కార్మికులు బయట ఉన్నారు. అందులో యూనియన్ జనరల్ సెక్రటరీ, ఆఫీస్ బేరర్స్ బయట ఉన్నారు. ఆఫీస్ బేరర్స్ని అందరిని బయట పెడితే పూర్తి యూనియన్ మూవ్ మెంటు ఎట్లా నడుస్తుంది, మేనేజిమెంటు దగ్గరకు పోయి మాట్లాడే శక్తి ఎవరికి ఉంటుంది ?

విశాఖపట్టణంలో ఆంధ్ర ఎలక్ట్రికల్ ఎక్విప్ మెంటు అని ఒక ఫ్యాక్టరీ 12-30 p.m.
వున్నది. అక్కడి మేనేజిమెంట్ కు సనత్ నగర్ లో ఒక ఫ్యాక్టరీ వున్నది. ఆ మేనేజిమెంట్ యిప్పటికి కార్మికులను భయపెడుతున్నది. మేము విశాఖపట్టణంలో ఫ్యాక్టరీ లాక్ అవుట్ చేశాము. ఆఫీస్ బేరర్స్ను ట్రాన్స్ ఫర్ చేసి. ఇక్కడ కూడ మేము యిచ్చిన డబ్బు తీసుకోవాలి. మేము యిచ్చిన దానికన్న ఎక్కువ అడిగితే ఈ ఫ్యాక్టరీ కూడ లాక్ అవుటు చేయిస్తానని బెదిరిస్తున్నది. ఇటువంటి మేనేజిమెంట్ కు సరైన బుద్ధి నేర్పాలి అని మంత్రిగారిని కోరుతున్నాను.

లేబర్ కోర్టులు ఆంధ్రప్రదేశ్ లో రెండు ఉన్నాయి. హైదరాబాద్ లో ఒకటి. గుంటూరులో ఒకటి. మేనేజిమెంట్ కావాలని సస్పెండ్ చేసి సస్పెన్షన్ పనిష్ మెంట్ కాదని వారిని అట్లానే డిస్మిస్ చేస్తారు, లేబర్ డిపార్టుమెంటులో కన్సీలియేషన్ నడచిన తరువాత ఒక సంవత్సరానికి గవర్నమెంట్ లెవెల్ లో సెక్రటేరియట్ దగ్గరకుపోయి అక్కడ ఒక సంవత్సరం పట్టిన తరువాత లేబర్ కోర్టులో నాలుగు సంవత్సరాలు నడుస్తున్నాయి కేసులు ఈ విధంగా కార్మికులు 6,7, సంవత్సరాలు జీతంలేకుండా యిట్లాకోర్టులలో కొట్టాడడం

చేతకాదని మేనేజిమెంటుకు బాగా తెలిసి ఉండి యిష్టం వచ్చినట్లు సస్పెండ్ చేస్తున్నది. మేనేజిమెంట్ ఎవరినైనా సస్పెండ్ చేస్తే వారికి 3/4 వ తు వేజెస్ యిప్పించాలి దానిని గురించి మంత్రిగారు సెంట్రల్ గవర్నమెంటు యాక్టు చేయాలన్నప్పటికి యిక్కడ ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చి అయినా సస్పెండ్ చేసిన వారికి 3/4 వేజెస్ దొరికేటట్లు చేయాలని మనవి చేస్తున్నాను లేబర్ కోర్ట్సు ఎక్కువ చేసి కేసెస్ జల్దీ డిస్‌పోజ్ అయ్యేటట్లు చూడాలని కోరుతున్నాను మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ విషయంలో సిటీలో త్రాగే నీటికి చాల కష్టం అవుతోంది. నా కాన్‌స్టిట్యుయన్సి బాక్వర్డు ఏరియా. త్రాగేటందుకు టాప్ నీరు దొరకడం కష్టంగావున్నది. బంజారాలో గౌరి శంకర్ నగర్ అనే బస్తీ వున్నది. ఎర్రగడ్డలో స్వరాజ్ నగర్ వున్నది. అక్కడ త్రాగే నీటికొరకు ఎన్నో అవస్థలు అవుతున్నాయి మంత్రిగారికి మెమొరాండం యిచ్చాము. దాని మీద చర్య తీసుకోలేదు. దయచేసి మంత్రిగారు చర్య తీసుకొని త్రాగేనీరు దొరికే ఏర్పాటు చేయాలి. పెద్దపెద్ద బిల్డింగులలో ఉన్నవారికి త్రాగేనీరు దొరుకుతున్నదికాని స్లమ్ ఏరియాలో వున్నవారికి దొరకడంలేదు. మంత్రిగారు గట్టి చర్యతీసుకోవాలని కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతూ విరమిస్తున్నాను.

(Sri A. Eswar Reddy in the Chair).

శ్రీ సి. వి. శేషారెడ్డి (సర్వేపల్లి) :—అధ్యక్షా, మంత్రులు ప్రవేశపెట్టిన ఈ డిమాండ్స్‌ను నేను బలపరుస్తూ సమాజాభివృద్ధికి సంబంధించి కొన్నిసూచనలు చేస్తున్నాను. సమాజాభివృద్ధిశాఖ మూడు అంతస్థులుగా, పంచాయితి, సమితి, జిల్లాపరిషత్‌గా వికసించి పూర్వకాలంలో ఎంతో అభ్యున్నతితో పని చేయడం జరిగింది. కాని గతంలో కొంతమంది పరిపాలకుల ప్రవేశంవల్ల సమాజ సేవలో స్థానికుల ప్రవేశం లేకుండా చేసి కేవలం అధికారుల పెత్తనం క్రింద ఈ శాఖ నలిగిపోవడం జరిగింది. బాగారెడ్డిగారి అధ్వర్యంలో ఈ శాఖ మూడు పువ్వులు ఆరుకాయలుగా వికసించి స్థానికులకే కాకుండా స్థానికశాసనసభ్యులకు అధికారులు దీనిలో పెత్తనం యిచ్చి ఈ శాఖ పూర్వవైభవంతో పనిచేసే అవకాశం కలిగించినది. శాఖ మొట్టమొదటి అంగం అయినటువంటి పంచాయితీలకు సౌలభ్యం లభించిన రోజునే గ్రామ సీమల సౌభాగ్యంగా ఉన్న రోజునే ఈ రాష్ట్రి పురోభివృద్ధి ఉంటుందని అందరికి తెలుసు. పంచాయితీలన్నిటిలో కార్యాలయాలు లేవు. పంచాయితి కార్యాలయం లేనిదే ఆ సంచాయితికి మనుగడగాని రూపంగాని ఉండదు. మాచింగ్ గ్రాంట్సు యిప్పటివలె కాకుండా యింకా ఎక్కువగా కేటాయించి ప్రతి పంచాయితీలో కూడ కార్యాలయం ఉండే ఏర్పాటు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. గ్రామాలలో రోడ్స్ సరిగాలేవు. ఏ గ్రామాన్ని కలిపేరోడ్డులేదు. ఇటీవల బాగారెడ్డిగారు అహోరాత్రులు కృషి చేసి పనికి ఆహారం పథకం ప్రతి గ్రామానికివిస్తరించేట్లు చేసి కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన దానివల్ల కొన్ని రోడ్స్ వేయడం జరిగింది. కాని గతంలో ఉన్న రోడ్సు మేలు చేయడంలేదు. ఆ రోడ్సు పూర్వపు దౌర్భాగ్య పరిస్థితిలోనే జిల్లాపరిషత్ రోడ్స్‌గాని, సమితిరోడ్సుగాని ఉన్నాయి. రోడ్స్‌కు ఎక్కువ నిధులు

కేటాయించనిదే రోడ్స్ అభివృద్ధిరజగవు అని ఆ విధంగా ప్రజాసేవలో పూను కోమని మనవి చేస్తున్నాను. సమితిలో యిటీవల పని భారం ఎక్కువ అయింది భూ సంస్కరణలవల్ల లభించిన భూమి, యితర శివాయి జమా భూములు జాయింట్ ఫార్మింగ్ సొసైటీలుగా ఏర్పాటుచేసి ఆ జాయింట్ ఫార్మింగ్ సొసైటిలకు కార్యదర్శులుగా బి.డి.ఓలనుని యమించి ఆర్.డి.ఓ చైర్మన్‌గా పరిపాలన అంతా సమితులకు అప్పజెప్పడం జరిగింది. ఆ విధంగా బీద ప్రజానీకానికి లభించిన ఆ భూమి అభివృద్ధి కోసం అహోరాత్రులు ఉద్యోగులు పని చేసేటట్లు, ఆ కార్యక్రమంలో భాగం పంచుకొనేటట్లు చేశారు. మామూలుగా యిదివరకు సమితిలో ఒక విధానం ఉండేది. ఆ సమితిలో ఉండే యానిమల్ హజ్‌బెండ అధికారి గాని, అసిస్టెంటు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గాని, పంచాయతి ఆఫీసర్‌గాని ఆ సమితి కంట్రోల్‌లో ఉండడం జరిగింది ఇటీవల వికేంద్రీకరణ పోయి కేంద్రీకరణ స్థాపించి ఆ పంచాయితి సమితి ఆధ్వర్యంలో ఉన్నటువంటి యానిమల్ హజ్‌బెండరి అధికారి, వెటరనరి ఆఫీసర్స్‌ను, డైరెక్టు కంట్రోల్ లోకి తీసుకోవడం జరిగింది. అసిస్టెంట్ రిలేషన్స్ ఆఫీసర్‌ను సమితి కంట్రోల్‌లో ఉండే అధికారిని తాలూకా స్థాయికి పెంచి సమాజసేవ వికసింప చేసే దానికి వీలు లేకుండా చేశారు ఈ విధంగా సమితి పరిపాలన కుంటు పడడం జరిగింది. ఆ విధంగా కాకుండా స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తీరేట్లు చేయాలంటే ఆ ఆఫీసర్స్ అంతా ఆ సమితి యూనిట్ అధికారంలోనే ఉండాలని మనవి చేస్తున్నాను జిల్లా పరిషత్‌కు సంబంధించినంతవరకు యిటీవల కొన్ని పరిణామాలు వచ్చాయి జిల్లా కలెక్టరు సార్వభౌమాధికారం వహించి ప్రజాప్రతినిధులను లెక్క చేయకుండా జిల్లా పరిషత్‌లను తమ స్వంత పరిపాలన క్రింద మార్చుకొనే అవకాశం వున్నది అక్కడున్న సెక్రటరిని గాని యింజనీర్‌లను గాని ఎవరినీ సంప్రదించేది లేదు. డైరెక్టుగా తానే అధికారం చెలాయించడం జరుగుతున్నది. అలా కాకుండా జిల్లా పరిషత్‌ను స్వయం పరిపాలన క్రింద నిలిపి అక్కడ ఉండే అధికారికి సర్వాధికారాలు యిచ్చి ఆ అధికారి ద్వారా చేసిన రోజునే యిది వికేంద్రీకరణ అవుతుంది. అలా కాకుండా జిల్లా కలెక్టరులు సర్వ శాఖల మీద ఆధిపత్యం వహించిన రోజు యిది ఒక విధంగా కేంద్రీకృతమే అవుతుందని మనవి చేస్తున్నాను.

ఈ సంవత్సరం 842 రక్షిత మంచి నీటి పథకాలను చేపట్టడం జరిగింది. 842 పథకాలలో 572 పూర్తి చేశారు. 3930 రిగ్స్-కూడ పూర్తి చేశారు. మంచినీటి అవసరం మన రాష్ట్రానికి ఎంతైనా వున్నది దీనిని అభివృద్ధి చేయాలని మనవి చేస్తున్నాను మునిసిపాలిటీలకు సంబంధించినంతవరకు మునిసిపాలటిలలో బీదవాడుగా ఉండేవాడు, కార్మికుడుగా ఉండే వాడు స్థలాన్ని కొని యిల్లు కట్టుకొనే అవకాశం లేదు స్థలం కొన్న బాగాలో టౌన్ ప్లానింగ్ వారు నిముష నిముషానికి అడ్డంగులు పెట్టి యినస్పెక్టర్సు రకరకాల బాధలు పెడుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారాలు తగ్గించి ఆ ప్లానింగ్‌ను సంస్కరించి బీద ప్రజలు పట్టణాలలో కాపురం చేసేటట్లుగా చేయవలసిందిగా, స్వంత యిల్లు ఏర్పరచుకొనే టట్లుగా చేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

కార్మిక శాఖకు సంబంధించినంతవరకు ఆ రూల్సు, రెగ్యులేషన్స్ నాకు తెలియదు గాని డైరెక్టుగా ప్రభుత్వానికి ఏ విధమైన కంట్రోల్ లేకుండా పోతున్నది. మా నెల్లూరు టౌన్‌కు సంబంధించి లంగర్ సిగార్ ఫ్యాక్టరీలో సమ్మె చేస్తే, సిప్పో ఫ్యాక్టరీలో స్ట్రయిక్ చేస్తే జిల్లా కలెక్టరు చెప్పిన తీర్పును కూడ ఆ పారిశ్రామిక వేత్తలు వినకుండా పోయిన సన్నివేశాలు ఉన్నాయి. కార్మిక శాఖలో ఎంతో అనుభవం వున్న వ్యక్తి, 30 సంవత్సరాలు ఈ శాఖలో పని చేసిన వెంకటస్వామిగారు, ఆయన ఆధ్వర్యంలో అయినా అవసరమైన సంస్కరణలు తీసుకువచ్చి దీని మీద కంట్రోల్ ఉండేటట్లు ఈ కార్మిక శాఖను నిర్వహించవలసిందిగా మనవి చేస్తున్నాను.

హౌసింగ్‌కు సంబంధించి రంగారావుగారు ఛాంపియన్ ఆఫ్ ది పూర్ కాని ఈ శాఖలో నిధులు లేవు. బీద ప్రజలకు ఉపయోగపడేటట్లు లేదు. ఈ శాఖ క్రింద ప్రజలను ఎటో పంపించి వేసినట్లుగా వున్నది. నూటికి 80 మంది నివసించే పల్లెలకు మాత్రం ఈ హౌసింగ్ బడ్జెట్‌లో కేటాయింపు లేదు. పల్లె ప్రజలకు ముఖ్యంగా బీద ప్రజలకు ఉపయోగపడేటట్లుగా ఈ హౌసింగ్ మినిష్టర్ ఉపయోగపడాలని ఆశిస్తూ ఈ సదవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు అర్పిస్తూ ముగిస్తున్నాను.

12.40 p.m. శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):— అధ్యక్షా, వ్యవధి తక్కువగా వుండడం వలన నేను లేబర్ డిమాండు మాత్రం తీసుకుంటాను. ఈ నోట్‌లో పారిశ్రామిక శాంతి—ఇతర రాష్ట్రాలతో పోల్చితే, మనది బాగున్నదని సెలవిచ్చారు. కాని, నాకు అర్థమయినంతవరకు, అనేక వర్గాల నుంచి, అనేక వైపుల నుంచి మనం రోజూ చూస్తున్నాం—ప్రతిరోజు కూడా కార్మికులు వీధుల్లోకి రావలసిన పరిస్థితి ఏర్పడుతున్నది సినిమాహాల్సులో పని చేసే వారు కానివ్వండి, హోటల్సులో పని చేసే వారు కానివ్వండి, ఇండస్ట్రీస్‌లో పని చేసే వారు కానివ్వండి, రోజూ వీధులలోకి వస్తూ వుండగా, మన రాష్ట్రంలో పారిశ్రామిక శాంతి బాగుగా వున్నదని చెప్పుకోవడం ఆత్మవంచన అనిపించుకుంటుందని నేను మనవిజేస్తున్నాను. మన రాష్ట్రంలోనే కాదు, దేశం మొత్తం మీద పెట్టుబడిదారి విధానానికి అనుకూలమైన ఆర్థిక విధానాన్ని అవలంబించినంత కాలం పారిశ్రామిక శాంతి నెలకొల్పడం సాధ్యం కాదనేది మనకు చరిత్ర నేర్పిన సత్యం. ఈ సందర్భంలో ఒక ఉదాహరణ తమకు తెలియజేస్తాను—ఇటీవల తీసుకొచ్చిన ఇండస్ట్రియల్ రిలేషన్స్ బిల్లు—ఇది కార్మికులకు వ్యతిరేకమైనది, ఇది చాలా అన్యాయమైన బిల్లు అని దానిని డిసప్రూవ్ చేస్తూ కేరళ, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలు తమ ఆక్షేపణ తెలియజేస్తూ ఒక తీర్మానం పాస్ చేశారు. కాని, మన రాష్ట్రంలో మాత్రం ఇంతవరకు అటువంటి తీర్మానమేమీ పెట్టలేదు. ప్రభుత్వం దీని విషయంలో స్పష్టంగా తమ ఉద్దేశమేమిటో తెలియబరచాలని నేను కోరుతున్నాను. ఈ బ్లాక్ బిల్లును విత్‌డ్రా చేయాలని ప్రజలందరూ కోరినప్పుడు ఇక్కడ వున్న ప్రభుత్వం తాము కార్మికులకు అనుకూలమైన ప్రభుత్వముగా చెప్పుకుంటున్నప్పుడు, యిటువంటి తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి ఆటంకం ఏమిటి అని నేను అడుగుతున్నాను. ప్రభుత్వం దీనిపై తన అభిప్రాయమేమిటో చెప్పాలి.

ఇంక, మినిమమ్ వేజెస్ యాక్టు వుండి, ఇది చాలా డిసప్పాయింటింగ్‌గా వుంది. ప్రతి రెండు సవత్సరాలకూ మినిమమ్ వేజెస్ ఫిక్స్ చేయవలసిన అవసరం వున్నప్పటికి, 28 షెడ్యూల్డు ఎంప్లాయ్‌మెంట్సుకు సబంధించి రేట్సు ఫిక్స్ చేశామన్నారు. అందులో ట్రాన్స్‌పోర్టు, షాప్ ఎంప్లాయిస్, హోటల్సు, సినిమా హాల్సు ఎంప్లాయీస్ మొదలయిన వారు కూడా వున్నారు. వీటిలో పని చేస్తున్న ఉద్యోగులు యాభై లక్షల మంది వున్నారు వారికి—మినిమమ్ వేజెస్-రు 90 నుండి 163 లు నెలకు యివ్వాలని ఫిక్స్ చేశామన్నారు. ఇది న్యాయమేనా? ఒకవైపున ధరలు పెరిగిపోతూ వుంటే, సబ్‌సిస్టెన్సు వేజెస్ యివ్వడానికి సిద్ధపడక పోగా రు, 90—163 ఇవ్వడం ఎంతవరకు న్యాయమని నేను అడుగుతున్నాను. పంజాబులో వారు "73 ప్రైస్ ఇండెక్సు తీసుకుని, ఆ ప్రకారం 225 రు.లు మినిమమ్ వేజ్‌గా యిస్తున్నారు. ఇక్కడ రు. 90—163. ఇదేమైనా న్యాయంగా వుందా? దీనివలన చాలా అసంతృప్తి కలుగుతుంది. రాష్ట్రవ్యాపితంగా వారు 21వ తేదీన బ్రహ్మాండమైన ధర్నా. ఊరేగింపు జరపబోతున్నారని, ఏప్రిల్‌లో సమ్మె చేయబోతున్నామని తెలియజేస్తున్నారు. మనకున్న పారిశ్రామిక శాంతి యిదేనా? కనీసం 300 రు లు అడుగుతున్నారు వారు, డి.ఎ. అడుగుతున్నారు, కాస్టు ఆఫ్ లివింగ్ ఎలవెన్స్ అడుగుతున్నారు. ప్రభుత్వం యీ రెండింటి విషయంలో అనుకూలంగా నిర్ణయం తీసుకుని, వీరికి న్యాయము చేకూర్చమని నేను కోరుతున్నాను,

ఇంక, వ్యవసాయ కూలీల విషయమున్నది. మనది వ్యవసాయిక రాష్ట్రం. 70 లక్షల మంది వ్యవసాయ కూలీలున్నారు. వారందరూ ఇటీవల పార్లమెంటు వద్ద బ్రహ్మాండమైన ప్రదర్శన చేసి తమకున్న కష్టనష్టాలను తీర్చమని కోరారు. ఆంధ్రప్రదేశంలో యీరోజున మనం యిస్తున్న కనిస వేతనం ఎంత? మూడు రూపాయలు, పంజాబులోగాని, కేరళలోగాని, వెస్టుబెంగాల్ లో గాని, గుజరాత్‌లో గాని యిచ్చిన వేతనం ఎంత? 8 రూపాయలు, వారు ఇచ్చినది 8 రు.లు మనం ఇచ్చినది 3 రు.లు. మనం సిగ్గుతో తలవంచుకోవాలి. ఎవరికోసం తాము సేవ చేస్తున్నామని చెబుతున్నారో ఆ వీకర్ సెక్షన్స్ అంటే వీరే, వీరు కూడా అందులో వారే. వారికి న్యాయమైన వేతనం ఇవ్వడం చాలా అవసరం. కేరళలో లెజిస్లేషన్ ఏనాక్ట్ చేశారు. వ్యవసాయ కార్మికుల గురించి మనం ఇంతవరకూ చెయ్యలేదు.

ఇంక, టాడీ టాపర్స్. కేరళలో వారు చట్టం చేస్తున్నారు వారి సంక్షేమం కోసం. మన ప్రభుత్వం కూడా వెంటనే అటువంటిది తీసుకురావడానికి ప్రయత్నం చాలని కోరుతున్నాను. ఇంక, యీ వేజెస్‌కు సంబంధించిగాని, ఇతరత్రాగాని, మనం చేస్తున్న వాటిని ఎన్‌ఫోర్సు చేసి మెషినరీ యీనాడు లేదు. సంవత్సరాల తరబడి చెబుతున్నా, ఏమి చేస్తున్నా వారికి సంబంధించి, ఎన్‌ఫోర్సుమెంట్సు మాత్రం ఇనెఫెక్టివ్‌గా వున్నది. ఎక్కడా అమలు జరగడం లేదు. ఇందాక కొంతమంది మిత్రులు చెప్పాలు, స్టాఫ్ చాలదని. వెహికిల్స్ లేవని—వారిచ్చిన

పథకాలు అమలుజరపడానికి. ఏ విధంగా అమలు జరపబోతున్నారని వారు అడిగారు, అందుచేత, ప్రతి జిల్లాకు ఒక అసిస్టెంట్ కమిషనర్‌ను వెయ్యాలి— తాలూకాకు ఒక ఎన్‌ఫోర్సుమెంటు ఆఫీసర్‌ను, ప్రతి ఫిర్కాలోను ఒక అసిస్టెంటు వేసి, వెహికిల్స్ యిచ్చి, ఆ విధంగా చేస్తే తప్ప ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చెయ్యలేము,

ఇంక, హమాలీస్, ముఠా కార్మికులు మొదలయిన వారికి సంబంధించి. వీరి విషయంలో '76లో యాక్టు పాస్ అయినప్పటికి, 3.77 నుండి అమలు జరుపుతామని చెప్పినప్పటికి. ఆదోని, హైదరాబాదు, సికింద్రాబాదు, విజయవాడ మొదలయిన చోట్ల అమలు జరుపుతామని అంటున్నప్పటికి, ఆచరణలో మాత్రం దానికి కావలసిన స్కీము మాత్రం తయారు కాలేదు. స్కీము లేకుండా దీనిని అమలు జరుపుతామని చెప్పడం సరి కాదు

ఇంక, వర్క్‌చార్జు, ఎన్. ఎం. ఆర్, కంటిన్‌జెన్సీ వర్కర్స్ విషయమున్నది వర్కుచార్జుడ్ ఆందోళన పడిన విషయం మీకు తెలుసు, ఒక ఎగ్రిమెంటు కూడా జరిగింది. ఎన్. ఎం. ఆర్. 40 వేల మంది వున్నారు. దాదావుగా వారు అయిదు సంవత్సరాలనుండి పని చేస్తున్నారు. పర్మనెంట్ నేచర్ ఆఫ్ జాబ్ అయినప్పటికి, వారి సర్వీసెస్ పర్మనెంట్ చేయకపోవడం చాలా అన్యాయం. వెంటనే ఒక నిర్ణయం తీసుకుని, వారిని పర్మనెంట్ చేసి, వారిసమస్యలన్నీ పరిష్కరించాలని కోరుతున్నాను.

మునిసిపల్ వర్కర్స్ నేడో రేపో సమ్మె చేయబోతున్నారు. ఎగ్రిమెంటు చేసుకున్నా జి. ఓస్. మాత్రం యివ్వకపోవడంవలన వారు ఆందోళన చేస్తున్నారు. దానిపై వారు స్ట్రయిక్ నోటీసు యిచ్చారు. ప్రభుత్వం కార్మికులకు అనుకూలమైన యాటిట్యూడ్ తీసుకోవలసిన అవసర మున్నదని మనవి జేస్తున్నాను.

ఇంక, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టుకు సవరణ తెస్తామన్నారు. ఇదివరకు, హైకోర్టు జడ్జిమెంటుకు అనుగుణంగా, గ్రాట్యుయిటీకి బదులు సర్వీసు బెనిఫిట్ ఇచ్చే విధంగా అమెండుమెంటు తీసుకువస్తామన్నారు, కాని, ఇంతవరకు తీసుకురాలేదు. ఇది న్యాయం కాదు. మనం చేస్తామన్నది వెంటనే అమలు జరిపే విధంగా వుండాలని, అందుకు ప్రయత్నించాలని నేను కోరుతున్నాను.

తరువాత, స్టేట్ లేబర్ ఎడ్వయిజరీబోర్డు వుంది. ఈ గవర్నమెంటు వచ్చిన తరువాత ఆ బోర్డును ఇంతవరకూ సమావేశపరచలేదు. చాలా ఆశ్చర్యంగా వుంది, దాని కాన్‌స్టిట్యూషన్‌లో సెంట్రల్ ట్రేడ యూనియనే ఆర్గనైజేషన్స్‌కు సరిగా ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం ఒకటి, మీట్ చెయ్యకపోవడం రెండవది ఎందుకు మీట్ చెయ్యడం లేదో, ఏ కారణంచేత ఇనెఫెక్టివ్ పెడుతున్నారో తెలియడం లేదు. దయచేసి, దీనిని వెంటనే పనిచేయించాలని, సరియైన రిప్రజెంటేషన్ ఇవ్వాలని చెబుతున్నాను, అలాగే, ఇవాల్యుయేషన్ అండ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ వుంది. అదికూడా ఒక్కసారికూడా కన్వీన్ కాలేదు. ఎందుకని కార్మికుల సహకారాన్ని తిరస్కరిస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. మినిమం వేజెస్

ఎడ్వైజరీ బోర్డు అని ఉంది. అది ఒక ఎసెంబ్లీ క్రింద ఉండి తప్ప ఎఫెక్టీవ్‌గా పని చేయడానికి అవకాశంలేని పరిస్థితి ఉంది. మినిమం వేజెస్ రివిజన్ సరిగా జరగడం లేదని చాలా ట్రాజిడీగా జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. వీటిని రెక్టిఫై చేసి సరైన పద్ధతులలో కార్మిక శాఖను కార్మిక వర్గానికి అనుకూలమైన పద్ధతిలో వ్యవహరించేటట్లు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. కమ్యూనిటీ డెవలప్‌మెంటు క్రింద ఒక మాట చెప్పి ముగిస్తాను అన్ని జిల్లాలలోను ఒకే విధంగా జరగడం లేదు. ఫుడ్-ఫర్-వర్క్ బాగానే ఉంది. ఉన్నంతలో దీనిని వినియోగించుకోవడం మంచిదని అనుకుంటున్నాను. అన్ని జిల్లాలలోను ఇది ఒకే విధంగా జరగడంలేదు. విశాఖపట్నం జిల్లాకు చాలా కొద్దికోటా వస్తున్నది. దీనిని రెక్టిఫై చేయాలని కోరుతున్నాను. అవసరమైన క్వాంటిటీ ఇంకా ఎక్కువ చేయవలసి ఉందని మనవిచేస్తున్నాను. ఇచ్చే సరుకు పురుగులుపట్టింది ఇస్తున్నారు. బాగుండడం లేదు. ఎఫ్. సి. ఐ. నుంచి వచ్చే స్టాకు సరిగా ఉండడం లేదు. దయచేసి పురుగులు పట్టే బియ్యాన్ని తీసివేసి మంచి బియ్యాన్ని సప్లయి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. నాగేశ్వర రావు:—అధ్యక్షా, పంచాయతీరాజ్ మంత్రి గారు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తూ రెండే విషయాలు చెప్పదలచుకున్నాను. మొదటిది ఫుడ్-ఫర్-వర్క్ కార్యక్రమం క్రింద భారత ప్రభుత్వం పెట్టిన స్కీము చాలా ఉత్తమంగా ఉందని అందరూ చెప్పారు. ఇతర రాష్ట్రాలలో బాగా పనిచేస్తున్నది అన్నారు. చాలా సంతోషం. హరిజనులకు గిరిజనులకు ఇతర బలహీన వర్గాలకు దీనివల్ల ఒక రకమైన ఉపాధి ఆఫ్-సీజన్‌లో క్రియేట్ చేయడానికి ఇది ఉపయోగపడుతున్నది. కాని ఈ స్కీము క్రింద భారత ప్రభుత్వం సప్లయి చేస్తున్న బియ్యం పురుగులు పట్టింది, హ్యూమన్ కన్‌సంప్షన్‌కు పనికిరానిది, మూడు నాలుగు సంవత్సరాలు నిలువ ఉన్నది కావడం వల్ల అటువంటి స్టాక్ రిలీజ్ చేయడం వల్ల చాలా అన్యాయం చేసిన వారం అవుతామని మనవిచేస్తున్నాను. హ్యూమన్ కన్‌సంప్షన్‌కు పనికి రాని బియ్యం ఉంటే దానిని కాటిల్ ఫీడ్‌గా వాడడమో లేక సముద్రములో పోయడమో మంచిది కాని కష్టపడి పని చేసిన వారికి ఎకనమికల్లీ వీకర్ సెంక్షన్స్‌కు ఇది సప్లయి చేయడం మంచిది కాదు. దీనిని ఇన్వెస్టిగేటు చేసి స్టాప్ చేయాలి. మంచి బియ్యం సప్లయి చేయాలని మా రిక్వెస్టు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు కోట్ల వరకు దీని క్రింద ఇస్తాం అంటున్నారు. ఇది చాలదు. 10—15 కోట్లయినా కావాలి దీనికై ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. 12-50 p.m.

శ్రీ కె. వి. పతి (పుంగనూరు) :—అధ్యక్షా. పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండ్లను నేను బలపరుస్తున్నాను. ఫుడ్-ఫర్-వర్క్ కార్యక్రమం క్రింద ఎక్కువ పనులు చేయించడానికి ఐదు కోట్లు కేటాయించారు. ఇది చాలదు. ఇంకా ఎక్కువ చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. పదికోట్లు ఐనా పెడితేకాని గ్రామాలలో తీసుకున్న కార్యక్రమాలు పూర్తి చేయడానికి కాదని మనవిచేస్తున్నాను. ఎఫ్‌సిఐ వారు పనికి రాని బియ్యం ఇస్తున్నారు. మొట్టమొదట గోధుమలు సప్లయి చేసినప్పుడు మంచిగా

ఉన్న గోధుమ సాంపిల్సు చూపించి పనులు చేయించాము. ఆ ప్రకారం పనులు బాగా జరిగాయి. రానురాను గోధుమలు పనికి రానివి ఇచ్చారు బియ్యం పనికి రానివి ఇచ్చారు. ఎఫ్ సిఐ వారిపై ఎలాట్ మెంటు వేసినప్పుడు ఎంత జాప్యం చేస్తున్నారో చెప్పడానికి లేదు. నా నియోజక వర్గంలో ఎక్కువ పనులు చేపట్టినాను. సగం ఐన తరువాత గోధుమలు, బియ్యం అందుబాటులో లేనందున తలపెట్టిన కార్యక్రమాలు నిలిచిపోయాయి. ఎఫ్ సిఐ వారిపై తీవ్ర మైన చర్య తీసుకునేట్లు కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి ఎక్కువ శ్రద్ధతో గోధుమలు, బియ్యం మంచివి సప్లయి చేసేటు చూడాలని కోరుతున్నాను. సమితులలో జీపు లుంటాయి. ఇవి ఎప్పుడో 1960 లో కొన్న జీపులు. వాటికి రిపేర్సు క్రింద సంవత్సరానికి 25 వేలు అవుతుంది. అయినా ఎంతవరకు ఉపయోగపడతాయనిచూస్తే ఆరుమాసాలు రిపేర్సుకు హెడ్ క్వార్టర్సుకు పోతాయి, ఆరు మాసాలు పని చేస్తాయి. వీటిని డిస్పోజ్ ఆఫ్ చేసి డీసెలు జీపులు తీసుకుంటే పెట్రోలు ధర కూడా పెగింది కనుక ఎంతో ఆదా ఉంటుంది. ఒక సంవత్సరం లోపల రిపేర్సుకు అయే ఖర్చుతో పెట్రోలుకు అదనంగా అయ్యే ఖర్చుతో, వీటికి మొత్తం అయే ఖర్చుతో, క్రొత్త జీపుకు అయే ఖర్చు సరిపోతుంది కనుక డీసెలు జీపు కొనాలని కోరుతున్నాను. అట్లాగే పంచాయతీ రాజ్ శాఖ క్రింద వ్యవసాయనికి పనికి రాని ఆయిలు ఇంజన్లు ఇంకా ఇతర సామగ్రి ఉన్నాయి. వాటిని కూడా డిస్పోజ్ ఆఫ్ చేయాలని కోరుతున్నాను. లేకపోతే అనవసరంగా స్టాగ్నెట్ చేయడం అవుతుంది. డిపిఆర్ వోలు సమాజ వికాస కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేట్లు పంచాయతీ రాజ్ శాఖ క్రింద ఉంటే బాగుంటుంది. కాని వారి సేవలు ప్రత్యేకంగా సమితులు తీసుకురావడం వీలులేకుండా ఉంది. మదనపల్లి తాలూకాలో కొండామల గ్రామం ఉంది. రెవెన్యూ డిమాండుపై చర్చలో చెప్పాను. పుంగనూరు తాలూకాకు నట్టనడుమఉంది. దీనినినా నియోజక వర్గంలో చేర్చారు. చౌడుపల్లి సమితిలో ఉన్న ఈ గ్రామానికి మదనపల్లి సమితినుంచే కాండిడేటు వచ్చి, 50-60 మైళ్లు వచ్చి ప్రచారంచేసుకని వెళ్లాలి. ఈ గ్రామాన్ని చౌడుపల్లి సమితిలో చెర్చాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శివరామకృష్ణారావు (బద్వేల్) : —అధ్యక్షా, ఈ నాడు పంచాయతీ రాజ్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్లు విషయంలో రెండు మాటలు చెప్పవలసి ఉంది. మొట్టమొదట పంచాయతీ రాజ్ వ్యవస్థమ ప్రవేశపెట్టినప్పుడు ప్రజల వద్దకు పోయి ప్రజలద్వారా గ్రామీణ ప్రాంత అభివృద్ధిని సాధ్యం చేయడానికి ఉద్దేశింపబడిందని చెప్పడం జరిగింది. 30 సంవత్సరాల తరువాత ఈ నాటి పరిస్థితి చూస్తే, మొదట ఉన్న కార్యక్రమం ఈ నాడు వెనుకబడిందేమో అనిపిస్తుంది. ప్రజల పార్టిసిపేషన్ అన్నది ఇందులో ముఖ్యమైనది. ప్రజలు నా సొత్తు నాది అని ఫీల్ కావలసిన ఆవసరం ఉంది, ప్రజలనుంచి కంట్రిబ్యూషన్ పెట్టడంలో ఉద్దేశం అదే. పబ్లిక్ కాంట్రిబ్యూషన్ లేకుండా పోవడానికి అనేక కారణాలున్నాయి. కాని ముఖ్యమైనది పంచాయతీ రాజ్ డిపార్టుమెంటులో కూడా ఇతర ఇంజనీరింగు డిపార్టుమెంటులలో మాదిరి కరప్షన్ ఎక్కువైనది.

పనులు చూశాను. కంట్రాక్టర్లను తమ పర్సెంటేజ్ కోసం ఆఫీసు చుట్టూ త్రిప్పించుకుంటూ బాధపెట్టుతూ వుండటం వల్ల పబ్లిక్ కంట్రిబ్యూషన్ దశ దాటి పోయింది. అఫిషియల్ పార్టిసిపేషన్ అధ్వాన్నంగా వుంది. వి.డి.ఓ.ల లెవల్ నుండి బి.డి.ఓ.ల లెవల్ వరకూ సరిగా పనిచేయాలి. చెడిపోయిన జీపులను తీసుకొని గ్రామాలను వెడతారు. సాయంత్రం అయిదు గంటలకల్లా తిరిగి ఇంటికి చేరుకోవాలనుకొంటారు. అందువల్ల గ్రామీణ ప్రజల అవసరాలు తెల్సుకోలేకుండా వున్నారు. అందువల్ల ప్రజలను ప్రోత్సహించి పబ్లిక్ కంట్రిబ్యూషన్ తీసుకొనే పరిస్థితి లేకుండా వుంది. పంచాయతి డిపార్టుమెంటుకు తగినన్ని ఫండ్స్ లేవు. పి.హెచ్.సి లో వారి జీతాలకు, సమితుల ఎష్టాబ్లిష్‌మెంటు ఖర్చులకు, ఉపాధ్యాయుల జీతాలకు సరిపడా డబ్బు వుంది కాని డెవలప్‌మెంటల్ వర్క్సుకు డబ్బు లేకుండా వుంది. ఇపుడు ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం క్రింద డబ్బు వస్తున్నది. ఇదివరకు వరద, కరువు వస్తే కాని ఫండ్స్ వచ్చే పరిస్థితి లేదు. పంచాయతి రాజ్ డిపార్టుమెంటుకు ఫండ్స్ రావాలంటే ఆకాశం వైపు చూడాలి కాని నార్మల్ కోర్సులో వచ్చే పరిస్థితి లేదు. ఫుడ్‌ఫర్ వర్క్ ప్రోగ్రాము బాగా వుంది. మొదటి రెండు కోటాలలో గోధుమలు మంచివి వచ్చాయి. గోదుమలు, బియ్యం, సప్లయి చేయడం మొదలు పెట్టేసరికి బియ్యమూ అధ్వాన్నంగా వున్నాయి, గోధుమలూ అధ్వాన్నంగా ఉన్నాయి, ఇంక పనులు జరగవేమోనని అనుమానం కలుగుతోంది. మంత్రిగారు కలుగచేసుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి మంచి సరకు తెప్పించాలి.

(ఉపాధ్యక్షులు అధ్యక్ష స్థానంలో వున్నారు)

డ్రింకింగ్ వాటర్‌కు గ్రామాలలో బోర్స్ వేశారు. కాని అవి పనిచేయటం లేదు. బాగుచేయటానికి మెకానిక్స్ లేరు. ప్రతి సమితికి మెకానిక్స్‌ను వేయాలి.

బైఫర్కేషన్ ఆఫ్ సమితీస్ గురించి నోట్‌లో చెప్పారు. ఒక సమితి మాత్రమే బైఫర్కేట్ చేశారు. నా సమితిలో 48 వేల జనాభా వుంది. పోరుమామిళ్ళ, బద్వేల్ సమితులుగా బైఫర్కేట్ చేయవల్సి వుంది. పంచాయతీ ఉద్యోగులకు ప్రమోషన్ కల్పించే అవకాశం గురించి నోట్‌లో చెప్పారు కాని ఏ రకంగా కల్పిస్తారో చెప్పలేదు. త్వరలో కానుక ఇవ్వబోతుమన్నాని చెప్పారు. ఏ మునిసిపాలిటీలో అయినా 8 కిలోమీటర్ల దూరంలో వుంటే ఆ ఉద్యోగులకు హౌస్ రెంట్ ఎలవెన్సు ఇవ్వాలని జీ.ఓ. వుంది. దానిని పంచాయతి రాజ్ డిపార్టుమెంటులోని ఉద్యోగులకు వర్తింపచేయటంలేదు. ఆ విషయం వారు రిప్రజెంటు చేసుకొన్నా పట్టించుకోవటం లేదు. వారికి కూడా హెచ్. ఆర్. ఏ. ఇవ్వాలని కోరుతున్నాను. సమితుల నుండి రోడ్లను జిల్లాపరిషత్తు తీసుకొన్నది. బస్‌లింక్ గల రోడ్లకు టాప్ ప్రియారిటి ఇచ్చి తీసుకోవాలి. నా ఏరియాలో బద్వేల్‌లో రెండు ఖండసారి ఫ్యాక్టరీలు వున్నాయి. అక్కళ్ళపల్లి, బద్వేల్‌లలో వున్నాయి. షుగర్ కేన్ డెవలప్‌మెంట్ క్రింద అక్కడ ఒక్క పైసా కూడా ఖర్చుపెట్టలేదు. 1-00 p.m.

షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించివున్న రూల్స్‌ను మార్చి అయినా అక్కడ అభివృద్ధి పనులు తీసుకోవాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ నారాయణ మూర్తి :—అధ్యక్షా, మునిసిపాలిటీలకు స్పెషల్ ఆఫీసర్లు వున్నారు. పంచాయతీ రాజ్‌లో సలహాసంఘాలు ఏర్పాటు చేశారు. కాని మునిసిపాలిటీలో ఏర్పాటు చేయలేదు. అక్కడ శాసనసభ్యుల సలహాలను తీసు కొంటున్నారు కాని మునిసిపాలిటిలో జరుగున్న అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు పాల్గొనడానికి అవకాశం లేకుండా పోతున్నది. కనుక మునిసిపాలిటీ లలో కూడా సలహాసంఘాలు వేసి శాసనసభ్యులకు అవకాశం కలుగచేయాలని కోరుతున్నాను. మునిసిపాలిటీలలో ఫుడ్ ఫర్ వర్క్స్ స్కీము అమలులో లేదు. మునిసిపాలిటీలలో కూడా ఆ స్కీమును అమలు చేయాలని కోరుతున్నాను. సామర్లకోటలో వాటర్ సప్లయి స్కీముకు సంబంధించి జనవరి నెలలో నాగార్జున ఫర్టిలైజర్‌కు సంబంధించిన సమ్మర్ స్టోరేజ్ టాంక్ పని ప్రారంభించారు. సామర్లకోటకు వాటర్ సప్లయికి సంబంధించిన స్కీమును సి.ఐ. గారు గవర్న మెంటు శాంక్షన్‌కు పంపారు. అది ఎడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ కొరకు గవర్న మెంటు వద్దవుంది. ఆ చెరువు పని పూర్తి అయ్యేలోపు అది కూడా శాంక్షన్ చేసి పైప్‌లైన్ వేసే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరుతున్నాను. షుగర్ కేన్ సెస్‌లో మున్సిపాలిటీలకు 10 పర్సంటు ఇస్తామని అన్నారు. అవి 21 మున్సి పాలిటీలకు ఎలాట్ చేస్తామన్నారు. కాని దానిలో అక్రమాలు, అవకతవకలు వున్నాయి. ఈ సంవత్సరం ఎలాట్‌మెంటు చూస్తే ఫ్యాక్టరీలు లేని మునిసి పాలిటీలకు ఎక్కువగా ఫ్యాక్టరీలు వున్న మునిసిపాలిటీలకు ఎక్కువ ఎలాటు మెంటు ఇవ్వాలని కోరుతున్నాను. ఇక, లేబర్‌కు సంబంధించి కనీస వేతనాలు లోపంగా వున్నాయి. వున్న విధానం కూడా సక్రమంగా అమలు చేయటంలేదు. కనీస వేతనాలను అమలు జరిపే కార్యక్రమాన్ని ఫ్యాక్టరి ఇన్స్‌పెక్టర్లకు అప్పగించారు. వారు సరిగా చూడటం లేదు మస్తర్ వేసే దానిలో లోపం వుంటున్నది. రోలింగ్ వర్కర్స్‌కు, గ్రాఫైట్ పైప్స్‌లోని పీస్ రేట్ వర్కర్స్‌కు కనీస వేతనాలను అమలు చేయటం లేదు. పీస్ రేట్ వర్కర్స్‌ను కంట్రాక్టు లేబర్‌గా చూస్తున్నారు. వారికి కనీస వేతనాలు ఇవ్వాలని, ఇన్ని గంటల పని, ఇన్ని సెలవులని చెప్పి అమలు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఈశ్వరరెడ్డి : —అధ్యక్షా, సమయం కొద్దిగా వుంది కనుక లేబర్
1-10 p.m. డిపార్టుమెంటుకు సంబంధించి ముఖ్యమైన ఒకటి రెండు విషయాలు మాత్రం చెబుతాను. లేబర్‌కు సంబంధించి ఇంటర్ యూనియన్ రైవల్రీస్ ఎక్కువగా వున్నాయి. ఏ ట్రేడ్ యూనియన్‌కు ఎక్కువగా సంఖ్యా బలం వున్నదో నిర్ణయించటానికి చెకప్ సిస్టం పెట్టి చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ఆఫీసర్లు పక్షపాతం చూపుతున్నారు. కనుక ట్రేడ్ యూనియన్ మెంబర్‌షిప్ ప్రాతిపదికగా చెకఫ్ సిస్టంను ఫాలో అయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. వర్కర్స్ పార్టిసిపేషన్ ఇన్ మేనేజిమెంట్

ఎఫైర్స్ అవసరమని భావిస్తున్నాను. చెమటోడ్చి పనిచేసే కార్మికులకు తాము పని చేసే ఫ్యాక్టరీలలో తప్పకుండా ప్రాతినిధ్యం వుండాలి ఇండస్ట్రియల్ రిలేషన్స్ బిల్లులోని లోపాలు తొలగిస్తూ సమగ్రమైన బిల్లు తీసుకురావాలని కోరుతున్నాను. లేబర్ కు సంబంధించి ఇండ్ల సమస్య ఎక్కువగా వుంది తిరుపతి కాటన్ మిల్స్ లో వేయి మంది కార్మికులు వున్నారు. ప్రభుత్వం సబ్సిడి ఇచ్చి గృహ నిర్మాణ కార్యక్రమానికి సహాయపడాలని కోరుతున్నాను. ఇన్ ఫ్రాస్ట్రక్చర్ వారు కొన్ని ఇండ్లను తిరుపతిలో కడుతున్నారు. 3 సంవత్సరాల నుండి కడుతున్నారు కాని కార్మికులకు ఇచ్చినట్లు కనపడటం లేదు. కార్మికుల నుండి ఆంచె వారీ డబ్బు తీసికోనే పద్ధతి పై కూడా చేస్తున్నట్లుగా చేసి కార్మికులకు ఇండ్లు ఇవ్వాలి అని కోరుతున్నాను. వర్క్ చార్జిడ్ ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు దర్యాప్తు చేయించి అన్ని శాఖల మంత్రులను పిలచి తుది నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. తిరుపతిలో సదరన్ హౌసింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అని ఒక బోగస్ సంస్థ వెలిసింది. గిరిపురంలో రిజిష్టరు చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా బ్రాంచీలు పెట్టాలనే ఉద్దేశంతో నెల్లూరులో ఒక బ్రాంచి పెట్టారు. డైరెక్టర్స్ 14 లక్షలు వసూలు చేశారు. ఇప్పుడది నామరూపాలు లేకుండా పోయింది ఫారిన్ ఏజన్సీల నుండి డబ్బు తీసికొని ఎల్. ఐ. జి. ఇండ్లు కట్టిస్తామని పెద్ద పెద్ద వారి నుండి డబ్బు వసూలు చేసి మాయమయ్యారు. ఒకరిద్దరు డైరెక్టర్స్ చనిపోయారు. దాని గురించి దర్యాప్తు జరిపించాలి. హౌసింగ్ బోర్డు ఇళ్ల గురించి ఒక విషయం మనవి చేస్తాను. మొఖరంజాహీ రోడ్డులో కట్టిన ఇండ్లు మంత్రులకు ఇచ్చారు. వారు అద్దెకు ఇచ్చుకొన్నారు. భాట్టం శ్రీరామమూర్తిగారు అప్పుడు ఇల్లు వద్దన్నారు యింకా ఇద్దరు ముగ్గురు అప్పుడు ఇల్లువద్దన్నారు. కాని ప్రతి ఒక్కరూ ఇల్లు తీసికొన్నారు దాని గురించి నేను ప్రశ్న వేశాను. కాని ప్రశ్న వచ్చిన రోజు సెలవు వచ్చింది, దానిలో వున్న కుంభకోణం గురించి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ కె. వి. కృష్ణారెడ్డి :— అధ్యక్షా, మంత్రులు ప్రవేశపెట్టిన నాలుగు డిమాండులు పేద వర్గాల ఆర్థిక పరిస్థితిని మెరగు పర్చేవి. ఈనాడు గ్రామ ప్రాంతాల పరిస్థితిని చూస్తే స్వార్థపర రాజకీయాలకు గ్రామ ప్రజలను ఉపయోగించుకోవటం తప్ప స్నేహసోదర భావంతో వుండటంలేదు. తద్వారా మనం ఏ వైపుకు వెడుతున్నామో సభ్యులందరూ ఆలోచించవలసిన సమయం ఆసన్నమైనదని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. ఈనాడు మన రైతాంగం పరిస్థితి ఎలా వున్నదీ, మన ఎగ్రికల్చరల్ పర్ కాపిటా ఇన్‌కం ఎంత వున్నదో చూస్తే మనం ఎంత వెనుకబడివున్నామో తెలుస్తుంది. మహారాష్ట్రలో 445 రూపాయలు ఎగ్రికల్చరల్ పర్ కాపిటా ఇన్‌కం వుంటే హరియానాలో 432 రూపాయలు, బీహారులో 420 రూపాయలు, గుజరాత్‌లో 390 రూపాయలు తమిళనాడులో 378 రూపాలు వుంటే ఆంధ్రప్రదేశ్‌లో 310 రూపాయలు

మాత్రమే వుంది. రైతు వెన్నెముక, రైతు లేనిదే రాజ్యం లేదని చెప్పుకొనే మన దేశంలో రైతు ఆర్థిక పరిస్థితి ఎలా వున్నదో సమనించాలి. 60, 70 ఎకరాలు, వున్నవాడే రైతు అన్న ధోరణి పోవాలి. పగలనక, రాత్రనక, ఎండనక వాననక భూమిమీద శ్రమించే వాడు రైతు అని చెప్పక తప్పదు. అలాంటి రైతు పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికలలో చేసిన వాగ్దానాలను గుర్తు వుంచుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రభుత్వం అన్నం పెట్టేవాడికే కన్నం పెడుతున్నదని చెప్పక తప్పదు సన్నకారు రైతులను, హరిజనులను, గిరిజనులను, వెనుకబడిన వారిని అందలం ఎక్కిస్తామని మీ సహృదయతో మీ ఆశీస్సులతో మీ బలంతో మేము ప్రభుత్వానికి వచ్చాము, మీ మేలు చేస్తాము అని చెప్పుతున్న ప్రభుత్వం వారికి ఏమి చేస్తున్నదని అడుగుతున్నాను ఈ సంవత్సరం వారికి ఎన్ని ఇండ్లు కట్టారని అడుగుతున్నాను. కాబట్టి యిప్పటికైనా ఎక్కువ మాటలు చెప్పే బదులు చక్కటి నిర్మాణాత్మకమైనటువంటి కార్యక్రమాన్ని తీసుకొని సమాజములో వున్న అన్ని వర్గాలవారి అనుభవం కలిగినటువంటి పెద్దల సహకారము తీసుకొని ప్రతిపక్షాలవారి ఆలోచనలను, అనుభవాలను తీసికొని రానున్న రోజులలో ప్రజలకు ఎలక్షన్సులో చేసిన వాగ్దానాలను నెరవేర్చాలి. లేకపోతే మీరు అక్కర గడుపుకొని తక్కెడ పొయ్యిలో వేసినసామెతగా అవుతుందని చెప్పక తప్పదు.

హౌసింగు స్కీమ్సు విషయం. ఇల్లు కాలిపోయినప్పుడు సైక్లోనులో కొట్టుకుపోయినప్పుడు పేదవాడు గుర్తుకు వస్తాడు. రాష్ట్రములో మొట్టమొదటి సారిగా 1971 లో సైక్లోను వచ్చినప్పుడు విజయభాస్కరరెడ్డిగారు ఫైనాన్స్ మినిష్టరుగా వున్నప్పుడు కృష్ణా గుంటూరు జిల్లాలో సైక్లోనులో కొట్టుకుపోయిన హరిజనగిరిజన బలహీనవర్గాలవారి ఇండ్లుకట్టాలని ఆనాడు ఉన్న రాష్ట్రప్రభుత్వము ఎల్. ఐ. సి. ని సంప్రదించి 20 కోట్లతో యిండ్ల కార్యక్రమాన్ని ప్రప్రథమంగా తీసుకుంటే సక్రమంగా జరగలేదు. అయినప్పటికి ఆ తరువాత వచ్చిన వెంగళరావు గారి ప్రభుత్వము ఎంతో దూరదృష్టితో మానవతా దృక్పథముతో ఎల్.ఐ.సి.కి యివ్వవలసిన బాకీలను నిలుపుదల చేసి ప్రభుత్వము ఆ బాధ్యత తీసుకుంటే, యీ ప్రభుత్వము హరిజన గిరిజన బలహీనవర్గాలవారి ఆశీస్సులతో అధికారములోకి వచ్చి సంవత్సరము అయినా కనీసం ఒక యిల్లు కట్టకుండా రానున్న రోజులలో 50 వేల యిండ్లు పట్టణాలలో, 50 వేల యిండ్లు గ్రామాలలో కడుతామని చెబుతున్నారు. ఆ మాటల వల్ల నష్టపోయేది హరిజన గిరిజనులు కాదా ఆలోచించాలని కోరుతున్నాను. ఏదైనా హరిజన గిరిజన బలహీనవర్గాలు అనే మాటలు కొద్ది రోజులు ప్రక్కన పెట్టి కనీసం సమాజములో పేదవాడు ఏ కులస్థుడు అయినా—కుల ప్రాతిపదిక లేకుండా ప్రాంతీయతత్వం లేకుండా-వుండేందుకు యిల్లు కట్టించాలని ఒక నిర్దుష్టమైన కార్యక్రమము తీసుకొని సోషలిస్టిక్ పేటర్న్ ఆఫ్ సొసైటిని ఏర్పాటు చేసుకున్నప్పుడే రానున్న రోజులలో భావి పౌరులు అయిన యువకులు నమ్ముతారేమో గాని లేకపోతే ఏ ప్రభుత్వము వున్నా యీ రాష్ట్రములో యువకులు మనలను నమ్మరు, ఏదో ఒక ఎజిటేషను

రాక తప్పదని మనవి చేస్తున్నాను ఈ రోజు కాలేజీల నుండి బయటకు వస్తున్న అనేక మంది యువకులు పంచాయతీరాజ్ శాఖలో, జిల్లా పరిషత్తులో, తహసిల్ ఆఫీసులో గుమాస్తా వుద్యోగాలు దొరికితే చాలు అనే నిస్పృహాయ స్థితిలోకి దిగజారిపోతున్నారు. అది యీ దేశానికి రాష్ట్రానికి గొడ్డలిపెట్టు. అందుకని ఒక నిర్దుష్టమైన కార్యక్రమం తీసుకోవాలి ఈ రోజు దేశం మొత్తం మీద పెంకుటిల్లుగాని భవనాలు గాని ఒక అడుగు ఎత్తున వున్న చిన్న గడ్డితో వేసుకున్న యిల్లుగాని లెక్కలోకి తీసుకుంటే 8 కోట్ల 25 లక్షల యిండ్లు వున్నాయి. ఇంటికి నలుగురిని వేసుకున్నా 35 కోట్ల మంది యిండ్లలో నివసిస్తున్నారు. యింకా 25, 28 కోట్ల మంది కనీసం వుండడానికి యిల్లు లేక రోడ్లమీదనో లేక మంచి భావాలు కలిగినవారు తలదాచుకోడానికి సహకరిస్తే అక్కడ వుండడం జరుగుతోంది. ఇకముందు యీ రాష్ట్రములో అసల యిండ్లు కడుతుతామనే మాట చెప్పకుండా చక్కటి కార్యక్రమం—గ్రామాలలో ఎంత మంది వున్నారు హరిజన గిరిజనులు ఎంతమంది వున్నారు, అనేది చూచి యిల్లు లేని పేదవారిని క్రైటీరియాగా తీసుకొని — తీసుకుంటే బాగుంటుంది.

ఇక పంచాయతీరాజ్ గురించి చెప్పకతప్పదు. మహాత్మా గాంధీలాంటి మహానాయకులు యీ దేశములో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు, వారిని వారు పరిపాలించుకోవాలని, వారు వారి కార్యక్రమాలలో ఎక్కువ పాలు పంచుకోవాలని ముందుకు సాగిపోవాలనే వుద్దేశముతో చెప్పినదానిదృష్ట్యా 1952 లో ప్రప్రథమంగా మన రాష్ట్రములో పంచాయతీరాజ్ శాఖను ఏర్పాటు చేసుకుంటే ఇప్పటికి జరిగిన కార్యక్రమం ఏమంటే టు ప్రొడ్యూస్ పోలిటీషియన్స్ అయిపోయింది. ప్రోగ్రెస్ కన్పించడం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే This Panchyat Raj system has converted the innocent farmers in to petty politcians. కనీసం దూరము ఆలోచించి తక్కువ స్థాయి రాజకీయ విధానాలను ప్రక్కకు పెట్టి కార్యక్రమాలు చేయాలి. ఈ ప్రభుత్వము అధికారములోకి వచ్చిన నుండి ముఖ్యమంత్రిగారు మంత్రులు అందరు చెబుతున్నారు. ఈ రాష్ట్రములో రాజకీయాలకు సంబంధం లేకుండా గ్రామీణ ప్రాంతాలలో వున్న పంచాయతిరాజ్ సిస్టం వుంటుందని కుల మత ప్రాంత బేధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజల సహకారం ఆశీస్సులు తీసుకొని కార్యక్రమం తీసుకుంటామని చెబుతూ కౌన్సిలర్స్‌ను వేసిన కార్యక్రమం ఏమిటో గుర్తుకు తెచ్చుకోండి. అది రాజకీయం కాదా ? ఏదైనా గ్రామములో పది మంది ఆశీస్సులను పొందిన సర్పంచుకు విలువ యిచ్చి పదిమంది ప్రజల సహకారం తీసుకొని వేస్తే జరుగుతుంది. అతనిని తగ్గించి మధ్యలో కౌన్సిలర్‌ను పెట్టి చేసింది రాజకీయం కాదా ? 1-20 p. m.

ఇక అర్బన్ డెవలప్‌మెంటు అన్నది చాలా తీవ్రమైన సమస్య. అది అంటురోగముగా తయారు అయిపోయింది గ్రామాలలో సక్రమంగా కనీస వసతులు పేదవారికి కల్పించలేకపోతున్నాం. They are all coming to Towns.

ఏమైనా చెప్పాలంటే all these rural poor are become urban slums ఇంతకన్నా 30 సంవత్సరాలలో జరిగిన కార్యక్రమం మరొకటి లేదని చెప్పక తప్పదు. అర్బన్ డెవలప్‌మెంటుకొరకు ఎన్నో కోట్లు ఖర్చు పెడుతున్నారు, ఏమి కార్యక్రమం చేస్తున్నారు ? అర్బన్ డెవలప్‌మెంటు చేయాలంటే కాస్ట్‌లెస్ హౌసింగు కాలనీస్ కట్టాలి. అన్ని కులాలవారు వుండేదానికి ఏర్పాటు చేయాలి. మాలపల్లి, హరిజనవాడ, ఎరుకులవాడ అని సెపరేటు డివైడ్ చేస్తే, కులప్రాతిపదిక మీద ముందుకు పోవడానికి ప్రయత్నం చేస్తే ఎన్ని సంవత్సరాలు కార్యక్రమాలు తీసుకున్నప్పటికి యీ సమాజములో మార్పు రాదు. ఈ రాష్ట్రప్రజలకు న్యాయం జరుగదు. కమ్మ గాని రెడ్డి గాని పెద్ద కుటుంబుడు అంటే వారి ప్రక్కన హరిజన గిరిజన బలహీనవర్గాలవారిని కలుపుకొని ఒక కాలనీగా తయారు చేస్తే బాగుంటుంది గ్రామాల్లో చేయకపోయినా అర్బన్ డెవలప్‌మెంటు లాంటి కార్యక్రమాలు తీసుకున్నప్పుడు అవి చేస్తే కాస్ట్‌లెస్ సొసైటీ రావడానికి వీలుంటుంది. ఆ విధమైన కార్యక్రమం తీసుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. జగన్నాథం (వరదన్నపేట) :—అధ్యక్షా, పంచాతీరాజ్, గృహనిర్మాణ, కార్మిక శాఖలకు సంబంధించిన పద్దుల గురించి రెండు విషయాలు చెప్పాలి. వరంగల్‌లో 5 వేలమంది పనిచేసే అజంజాహి మిల్స్‌ను యిదివరకు వున్న మేనేజ్‌మెంటు సక్రమంగా నిర్వహించలేదన్న కారణంచేత యిప్పుడు నేషనల్ టెక్స్‌టయిల్ కార్పొరేషనువారు నిర్వహిస్తున్నారు. ఈ రోజు అక్కడ సమ్మె చేస్తున్నారు. ఒకటవ తేదీనుండి నిరవధిక సమ్మె చేయడానికి పోతున్నారు దానికి ముఖ్య కారణాలు. కార్మికులు కొంత ప్రావిడెంటు ఫండు చెల్లిస్తారు, యింతకుముందు దానికి రెట్టింపు మిల్లు యజమానులు చెల్లించేది. అంతకుపూర్వం 5 వేల కిస్తులు కార్మికులు చెల్లించిదానికి సుమారు 8, 9 లక్షలు అందులోనుంచి సగము మిల్లు యజమానులు ఖర్చుపెట్టకొనడమే గాకుండా తాము కట్టవలసిన వాటా కట్టకుండా వున్నారు. అప్పటి మేనేజిమెంటు కార్మికుల శ్రమను దోచుకుంటే యిప్పటి మేనేజ్‌మెంటు వచ్చి మిషనరీ విధానను క్షీణ దశకు తీసుకుపోతున్నది ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడానికి ముందుకు రాకపోవడం విచారకరము. అందుకని మంత్రిగారు వెంటనే అజంజాహి మిల్స్ కార్యక్రమాలను పరిశీలనచేసి తక్షణమే కార్మికులకు న్యాయం జరిగే విధంగా చేయాలని కోరుతున్నాను.

పంచాయతీరాజ్ వ్యవస్థలో కేంద్రం నిర్దేశించిన ఫుడ్ ఫర్ వర్కు కార్యక్రమం మంత్రిగారి శ్రద్ధవల్ల సక్రమంగా జరుగుతున్నది. అయినా కొన్ని జిల్లాలలో పెచ్చుకగులు ఆహారం కేటాయించినా వాడుకునే దశ వచ్చేసరికి యింజనీరింగు డిపార్టుమెంటులో పూర్తిగా విఫలం వుంది. పూర్వం ప్రతి సమితిలో వున్న ఒకరిద్దరు సూపర్వయిజర్సుతో యీ పనులు చేయాలంటే శక్తి సరిపోవడం లేదు. కేంద్రం యిచ్చినా యివ్వకపోయినా పనికి ఆహారం అనే కార్యక్రమమును రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకుపోయి దానికి తగ్గట్టుగా

యింజనీరింగు డిపార్టుమెంటును చేయాలని మినవి చేస్తున్నాను గృహనిర్మాణ శాఖ, పురపాలక శాఖ గురించి రెండు విషయాలు చెబుతాను. పట్టణ ప్రాంతాలలో, చిన్న జనాభా నివశించే ప్రాంతాలలో లే అవుట్ శాంక్షను కావాలనే నిబంధం ఒకటి ఉంది. వారు గజానికి 1-50 పైలు బెటర్ మెంటు ఛార్జెస్ క్రింద కట్టాలంటే కష్టం అవుతుంది. అందుచేత ఆ నిబంధనను తొలగించాలి. వరంగల్ లో పత్రికా రచయితలకు 8 సంవత్సరముల క్రితం ప్రభుత్వం 3 ఎకరాల భూమి ఇచ్చింది ఇప్పుడు పురపాలక సంఘంవారు దానికి బెటర్ మెంట్ ఛార్జెస్ కడితేనేకాని లే అవుట్ ఎప్రూవ్ చేయమని అంటున్నారు. దానికి 18 వేల రూపాయలు కట్టవలసి వస్తుంది. ఆ పత్రికా రచయితల దగ్గర డబ్బులు ఎక్కడ ఉంటాయి. ఈ సందర్భంలో 2, 3 ప్లాటు కుదువ పెడతామని అన్నారు. అసలు ఆ ప్రొపోజలు కూడా ఉంది అది పెండింగులో పెట్టారు కాబట్టి ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. నరసింహారెడ్డి (భువనగిరి) :—అధ్యక్షా, ఈనాడు పంచాయతీ 1-30 p. m. రాజ్ శాఖామాత్యులు, మునిసిపల్ శాఖామాత్యులు, లేబరు శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తూ నేను ముఖ్యంగా పంచాయతీరాజ్ డిమాండుమీద కొన్ని విషయాలు మాట్లాడతాను. 1964 వ సంవత్సరంనుంచి ఈ పంచాయతీరాజ్ వ్యవస్థలో ఒక నిర్లిప్తత ఏర్పడింది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాలలో పునరుజ్జీవనం కల్పించిన సంగతి మీకు తెలుసు. తెలంగాణా ప్రాంతంలోని గ్రామాలలో వీధి దీపాలు వెలగని పరిస్థితులలో శ్రీ బాగారెడ్డిగారు శ్రద్ధ తీసుకొని వీధి దీపాలకు వేసే సర్ చార్జిని రద్దుచేశారు. ఈ విధంగా వారు ప్రత్యేకశ్రద్ధ తీసుకొనడంవల్ల ఈనాడు ప్రతి గ్రామంలోను వీధిలైట్లు వెలుగుతున్నాయి. అదేవిధంగా మంచినీటి బావులకు చిన్న చిన్న రిపేర్సువల్ల ఎలక్ట్రిసిటీ కనెక్షన్సు లేకపోతే ప్రత్యేక శ్రద్ధ వహించి చేయించారు. ఇదివరకున్నటువంటి ప్రభుత్వాలు పంచాయతీరాజ్ వ్యవస్థ ఎడల చిన్నచూపుతో ఉండేవారు. పంచాయతీరాజ్ వ్యవస్థ తమకు పోటీ వ్యవస్థగా వస్తుందనే ఉద్దేశంతో పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రజా ప్రతినిధులకు స్థానంలేకుండా చేసిన పరిస్థితిలో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అందులో ప్రజా ప్రతినిధులకు స్థానం కల్పించడమే కాకుండా వారి సలహాపైననే వాటిని నడిపించే వ్యవస్థను ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అది అందరూ ఒప్పుకుంటున్నారు. ఇదివరకు పంచాయతీలలో కాని సమితులలో కాని డబ్బు లేకుండా ఉండేది. స్కూలు భవనాల రిపేర్సు చేయించాలంటే డబ్బు లేకుండా ఉండేది. అంతకుముందు 1977 వ సంవత్సరంనుంచి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఆహార పథకాలు ఇరిగేషను డిపార్టుమెంటులో ఉంటే దానిని బయటకు తీసుకొనివచ్చి గ్రామ గ్రామాన రోడ్లు, డ్రెయినేజి మొదలగు పనులన్నీ చేబట్టడానికి బాగారెడ్డిగారు శ్రద్ధ తీసుకొన్నారు. ఈనాడు ప్రజల అవసరాలను తీర్చడానికి శాసనసభ్యులందరూ గౌరవంగా తిరిగే పరిస్థితి కల్పించారు. ఈ సందర్భంలో వారిని నేను అభినందిస్తున్నాను. ఫుడ్ ఫర్ వర్కు క్రింద ఇచ్చే గోధుమలు బాగానే

ఉంటున్నాయి కాని బియ్యంమాత్రం పుట్టలుకట్టి తినడానికి పని వచ్చేట్లు ఉండడం లేదు. కాబట్టి మంచి స్లాకు వచ్చేట్లు ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. బడ్జెటు ప్రోవిజనులో దీనిని ఈ సంవత్సరానికి ఒక కోటి రుపాయలు వచ్చే సంవత్సరానికి 5 కోట్లు పెట్టారు. దానిని ఇంకా పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు కంట్రిబ్యూషను క్రింద 20% ఇస్తున్నారు. 30% బడ్జెటు ప్రోవిజను పెడితే ఎక్కువ పనులు జరుగుతాయి. మునిసిపాలిటీకి సంబంధించిన ఒక విషయం మనవిచేస్తాను. ఈనాడు భువనగిరి మునిసిపాలిటియా, గ్రామ పంచాయతియా అనే పరిస్థితిలో మేము అంతా ఉన్నాము. కొంత మంది స్టేకు వెళ్ళారు. మునిసిపాలిటి అయిందని కలెక్టరు గారు చెప్పారు. తరువాత మునిసిపాలిటి కాలేదని అంటున్నారు అవి మునిసిపాలిటీ అయినా గ్రామ పంచాయతీ అయినా మాకేమి అభ్యంతరం లేదు. అక్కడ చాలామంది బీద ప్రజలు ఉన్నారు. అక్కడ పారిశ్రామికంగా ఏమి అభివృద్ధి కాలేదు. కొంచెము వ్యవసాయికంగా అభివృద్ధి చెందినది. అటువంటి చోట ఫుడ్ ఫర్ వర్కును కొంచెము ఎక్స్టెండు చేయాలని కోరుతున్నాను. లేబరు అండ్ ఎంప్లాయిమెంట్ గురించి ఒక విషయం చెబుతాను ఈ నాడు ఐ.టి.ఐ లు ఉన్నాయి. భువనగిరిలో నెలకు 1400 రూపాయలు కిరాయి ఇచ్చి ఐ. టి ఐ. జరుపుతున్నారు. మన మంత్రిగారికి ఎన్నో విజ్ఞప్తులు చేసాను. మేము స్థలం సేకరించి ఇచ్చాము. అందులో కొత్త భవనాలు నిర్మించాలని చెప్పాము. దానికి ఫండ్సు ఇచ్చుటకు ప్రయత్నం చేస్తామని అన్నారు. ఐ టి.ఐ స్టూడెంట్సుకు హాస్టల్సు శాంక్షను అయి ఉన్నాయి. దానికోసం 1 1/2 సంవత్సరాల నుంచీ ఇల్లు వెదుకుతూ ఉంటే కిరాయికి దొరకడంలేదు. అక్కడ హాస్టలు నడపడంలేదు. దీనివల్ల ఎంతో మంది యిబ్బంది పడుతున్నారు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చాను వారికి ఇంతవరకు డైరెక్షన్సు ఇవ్వడం లేదు. ఇటువంటి విషయాలన్నీ వారి దృష్టికి తీసుకొని వచ్చాను. మేము స్థలము సేకరించి ఇస్తాము. అక్కడ ఐ.టి.ఐ ఇనిస్టిట్యూషన్ భవనాలు, హాస్టలు బిల్డింగ్సు కట్టించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. మచ్చేందర్రావు (సికింద్రాబాద్ కంటోన్ మెంట్):—అధ్యక్షా. ఈనాడు ప్రవేశపెట్టిన నాలుగు డిమాండ్సు సందర్భంలో కొన్ని సూచనలు చేస్తాను.

Mr. Speaker:—Sir, Rural Housing Corporation has been constituted by the State Govrnment and the Central Government has given Rs. 1,00,00,000 through G.A.C. How is our State Government going to allot funds to the various districts of Andhra Pradesh? This amount has been allotted to the weaker sections of the people in the twin cities. But in all the districts, you have to implement it. How are you going to allot this amount to the poor? This should not be given only through the Collector but you should consult the concerned M.L.As and the local leaders also. You should take up housing construction first. The

Housing Board while allotting houses in the twin cities should earth mark some houses to the Scheduled Castes, Scheduled Tribes and Back Ward Classes people who have applied for.

Labour:—Workers should also be inducted in to the Management Committees of the Industries The workers should be provided with Houses as provided in Sanatnagar, Musheerabad etc. and they should also be provided medical facilities. Our Opposition Leader Sri P. Sundarayya has already pointed out that the Minimum Wages Act should strictly be implemented. Yesterday, there was a big demonstation by the Nacharam Industrial Workers and Minister concerned did not meet the workers delegation but somehow, they met the Hon'ble Speaker and submitted a memorandum. They requested for the strick implementation of the Minimum Wages Act I request the Minister for Labour to take special interest and see that the Podar Industries is opened and the workers should resume their work.

Municipal Administration:—Lot of funds were alloted for the laying of roads in the twin cities. The Roads are not properly maintained. An amount of Rs.90 lakhs has been alloted for laying the roads but an amount of Rs.7,50,000/- has only been utilised In the same way an amount of Rs. 62 lakhs has been allocated for the development of the old city but an amount of Rs.50,000/- only has been spent so far.

Drainage:—For this purpose, an amount of Rs.38 lakhs has been alloted and an amount of Rs. 13 lakhs has been spent so far. Most of the people in Malakpet and Sripuram areas have paid money to the Municipal Corporation for laying the roads. But till now, the road work has not been taken up by the Munictpal Corporation and the maintenance of the road is very bad.

Allotment of constructed houses:—Housing Complexes and Marketing complexes are coming up in the twin cities. Our Deputy Leader Sri S.Jaipal Reddy has pointedout about Salarjung Bridge on the Moosi River. I will inform you one thing here. For the construction of Putlibowli Market Complex, tenders have been called for. It was given to a tenderer who has withdrawn his E.M.D also. The work is for Rs.75 lakhs. There might be some underhand dealings which the Minister has to enlighten us because how can a work of Rs.75 lakhs be alloted to a person who has even withdrawn his E.M.D. Though actually there is an Expert Committee consisting of Chief Engineers, all these illegal things have taken place.

HUDA:—Sufficient funds were not alloted to the Urban Development Authority.Special consideration has been given only to the old city

For example, it was decided to purchase the place of Haveli Manjili Begum at Rs.40/- per Sq. Yd. But the land was again purchased for Rs.80 per Sq.Yd. I do not know whether the Members of the Committee are involved in this underhand dealing. This is my charge to the Members of the H. U. D. A. Sub-Committe. All the palaces of the old city were purchase by the H.U.D.A. and they are not being paid proper attention now Secunderabad Contonment is one of the worst affected area. The people who served in the British Army were also ignored. There is some Government land in the Contonment Area. They are not taking proper care to develop that area. We should also give consideration to all the area for development.

1-40 p.m. Central Government has asked our Goverment to send proposals for Circular Railway but our State Government has not so for submitted proposals to the Centre. This is to connect Nampally Railway with Sanatnagar R.S. Kachiguda R.S etc. Proper pursuation from State Government is not there. We should also take up with the Central Government the cases of 'over bridges' and 'fly-over bridge' near Lakdikapool connecting the Accountant-General Office, Dwaraka Hotel Assembly Hall Rly. Crossings in the twin cities etc. In this regard, you must take suggestions from the Experts Committe. There should be sub-ways at Afzalgung, Nampalli, Secunderabad Railway Station as we find in Bangalore and Madras cities. This scheme should be implemented.

Scavengers:— You are not giving proper attention to them. Last time also I have requested the Minister for Municipal Administration to provide them with the latest meterial viz., gloves, boots and modern implements. So far they are not supplied with the modern implements. In other cities. like Bombay, Madras and Calcutta, the scavengers are supplied with modern implements and more facilities are provided to them.

In my constituency there is one Valmikinagar. I was told that Hon'ble Minister for Social Welfare when he visited that place made a bogus promise. i.e., by 10th April (of last year) that they would be given pattas. But till now, no pattas are given. On the other hand the Minister for Social Welfare said that he will shift the tailoring departament from that place. This tailoring department was sanctioned when Sri J. Vengal Rao was the Chief Minister. It is not proper on the part of any Minister to make bogus promises to the people. I request the Minister for Social Welfare to visit that place and Contonment Area and consult the M.E.O. and Military Authorities in acquiring the land.

You must provide certain benefits to the scavenger community as a whole. Thank you Sir.

శ్రీ ఎం. బాగారెడ్డి:—అధ్యక్షా, పంచాయితీ రాజ్ డిమాండుపైన మాట్లాడినటువంటి గౌరవనీయులైన శాసన సభ్యులు అయ్యప్ప రెడ్డిగారు శేషారెడ్డిగారు ఇతర పెద్దలు, మాట్లాడిన వారందరు చాలా మంచిసూచనలు చేశారు. వారికి నా ధన్యవాదాలు. అధ్యక్షా, ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత పంచాయితీ రాజ్ యొక్క వ్యవస్థ రెవ్యూ చేస్తే ఆ రోజు ఇది ఏ పరిస్థితిలో ఉండే అనే విషయం నేను రెండు మాటలలో చెప్పదలచుకున్నాను. ఈ ప్రభుత్వం వచ్చేవరకు పంచాయితీ ప్రెసిడెంట్సు పీరియడ్ అయిందని ఎక్స్‌టెన్షన్ ఇవ్వకుండా ప్రెసిడెంటులు లేరు. మరి అంతకు పూర్వం పరిస్థితి చూస్తే ఒక్కొక్కప్పుడు ఈ పంచాయితీ సమితులలో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు, అగ్రికల్చర్ ఇండస్ట్రీస్ గాని, ప్రోగ్రెసివ్ అసిస్టెంట్సుగాని ఇన్‌ఫర్మేషను ఆఫీసర్సుగాని ఎన్ ఇ ఓ గాని ఈ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అంతా ఒక భాగము అయి పంచాయితీ సమితి పరిధిలో పనిచేసు కుంటూ ఉండేవారు. ఒక మాటలో చెప్పాలి అంటే పంచాయితీ సమితి డెవలప్‌మెంటల్ యూనిట్ ఆ ప్రాంతానికి ఉండేది గాని రోజులు గడిచిన కొద్దీ మరి ఇందులోనుంచి ఒక రొకరు సేవికలు, వుమెన్ వెల్ఫేరు డిపార్టుమెంటువారు తీసుకున్నారు ఇండస్ట్రీస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సుని డిపార్టుమెంటు వారు తీసుకున్నారు. ఏనిమల్ హస్‌బెండరీ అగ్రికల్చర్, ఎడ్యుకేషను ఈ తీరుగా వాళ్ళ వాళ్ళ డిపార్టుమెంటువారు తీసుకొని మేము వచ్చేవరకు పరిస్థితి ఎట్లా వుంది అంటే పంచాయితీ సమితిలో బి.డి.ఓలుగాని, సర్‌పంచులు మాత్రమే మిగిలి ఉన్నారు. మరి సమితియొక్క సమావేశానికి ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సును పెట్టి ఆర్.డి.ఓలు డిస్ట్రిక్టు లెవెల్ ఆఫీసర్సు కొన్ని నా నోటీసుకి వచ్చినాయి కూడా 4, 5 పంచాయితీ సమితులకు ఒకడే స్పెషల్ ఆఫీసరు ప్రిపైడు చేసేది. ఈ బి.డి.ఓలు ఆర్డర్సు కొరకు జీతాలు కొరకు బిల్లు తీసుకొని డిస్ట్రిక్టు హెడ్‌క్వార్టర్సులోనికి పోయి నాలుగు నాలుగు సార్లు వారి కోసము తిరిగేది. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత మేము ఆలోచించినాము. ఇప్పుడు బేసిక్ పోలసీ, పంచాయితీ రాజ్‌లో ఉన్నది ఇది ప్రజల ద్వారా, ప్రజా ప్రతినిధుల ద్వారా, ప్రజల కొరకు కార్యక్రమాలు జరపాలి. ఎందుకంటే ఆ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వోద్యోగులు వీరు ఇద్దరు కలిసి కార్యక్రమాలు నడిపించాలి. ఆ బేసిక్ సూత్రం మీద మేము, ఈ ప్రభుత్వము, ఒకటి నిర్ణయం తీసుకున్నాము, నిర్ణయంగా ఉన్నటువంటి సమితులు, ఇన్‌ఎఫెక్టివ్‌గా ఉన్న సమితులను కొద్దిగా ఎఫెక్టివ్‌గా చేయాలి అనే ఉద్దేశముతో ఎలక్షన్సు పెట్టుకునేందుకు కొద్దిగా ఆలస్యము అయినా ఎలక్షన్స్ కొరకు చూసుకుంటూ ఈసమితులను ఇన్‌ఎఫెక్టు - కు డా చేయాలి ని ఉద్దేశముతో కొన్ని మార్పులు అందులో తెచ్చినాము. ముఖ్యంగా అంతకు పూర్వం స్పెషల్ ఆఫీసర్లు మీటింగ్ పెడితే సర్‌పంచ్‌లు కూడా రానటువంటి ఉదాహరణలు ఉన్నాయి. నలుగురో, అయిదుగురో సర్‌పంచ్‌లు వచ్చి ఇందులో డబ్బు లేదు, పని లేదు అధికారాలు లేవు, మేము

1.50 p.m. ఈ డి.ఎ., టి.ఎ., కొరకు సమితి సమావేశాలకు పోవాలా అని వాళ్లు కూడా మానుకొని, ఈ పంచాయితీ సమావేశాలు ఉండి లేనటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మేము శాసనసభ్యులను అందరిని ఈ సమితి సమావేశాలకు ప్రిసైడ్ చేయమని కోరాము. వారు అంగీకరించారు. సమితి సమావేశాలకు శాసనసభ్యులు ప్రిసైడ్ చేసిన తర్వాత ఒక కొత్త లైఫ్ వచ్చింది. చాలామంది గౌరవ సభ్యులు తమ ఇంటి పనులకంటే కూడా ఎక్కువ శ్రద్ధగా సమితి కార్యక్రమాలు తీసుకున్నారు. అటువంటి వారందరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. దానితో బాటు సమితి లెవెల్‌లో ఉండే ఎక్స్‌టెన్‌షన్ ఆఫీసర్లందర్ని కూడా ఈ సమితి సమావేశాలలో పాల్గొనాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ రోజు మనం గ్రామాలలో హౌసు సైట్సు గానీ మిగులు భూములు గానీ పంచుతున్నాము. ఆ తహసిల్దారు ఏ కార్యక్రమాలు చేస్తున్నాడో ప్రజా ప్రతినిధులకు కాని, సర్‌పంచ్‌లకు గానీ తెలియకుండా ఉంటే, ఆ తాసిల్దారును కూడా కంపల్సరీగా సమితి సమావేశాలకు ఎటెండ్ కమ్మన్నాము. ఎలక్ట్రిసిటీ గ్రామాలలో ఎంతో ప్రాముఖ్యం వహించిన విషయం. అందుకని ఎ.ఇ. ఎలక్ట్రిసిటీ సమితి సమావేశాలలో పాల్గొనాలని చెప్పాము. లీడ్ బ్యాంక్సు వారికి కూడా రిక్వెస్టు చేయాలనుకున్నాము. బ్యాంక్సువారు కూడా ఎస్.సి., ఎస్.టి., కార్పొరేషన్సుకు ఎంత ఇచ్చారు, ఎంత ఆలస్యం జరుగుతున్నది, ఏవిధంగా జరుగుతున్నది చెప్పాలనే ఉద్దేశంతో వారు కూడా ఎటెండ్ కావాలి అనుకున్నాము. ఇవన్నీ అయినా కూడా 6 పాయింట్ ఫార్ములా గతంలో ఉంది. దాంట్లో కూడా ఫండ్సు లేవు. ప్రభుత్వం ఇచ్చిన డబ్బు కూడా తక్కువ ఉంది. కొన్ని వర్క్సు జరగాలంటే శాసనసభ్యులు ప్రిసైడ్ చేసినా ఆఫీసర్లు అందరూ వచ్చినా డబ్బు లేకుండా కార్యక్రమాలు జరపాలంటే కష్టతరమైన పని. ఈ రిసోర్సెస్ ఎట్లా పెంచుకోవాలి అని ఆలోచించాము. నేను పేపర్లలో చదివితే బెంగాలులోను ఒరిస్సాలోను ఫుడ్ ఫర్ వర్క్ బాగా జరుగుతున్నది అని వచ్చింది. ఏప్రెల్ 1977 నుంచి ప్రారంభమయింది. మేము ఆలోచించే వరకే కొన్ని రాష్ట్రాలు కొన్ని లక్షల టన్నులు ఖర్చు పెట్టారు. దాని తర్వాత మేము ఈ ఫుడ్ ఫర్ వర్క్సు ప్రారంభించాము. ఇరిగేషన్ డిపార్టుమెంటు నుంచి ఫైల్ తెప్పించి గౌరవ శాసన సభ్యులతో ఈ కార్యక్రమం తీసుకోవాలంటే కొందరు బియ్యం అయితే నడుస్తుంది కానీ గోధుమలు అయితే నడవదు అని చెప్పడం జరిగింది. గోధుమలతో బాటు ఓయ్యం కూడా ఇవ్వమని రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. వారు అంగీకరించడం జరిగింది. ఈ కార్యక్రమం తీసుకున్నప్పుడు మొట్టమొదట్లో కొన్ని ఇబ్బందులు అనిపించినా దాని తర్వాత సుమారు 65 పంచాయితీ సమావేశాలలో పాల్గొన్నాను. అక్కడ ఉన్న సర్‌పంచ్‌లను కన్విన్సు చేయడం జరిగింది. శాసనసభ్యులు కూడా ముందుకు వచ్చి గ్రామాలు తిరిగి ఈ కార్యక్రమం ప్రారంభం చేశారు. ఇంతవరకు 61 వేల టన్నుల గోధుమలు 25 వేల టన్నుల బియ్యం ఖర్చు పెట్టాము. ఈ మధ్యనే ఇంకో 30 వేల టన్నుల బియ్యం కూడా పంచాయతీ సమితులకు ఎలాట్ చేశాము వేరే డిపార్టుమెంట్‌లకు కూడా ఎలాట్ చేశాము. మొత్తం 61 వేల టన్నుల

గోధుమలు, 65 వేల టన్నుల బియ్యం ఇంతవరకు ఖర్చుపెట్టాము. డబ్బు పరంగా చూస్తే 14,15 కోట్ల వరకు వస్తుంది ఈ డబ్బు ప్లాన్ ఎలాట్‌మెంట్‌లో తగ్గదు. దీనికి డబ్బు చెల్లించేది లేదు. కానీ ఒక్క విషయం గౌరవసభ్యులు అందరూ ఒప్పుకున్న విషయం, వారు డిమాండ్ చేసిన విషయం ఏమంటే మనం బియ్యం కావాలని కోరినప్పుడు కొన్ని గోదాములలో మంచి బియ్యం ఇస్తున్నా కొన్ని గోదాములలో పనికిరాని బియ్యం, ప్రజలకు తినేందుకు పనికిరాని బియ్యం, కూడా ఇస్తున్నారు. ఈ విషయంలో గౌరవసభ్యులకు కలిగిన ఆందోళన, బాధ నేను అర్థం చేసుకున్నాను ఈ కార్యక్రమం బాగా జరగాలని ఫుడ్ కార్పొరేషన్‌కు భారతప్రభుత్వం వారు ఏ స్టాండర్డు చెప్పిందో ఆ లాంగ్ బోర్డు ఇవ్వమన్నారు ఏది ఇచ్చినా కూడా పనికిరానటువంటి లేక నలుపు తే పిండి అయ్యేటువంటి గానీ, పురుగుపట్టినటువంటి గానీ బియ్యం ఇయ్యకుండా ఫెయిర్ ఏవరేజి క్వాలిటి ఇస్తామన్నారు కానీ ఆవిధంగా కొన్ని స్థలాలలో ఇవ్వలేదు మాకు కొందరు శాసనసభ్యులు సాంపిల్సు కూడా తెచ్చి ఇచ్చినారు. నేను ఫుడ్ కార్పొరేషన్‌వారిని పిలిచి చూపించి ఈ విధంగా యిస్తున్నారు దీనికి ఏమన్నా ఏర్పాట్లు చేయాలని చెప్పాను ఈ మధ్యనే ఫుడ్‌కార్పొరేషను డైరెక్టరు గంగోపాధ్యాయగారు ఇక్కడికి వచ్చినప్పుడు నేను వారిని కలిసి మాట్లాడాను. ఈ ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం దీనివల్ల కుంటుపడుతుంది. మీ వారికి ఆదేశాలు ఇవ్వండి, పదేపదే మా శాసనసభ్యులు బాధపడుతున్నారు. మంచిగా ప్రోగ్రెస్‌లోకి వచ్చిన వర్క్ గ్రామాలలో కోఆపరేషన్ జరుగుతుంది. ఎంతో ఉత్సాహంగా శాసనసభ్యులు కార్యక్రమం చేస్తున్నారు అటువంటప్పుడు ఇటువంటి బియ్యం మీరు రిలీజ్ చేస్తే, ఫుడ్ కార్పొరేషన్ వారు ఇది ఏదో చెడిపోయిన బియ్యం ఉంది, దీనిని ఎలాట్ చేస్తేనే మా బాధ్యత పోతుంది అని బహుశా వారు అనుకుంటున్నారేమో, కాని ఆవిధంగా చేస్తే పనికిరాదు, దీనిని ఈ ఎంప్లాయిమెంట్ యిన్ చేయాలంటే మీరు ఫెయిర్ ఏవరేజ్ క్వాలిటి ఇవ్వాలని నేను వారితో చెప్పడం జరిగింది. వారు నాముందు ఆదేశాలు యిస్తామని చెప్పారు. వారికి బియ్యం చూపించాను. పురుగులు ఎన్ని ఉన్నాయో చూడమని చెప్పడం జరిగింది. కేంద్రప్రభుత్వం వేరే అధికారులు వచ్చినప్పుడు ఎస్.పి సింగ్ గారు వచ్చినప్పుడు కూడా నేను ఈ విషయం వారి దృష్టికి తేవడం జరిగింది బహుశా గంగోపాధ్యాయగారు ఈ విషయంలో ఆర్డర్సు ఇస్తారని ఆశిస్తున్నాను అయ్యపురెడ్డిగారు కొన్ని ముఖ్యమైన సలహాలు చేశారు. 35 కోట్ల బడ్జెటు ఉంచె. సరిపోదు అని చెప్పారు. అది చాలా ఉచితమైన సూచన. 4 కోట్ల 55 లక్షల జనాభా వుంటే అందులో 81 శాతం గ్రామాలలో పంచాయతీ ఏరియాలో ఉంటున్నారు. ఈ 35 కోట్లు ఏవిధంగానూ సరిపోదు. నేను వారితో ఏకీభవిస్తున్నాను. అయినా ఒక విషయం మనవి చేయాలి. ఈ పంచాయతీరాజ్‌కు ఇచ్చింది 35 కోట్లు మాత్రమే రాదు మొత్తం 160 కోట్లు ఉంది. పోలీసు డిపార్టుమెంటుకంటే చాలా ఎక్కువ ఉంది. వేరే డిపార్ట్‌మెంట్స్‌ద్వారా పి.డబ్ల్యు.డి. ఆర్ అండ్ బి. నుంచిగానీ మైనర్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌ను చిగానీ వాళ్ళ డిమాండ్సునుంచి మనకు వచ్చే డబ్బు 70 కోట్లు ఉంది. అదే విధంగా కేంద్రప్రభుత్వంగానీ వేరే ఎసోసియేషన్సుగానీ ఇచ్చేది 55 కోట్లు ఉంది ఈవిధంగా 160 కోట్లు ఉంది. అయినా అయ్యపురెడ్డిగారితో నేను

ఏకీభవిస్తున్నారు. ఈ 160 కోట్లుకూడా యిన్ని గ్రామాలకు, సుమారు 20 వేల పంచాయితీలు ఉన్నాయి, 325 పంచాయతీ సమితులు ఉన్నాయి, నూటికి 81 శాతంఉన్న జనాభాకు, వెనకబడ్డ గ్రామాల శ్రేయస్సుకు ఇది సరిపోతుందా అంటే సరిపోదని నేను వారితో ఏకీభవిస్తున్నాను. ఈ ఫుడ్ ఫర్ వర్క్‌లో కొన్ని యిబ్బందులు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం లేబర్ వేజస్ పోర్షన్‌కు మాత్రమే ఇది ఇవ్వడి మెటీరియలు కొనేందుకు మాత్రమే దీనిని ఉపయోగించ వద్దు అన్నారు. అయితే కొంత డబ్బు పంచాయితీల దగ్గరనో సమితిల దగ్గరనో జిల్లాపరిషత్తుల దగ్గరనో ఉంటే ఈ కార్యక్రమం నడుస్తుంది కానీ లేకపోతే ఈ కార్యక్రమము నడవదు. అందుచేత ప్రభుత్వం ఏమి చేసిందంటే పోయిన కొన్ని రోజుల పూర్వమే 1 కోటి 5 లక్షల రూపాయలు జిల్లాకు 5 లక్షల రూపాయల చొప్పున కేష్ కంట్రిబూషన్ టువర్డ్సు ఫుడ్ ఫర్ వర్క్ అని ఇవ్వడం జరిగింది.

2-00 p.m. ఈ బడ్జెట్‌లో రూ. 5 కోట్లు దాని కొరకు చేర్చబడ్డాయి. అయినా గౌరవనీయ సభ్యులు చెప్పిన మాటలతో నేను సంపూర్ణముగా ఏకీభవిస్తున్నాను. ఈ రూ. 5 కోట్లు సరిపోవు. మా రిసోర్సెస్‌ను బట్టి, ప్రయారిటీస్‌ను బట్టి రూ. 5 కోట్లు పెట్టినాము దీనిని పెంచేటందుకు సర్వ విధాలా ప్రయత్నం చేస్తామని నేను హామీ ఇస్తున్నాను ఈ మధ్యనే డిశంబరు నెలలో ఈ రోడ్స్‌కి ఇంత పెర్సంటేజి, ఈ బిల్డింగ్స్‌కి ఇంత పెర్సంటేజి-ఏకీరుగా ఉండాలి అని ఒక జి.వో. ఇస్యూ చేశాము. తరువాత మేము రియలైజు చేసి లేబర్ పోర్షన్ ఎంత ఉంటుందో అక్కడ వారే నిర్ణయం చేసుకోవాలని మేము ఆ జి.వో.ను కాన్సిల్ చేశాము. ఇప్పుడు ఆ నిర్బంధను ఏమీ లేదు. కొన్ని జిల్లాలలో కలెక్టర్లు అధికారులు ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాము క్రింద ఎడ్వాన్సుగా డిపాజిట్లు ఇవ్వమని, ఎడ్వాన్స్‌గా కంట్రిబూషన్ ఇవ్వమని కోరడం జరుగుతుంది. అటువంటి వాటికి అక్కడికక్కడే డబ్బు తీసుకుంటే-ఈ తీరుగా అడ్వాన్సు కలక్టు చేసే అవసరం లేదు, మీరు కార్యక్రమం నడిపించండి, పని సాగి చూడి, ఏ స్టేజిలో కాంట్రిబ్యూషన్ అవసరం ఉంటుందో ఆ స్టేజిలో వారు తీసుకుంటారు, లేకపోతే బిల్లునుంచి డిడక్టు చేస్తారు కాని అడ్వాన్సు కలతును మాత్రము సరైన పద్ధతి కాదని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం గురించి సీతారామయ్యగారు చాలా మంచి సలహాలు చెప్పారు. వారు ఈ ఫిషరీస్ టాంకుల గురించి కాని, బోర్ వెల్స్ గురించి కాని, బాడ్ క్వాలిటీ ఆఫ్ రైస్ గురించి కాని సెలవిచ్చారు. ముఖ్యముగా ఇప్పుడు గ్రామ పంచాయితీలకు కాని, సమితులకు కాని ఎక్కువ రిసోర్సెస్ ఉండాలి, పవర్స్ కూడా ఎక్కువ ఉండాలి డీసెంట్రలైజేషన్ పెద్ద ఎత్తున జరగాలన్న ఉద్దేశం ఈ ప్రభుత్వములో ఉంది ఈ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ పంచాయితీ సమితుల పరిధిలో ఎట్లా రావాలి. వీరి రిసోర్సెస్ ఎట్లా పెరగాలి అనే ఆలోచన ఉంది. ఫిషరీస్ టాంకులు ఫిషరీస్ డిపార్టుమెంటు పైనే ఉంటాయి ఇంకా కొన్ని ప్లేసెస్‌లో పోరంబోకు సముద్ర గ్రామ పంచాయితీలకు ట్రాన్స్‌ఫర్ కాలేదు. అటువంటి కేసెస్‌లో అన్నిటికి కూడా ప్రభుత్వము నుంచి ఆర్డర్సు ఇస్యూ చేయబడ్డాయి. ఇవి అన్నీ సిస్టమేటిక్‌గా చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది.

దీనికోసం హైపవర్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుంది. పంచాయతీకి రిసోర్సెస్ ఏమి ఉండాలి, పంచాయతీ సమితులకు రిసోర్సెస్ ఏమి ఉండాలి, పంచాయతీ కమిటీకి పవర్స్ ఏమి ఉండాలి, పంచాయతీ సమితులకు పవర్స్ ఏమి ఉండాలి— ఈ అన్ని విషయాలు చర్చించి ఆ హైపవర్ కమిటీ ప్రభుత్వానికి తొందరగా రికమెండు చేయబోతున్నది. ఈ మధ్యనే మనము చాలా గ్రామాలకు బస్సులు వేసుకోవాలని అనుకుంటున్నాము. బస్సును నడపాలంటే రోడ్లు కావాలి. రోడ్లు కావాలి అంటే కల్వర్ట్స్, బ్రిడ్జెస్ కనస్ట్రక్టు కావాలి. ఈ మధ్య మేము రూ. 114 లక్షలు జిల్లాలవారీగా రిలీజ్ చేశాము. ఆ రిలీజ్ చేసి నప్పుడు మేము కలక్టర్సుకి కొన్ని నిబంధనలు, కొన్ని సూచనలు, కొన్ని డైరెక్షన్స్ ఇచ్చాము. ఆ డైరెక్షన్స్ ఏమిటంటే — ఈ డబ్బు కొత్త రోడ్లు వేసుకొనేదానికి వాడుకోకూడదు, ఏ రోడ్డుమీద అయితే బస్సులు నడుస్తున్నాయో ఆ రోడ్డు పైన కల్వర్ట్సు, క్రాస్ డ్రైనేజస్ కట్టనందువల్ల బస్సులు ఆగిపోయి నట్లయితే వాటిని కట్టమన్నాము దానితోపాటు మెటల్ రోడ్సు చాలా ఉన్నవి మెటల్ రోడ్సును అన్నిటినీ కూడా ఒకేసారి పేచ్ చేసుకోవాలంటే సాధ్యము కాదు. కాబట్టి మేము ఆ లెటర్ లో ఏమి వ్రాశాము అంటే—ఆ రోడ్డు గ్రామము నుండి పోతూ ఉంటే గ్రామము మధ్యను డి బస్సులు, లారీలు—ఇవన్నీ నడుస్తూ ఉంటే గ్రామము పోర్షన్ ఏదయితే ఉందో దానికి మాత్రము డస్ట్ ప్రూఫ్ చేసి బ్లాక్ టాపింగ్ చేయమని చెప్పాము ఈ రూ. 114 లక్షలకు రెండు మూడు వందల లక్షల రూపాయల వరకు వర్కు తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఎందు కంటే ఈ సమ్మర్ లోనే అటువంటి కార్యక్రమాలు జరుగుతాయి. ఈ రూ. 114 లక్షలతోటి వచ్చే సంవత్సరం ఏప్రిల్ లో కొంత రిలీజ్ అవుతుంది దీనితోపాటు ఇంకా 50 శాతం పుడ్ ఫర్ వర్కు ప్రోగ్రాము కలుపుకొని ఒక్కొక్క జిల్లా లోపల రు. 30, రూ. 40 లక్షల వర్క్సు స్టార్టు చేసే అవకాశం ఉంది ఈ విషయాలు అన్నీ కూడా మనము ఆలోచించినప్పుడు గ్రామాల్లో చాలా వర్క్సు ఎక్కువగా జరుగుతూ ఉన్నాయి.

డ్రింకింగు వాటర్ విషయములో మొన్ననే డిటేల్డ్ గా చెప్పాను దానిలో ఎక్కువ విషయాలలోకి పోకుండా—బోర్ వెల్స్ కాని, పి. డబ్ల్యుయస్ స్కీమ్సు కాని ఈ ప్రభుత్వం వచ్చినతరువాత ఎలక్ట్రిసిటీబోర్డు చైర్మెన్, వారి అధికారులను అందరినీ పిలిచి మేము స్ట్రీట్ లైట్స్ లెక్కచూస్తే తెలంగాణాలోనూ, రాయల సీమ లోనూ 60 శాతం స్ట్రీట్ లైట్స్ డిస్ కనక్టు అయి ఉన్నాయి. వారితో మాట్లాడి అన్నీ రెస్టోర్ చేయించడం జరిగింది. అంతేకాకుండా పిడబ్ల్యుయస్ స్కీమ్సు కూడా పెద్ద ఎత్తున డిస్కనక్టు అయి ఉన్నాయి. మరి వాటనికూడా రెస్టోర్ చేసేటందుకు ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ నీటి ఇబ్బంది ఎక్కడయితే ఉందో అక్కడికి రిగ్స్ పంపించి బోర్ వెల్స్ వేసే ప్రయత్నాలు చేస్తున్నాము. కొన్ని స్థలాలలో అటువంటి అవకాశం లేప్పుడు సీరియస్ డిఫికల్టీస్ ఉండి, ఇమ్మీడియేట్ గా అవసరం ఉన్నప్పుడు టాంకర్సు నుంచయినా వేరేచోట్ల నుంచయినా, ఎంత ఖర్చయినా నీరుసప్లయి చేయాలని కలెక్టర్లకు స్టాండింగ్ ఆర్డర్సు ఇవ్వబడ్డాయి.

శేషారెడ్డిగారు చాలా మంచి సజెషన్సు ఇచ్చారు. వారు ఇచ్చిన సజెషన్సులో ముఖ్యంగా ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు ఎందరు ఉన్నారో వారందరిని కూడా పంచాయతీలలో ఇన్‌క్లూడ్ చేయాలని చెప్పినది ఉన్నది. అది హై పవర్ కమిటీ దృష్టికి ప్రభుత్వం తెస్తుంది. వారు చేసిన మంచి సూచనలతోపాటు ఈ బియ్యం విషయం చెప్పారు. అది మనవి చేశాను. ముఖ్యముగా ఈ ఎలాట్‌మెంట్ విషయం వచ్చినప్పుడు, అధ్యక్షా, తమరికి బాగా తెలుసు. ఎందుకంటే తమరు బాగా ఇంటరెస్టు తీసుకొన్నారు. అసలు మేము కావాలని పిలిపించినా కొందరు ముందుకు రాలేదు. కొన్ని జిల్లాలలో ఎర్లీగా స్టార్టు అయింది ఈ వర్కు. కొన్ని జిల్లాలలో చాలా లేట్‌గా స్టార్టు అయింది. ఈ ఎలాట్‌మెంటుకు కేంద్రప్రభుత్వం ఒక పద్ధతి పెట్టింది. మాకు ఎలాట్ చేసిన ధాన్యానికి మేము యుటిలైజేషన్ సర్టిఫికేట్ పంపిస్తే వారు ఫర్‌దర్ రిలీజెస్ చేస్తారు. ఎక్కడనుంచయితే యుటిలైజేషన్ సర్టిఫికేట్స్ వస్తున్నాయో అక్కడ ఫర్దర్‌గా ఎలాట్ చేయడం జరుగుతోంది గౌరవ సభ్యులను కోరేది ఏమిటంటే ఎలాట్ అయినది తొందరగా ఖర్చుచేసి యుటిలైజేషన్ సర్టిఫికేట్స్ పంపిస్తే వారికి ఎంత కావాలంటే అంత మాకు ఎలాట్ అయినదాంట్లో అందరికి ఇచ్చే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. నాగేశ్వరరావుగారు బియ్యం విషయం చెప్పారు. నేను అది వరకే మనవి చేశాను. కె. వి. పతి గారు — వారికి ప్రాక్టికల్‌గా ఇబ్బందులు ఉన్నాయి. చిత్తూరు జిల్లా శాసనసభ్యులు ఈ విషయములో ఎంతో బాధపడుతూ ఉన్నారు. ఎంతో ఉత్సాహముగా, ఉల్లాసముగా రాయలసీమ జిల్లాలలో ముందుకువచ్చి శాసనసభ్యులు ఎంతో ఇంటరెస్టు తీసుకొని ఈ కార్యక్రమం ప్రారంభించారు. కాని దురదృష్టం ఏమిటంటే చిత్తూరు జిల్లాకు మేము ఎప్పుడు ఎలాట్ చేసినా కూడా యఫ్‌సిఐ గోడౌన్స్ ఖాళీ నెల్లూరునుంచి తీసుకుపొమ్మని ఒకసారి, విజయవాడనుంచి తీసుకుపొమ్మని ఒకసారి—ఇవి అన్నీ కాకుండా మేము పంపిస్తాము అంటే ఎన్నోసార్లు మేము యఫ్‌సిఐ వారి దృష్టికి తెచ్చాము. ట్రెయిన్స్ ఈ రోజు పోతున్నాయి, రేపు పోతున్నాయి. ఎల్లుండి పోతున్నాయి అంటూ ఉంటే—పాపం 10, 20 సార్లు యమ్‌యల్‌ఏలు స్వయముగా గోడౌన్స్‌కి వెళ్ళి నిరాశగా వచ్చిన సంఘటనలు ఉన్నాయి. నేను తిరుపతికి పోయినప్పుడు అక్కడి శాసనసభ్యులు నాకు బియ్యము చూపించారు. అటువంటి బియ్యము ఉన్నాయి ఏమి చేయాలన్నారు. నేను అక్కడి యఫ్‌సిఐ ఆఫీసరుని పిలిపించి మరి ఈ తీరుగా ఉంది. పేరుకు మాత్రం మీ బర్డెన్ దూరం చేసుకునేందుకు ప్రయత్నము చేస్తున్నారు అంటే ఒక ఆఫీసరు కొద్దిగా చెడిపోయిన ధాన్యమే ఉంది, ఈ కొద్దిగా అయిపోయిన తరువాత మంచి ధాన్యం ఇస్తామని నాకు చెప్పారు. మీ ఉద్దేశం చెడిపోయిన ధాన్యం ఈ పర్పస్‌కి యుటిలైజు చేసుకోవాలంటే అది పొరపాటు అని నేను ఆయనకు చెప్పాను. చెడిపోయిన వాటిని పురుగులు దూరము చేసి, జల్లెడ పట్టి మేము ఇస్తాము అంటే ఈ చెడిపోయిన వాటిని ఇంకా ఏదయినా పర్పస్‌కి ఉపయోగించుకోండి, ఖర్చు పెట్టుకోండి, ఈ చెడిపోయినవి ఇవ్వాలి అన్నది కేంద్రప్రభుత్వ ఉద్దేశము కాదు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశము కాదని నేను వారితో చెప్పడం జరిగింది.

శివరామకృష్ణారావు గారు కడప జిల్లాలో అందరి కంటే ముందు ఈ కార్యక్రమం ప్రారంభించారు. వారి దగ్గర పని బాగానే జరుగుతోంది. వారికి ఇందులో ఇబ్బందులు లేవని అనుకొంటున్నాను ఈ ఇంజనీరింగు డిపార్టుమెంటు గురించి వారు చెప్పిన సూచనలను నేను దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేసేటందుకు ప్రయత్నము చేస్తాను.

ఒక విషయము నేను మనవి చేయాలి అనుకొంటున్నాను ఈ 2-10 p.m. పంచాయతీ రాజ్ వల్ల ఏమయినా లాభము ఉందా, మనము పెటీ పొలిటిక్స్ క్రియేట్ చేస్తున్నామా అనే మాట వచ్చినప్పుడు గతములో 15 సంవత్సరాలకు ముందు నుంచి మన రాష్ట్రములో కాని వేరేరాష్ట్రాలలో కాని జరుగుతున్నటువంటి కార్యక్రమాలు, ముఖ్యముగా మన మూల సిద్ధాంతము మహాత్మా గాంధీ గారు చెప్పినది కాని పెద్దలు అశోక్ మెహతా గారు కాని చెప్పిన విషయాలు ఏమిటంటే ఈ డీసెంట్రలైజేషన్ పవర్స్ కావాలి అన్నది. ప్రజలకు కార్యక్రమాలు ప్రజాప్రతినిధుల ద్వారా చేసుకోవాలి. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వోద్యోగులు యిద్దరు కలిసి పని చేసే అవకాశం ఏర్పడాలి. ఈ ఉద్దేశ్యంవల ఏదైనా నష్టం ఉన్నదా, లాభం ఉన్నదా, పంచాయితీరాజ్ డిపార్టుమెంటు ఏమైనా చేసినదా అని ఆలోచించినప్పుడు తమకు బాగా తెలుసు. షుమారు 50 వేల కిలోమీటర్ల రోడ్డు పంచాయితీరాజ్ డిపార్టుమెంటు యిది వరకు చేసినది. ఏమైనా ఒక్క పైస కంపెన్సేషన్ యిచ్చామా? అదే ఆర్ అండ్ బి. డిపార్టుమెంటువారు, యింకొక డిపార్టుమెంటువారు ఈ రోడ్స్ చేసి ఉంటే దానికి కంపెన్సేషను ఎంత అవుతూ ఉండే? ఆ కంపెన్సేషనులో ఎంత చెల్లించి సారో, రోడ్స్ వేసేటందుకు ఎంత ఖర్చు అయినాయో, అంతకంటె ఎక్కువ ఖర్చు అయ్యేది. ఇది ఎందుకు సాధ్యం అయినది అంటే సర్‌పంచ్‌లుగాని, శాసన సభ్యులుగాని, ప్రజా ప్రతినిధులుగాని, యింకా వేరే వాళ్ళు గాని ఈ కార్యక్రమం మాది వున్నది. మేము చేయాలి, మా గ్రామానికి రోడ్డు కావాలి అనే ఉద్దేశ్యంతో వారు ముందుకువచ్చి చేసినందున అయింది. ఎన్ని గ్రామాలలో, ఎన్ని స్కూల్ బిల్డింగ్స్, ఎన్ని హైస్కూల్ బిల్డింగ్స్, ఎన్ని ప్రైమరి స్కూల్ బిల్డింగ్స్ గ్రామ ప్రజలు ముందుకు వచ్చి కంట్రిబ్యూషను చెల్లించి వారు యింటరెస్ట్ తీసుకొని కట్టినందువల్ల అయినాయి. ఆ వర్క్స్ అన్నీ వాల్యూ చేస్తే అదే మనం యింకో డిపార్టుమెంటు ద్వారా కట్టించినట్లయితే దానికి ఎన్ని లక్షల కోట్ల రూపాయలు అపుతుందో నేను చెప్పలేదు కంట్రిబ్యూషను ప్రజలది గాని, ప్రజా ప్రతినిధులది గాని ఈ డిపార్టుమెంటులో ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమాలలో శాసనసభ్యులందరు సహకరించినందుకు ధన్యవాదాలు చెపుతున్నాను. ఈ మధ్య శాసనసభ్యులు అధ్యక్షత వహించేటందుకు వీలు లేదని హైకోర్టు ఆర్డరు వచ్చినందువల్ల కొన్ని రోజుల నుంచి ఈ కార్యక్రమం స్తంభించిపోయిన మాట వాస్తవమే. ప్రభుత్వం దానికి బదులుగా పంచాయితీ సమితుల అడ్వయిజరీ కమిటి అని వేశాము. ఇంతకు ముందు మీటింగు సర్‌పంచస్ అని వున్నది. మీటింగ్ ఆఫ్ ది సర్‌పంచస్ అన్నప్పుడు శాసనసభ్యులకు అందులో అవకాశం ఎక్కడ వున్నదనే క్వశ్చన్ చేయబడింది. పంచాయితీ సమితి యొక్క అడ్వయిజరీ

కమిటీ అని వేసి శాసనసభ్యులు దానికి అధ్యక్షత వహించే అవకాశం ప్రభుత్వం ఏర్పాటు చేసినది. అన్ని విషయాలలో శాసనసభ్యులు సంపూర్ణమైన సహకారం యిచ్చినందుకే ఈ కార్యక్రమం మేము చేయగలుగుతున్నాము. ఈ బడ్జెట్‌లో కూడ వారు కట్ మోషన్సు ప్రెస్ చేయకుండా వారి సహకారం యివ్వాలని మనః పూర్తిగా సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—సమితి ఎలక్షన్సు గురించి ఏదో కార్యక్రమం రూపొందిస్తున్నారు. డేట్స్ ప్రకటిస్తాము అన్నారు. శాసనసభ అయ్యేలోగా ఆ డేట్స్ ఎప్పుడు ప్రకటించబోతారా? బ్లాక్, రెవెన్యూ తాలూకా కో-టెర్మినస్ అనే విషయం శాశ్వతంగా రద్దు చేసుకొన్నట్లే ప్రభుత్వం నిర్ణయించుకున్నదా? దానిని గురించి పునరాలోచన చేసే అవకాశం వున్నదా? మంత్రిగారు వివరిస్తారా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—ఈ డేట్స్ గురించి ముఖ్యమంత్రిగారు ఇక్కడనే చెప్పినారు. వారు ఎనౌన్సు చేస్తాము అన్నారు. కాబట్టి అందులో ఐక్యం కలిగించుకోవడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—ముఖ్యమంత్రిగారు రేపు రాత్రికి వచ్చేస్తారా? సోమ, మంగళవారాలలో ఎనౌన్సు చేస్తారా ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—కో-టెర్మినస్ విషయం. అది చాల బాగా ఉంటుందనే ప్రభుత్వం ఆలోచించింది గాని దానిలో వచ్చిన చిక్కులు, రిప్రజం టేషన్సు అన్నీ చూసి ముఖ్యమంత్రిగారు మొన్ననే చెప్పినారు. ఫార్ ది టైమ్ బీయింగు అటువంటి ఆలోచన లేదు.

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి) :—ఇప్పుడు చేపట్టిన కార్యక్రమాలలో ఎక్కువ పనులు చురుకుగా జరుగుతున్నాయి కాబట్టి ఎక్కువగా ఎక్స్‌టెన్షను ఆఫీసర్స్‌ను ఎప్పాయింటు చేస్తే బాగా ఉంటుదని మేము సూచన చేసినాము. జీప్స్‌ను డీసెల్ జీప్స్‌గా చేడితే బాగా ఉంటుందని సలహా యిచ్చాము. దాని విషయంలో మంత్రివర్యులు తెలిపిస్తే బాగా ఉంటుంది, కార్యక్రమం చురుకుగా జరగాలంటే ఈ రెండు ముఖ్యం మంత్రిగారు తెలివిస్తారా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి :—గౌరవనీయులైన వెంకటరామయ్యగారి అభి ప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. సీతారామయ్యగారు చెప్పినట్లు కొన్ని జిల్లాలలో 4, 5 కోట్ల రూపాయల వరకు కూడ వర్క్ లోడ్ అయింది, ఒక్కరే ఎక్జిక్యూటివ్ యింజనీర్ వున్నాడు. వేరే డిపార్టుమెంట్‌లో 4, 5 కోట్ల రూపా యలు అయితే ఏ విధంగా ఉంటుందో చెప్పలేను. రెండు డివిజన్‌లు ఉంటాయో, ఒక సర్కిల్ ఉంటుందో చెప్పలేనుగాని పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంటులో— 10 లక్షల రూపాయలు ఫైనాన్స్ డిపార్టుమెంట్ అప్రూవ్ చేసినది. దానితో 22 సబ్ డివిజన్స్. షుమారు 100 సూపర్‌వైజర్స్ ఫ్రెష్‌గా అప్పాయింట్ చేయబడుతున్నారు.

శ్రీ సి. జంగారెడ్డి (శాయమ్‌పేట) :—ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌కు జీవం పోశారు. ఈ మధ్య రూ. 5,6 లక్షలు ప్రతి జిల్లాకు యిచ్చాము అని

చెప్పారు. ఇంతవరకు రిలీజ్ కాలేదు జి.ఒ. యిస్యూ కాలేదు సెక్రటేరియట్‌లో అడిగితే యితవరకు మాకు ఏమి రాలేదు అని చెప్పినారు. దానిని గురించి క్లారిఫై చేయవలసిందని చెపుతున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- ఇప్పుడే మనవి చేశాను. 114 లక్షల రూపాయలు. 5.5 లక్షల రూపాయల వరకు ఒక్కొక్క జిల్లాకు రిలీజ్ చేయడం జరిగింది. బహుశః అది అడ్జస్టు కావాలి డిస్ట్రిక్టు ఎక్కౌంట్సుకు, జి.ఒ. యిస్యూ చేశాము. పైసలు ఎడ్జస్టు కావాలి. మీకు కావాలంటే కాపీ యిస్తాము.

శ్రీ బి.టి.ఎల్.ఎన్. చౌదరి (అనంతపూర్) :- పనికి ఆహారం అనే పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం యిస్తున్న ఉచిత నిధులను సక్రమంగా సౌలభ్యంగా ఖర్చు చేయాలి. సంతృప్తికరంగా ప్రజలకు పనులు చేయాలి అనధికారుల యొక్క సహకారం సంపూర్ణంగా అవసరం. అవసరం అయినప్పుడు జిల్లాలో కేంద్రీకృత అధికారి అయిన కలెక్టరుకు కూడ దీనిలో ప్రమేయం యిచ్చి ప్రతి సమితిలో యిచ్చే కాంట్రాక్టులో ఆయన పాలుపంచుకొని కాన్సిల్ చేసే అధికారం యిచ్చారా? ఇస్తే అనధికారుల యొక్క సహకారం ఎక్కడనుంచి వస్తుంది? ఉదాహరణకు-కూడేరు సమితిలో హరిజన లేబర్ కో ఆపరేటివ్ కాంట్రాక్టు సొసైటీకి ఒక కట్టడం పని యివ్వడం జరిగింది. దానిని డిప్యూటీ కలెక్టరు గారు కాన్సిల్ చేశారు. క్రింద స్పెషల్ ఆఫీసర్ ఒక సమితిలో యిచ్చిన ఆర్డరు కలెక్టరుగారు కాన్సిల్ చేసి పెత్తందారీ వర్గం వారికి యిచ్చారని మొన్ననే నేను రూఢిగా విన్నాను. ఇటువంటి చర్యలు సముచితమా? సమితి స్థాయిలో కూడ యింటర్‌ఫియర్ అయ్యే అధికారం కలెక్టరులకు ఉండడం భావ్యమా? 2 20 p.m.

శ్రీ ఎమ్. బాగారెడ్డి : ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ క్రింద 10 వేల రూపాయల వరకు టెండర్ కాల్ ఫర్ చేయకుండా నామినేషన్ పద్ధతిమీద యివ్వాలని చెప్పడం జరిగింది. అంతకంటె ఎక్కువ కూడ టెండర్ కాల్ ఫర్ చేయకుండా గ్రామ పంచాయితీలకు, లేబర్ కో ఆపరేటివ్ సొసైటీలకు నామినేషన్ మీద యిస్తే బాగా ఉంటుందని ప్రభుత్వం యొక్క అభిప్రాయం. గౌరవ సభ్యులు చౌదరిగారు చెప్పినది యిండివిడ్యుయల్ కేస్ అని భావిస్తున్నాను. చాల మంది కలెక్టర్లు చాల యింటరెస్టు తీసుకొని ఈ విషయంలో పని చేస్తున్నారు ఈ కలెక్టరు ఎందుకు జోక్యం కలిగించుకున్నాడో నేను వెరిఫై చేస్తాను. ఆ తీరుగా జోక్యం కలిగించుకోకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వర్లు (వినుకొండ) :- మన రాష్ట్రంలో చాల కాలంగా 3 టయర్ సిస్టమ్ ఆఫ్ పంచాయతీరాజ్ అమలులో వున్నది. అశోక్ మెహతా కమిటి రిపోర్టును అనుసరించి 2 టయర్ సిస్టమ్ ప్రపోజ్ చేయబడింది. మండలి పంచాయత్స్ అండ్ జిల్లా పరిషత్స్. రాష్ట్ర ప్రభుత్వం అశోక్ మెహతా కమిటి రిపోర్ట్సు కూడ పరిశీలిస్తున్నాము, నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశాలు జరగబోతున్నాయి అని పాలసి స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు. మార్పులు ప్రవేశపెట్టవలసి వచ్చినప్పుడు 3 టయర్ సిస్టమ్ కంటిన్యూ చేస్తూ

ఎలక్షన్స్ కండక్టు చేసిన తరువాత మళ్ళీ ఎమెండ్‌మెంట్స్ తెచ్చే ఉద్దేశ్యం వున్నదా? గవర్నమెంట్ పాలసీ ఏమిటి?

శ్రీ ఎమ్. బాగారెడ్డి:—మన రాష్ట్రంలో బాక్‌వర్డ్ ఏరియాలో గ్రామాలు చిన్న చిన్నవి ఉన్నాయి. డిస్టెన్స్‌లో చాల దూర దూరంగా ఉన్నాయి. చిన్న యూనిట్స్ పెట్టుకుంటే ఏ విధంగా సక్సెస్‌ఫుల్ అవుతుంది? అడ్మినిస్ట్రేటివ్‌గా మండలి పంచాయత్స్ పెట్టుకుంటే ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌ను ఒక్కొక్క మండలానికి ఎప్పాయింట్ చేస్తే ఏ విధంగా ఉంటుంది? అన్నీ మంచి సూచనలు ఉన్నాయి. కాని మనకు అప్లయి అయ్యేటటువంటివి ఏవైనా ఉంటే తప్పకుండా చూస్తాము. ఇప్పటివరకు మన యాక్టు ఏ విధంగా ఉన్నదో అదేవిధంగా మనం జరిపించుతున్నాము.

శ్రీ సి హెచ్ శ్యామలరావు (చీపురుపల్లి) :—అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో చిపురుపల్లి, ఆముదాలవలస, నరసన్నపేటలకు ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ స్కీమ్స్ ప్రారంభించి, గత సంవత్సరం జూన్ నెలలో వాటర్ ఇస్తామన్నారు అప్పటికి ఇవ్వలేకపోతే నవంబరుకు యిస్తామన్నారు. అది ఇప్పటికి కూడా జరగలేదు, రేపు రాబోయే నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని, కనీసం పదిహేను రోజులలోనైనా ఆ మూడు స్కీమ్స్ పూర్తి చేసి, అక్కడ నీరు సప్లయ్ చేయడానికిగాను మంత్రిగారు ప్రయత్నిస్తారా? రెండవది—చిత్తూరు జిల్లాలో చాలా టౌన్‌లో యీ కార్యక్రమం అమలు జరిగింది అన్నారు. చిత్తూరు జిల్లా మంత్రిగారు మా జిల్లాకు ఇన్‌చార్జ్‌గా వున్నారు. అక్కడ టౌన్‌లో జరగడానికి, అందులో వున్న కిటుకు ఏమిటో మంత్రిగారు చెప్పలేదు. మా జిల్లా చాలా వెనకబడి వుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—అక్కడ శాసనసభ్యులు చాలా చక్కగా ...

శ్రీ సి హెచ్. శ్యామలరావు:— మంత్రిగారు కూడా మొదట శాసనసభ్యులేగదా. అదేవిధంగా, తెలంగాణా, రాయలసీమలలో మాదిరిగా శ్రీకాకుళం జిల్లాలో కూడా కలెక్టరు ద్వారా కాకుండా, సమితికి నేరుగా యీ ఎలాట్‌మెంట్ యివ్వాలి. ఇంతకాలం కలెక్టరుద్వారా యిస్తున్నారు. ఆ పద్ధతిని మార్చి, తెలంగాణా రాయలసీమలలో మాదిరి నేరుగా సమితికే ఆ కోటా యిచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎం. బాగారెడ్డి:—అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో కొన్ని ప్రాంతాలలో నీటి ఇబ్బంది వున్న మాట నిజం. అది ప్రభుత్వ దృష్టిలో కూడావుంది. ముఖ్యంగా, ఉద్దానం ఏరియాలో చాలా రోజుల నుంచి యీ ఇబ్బంది వస్తున్నది. గౌరవసభ్యులు చెప్పిన ఈ మూడు తాలూకాల స్కీమ్స్ వాటినిత్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తాం. పదిహేనురోజుల్లో అన్నారు వారు, నేను వాటిని ఎగ్జామిన్ చెయ్యలేదు, ప్రాక్టికల్‌గా ఆ పాసిబులిటీ వుంటుందో లేదో, వాటిని విచారించడానికి మా చీఫ్ ఇంజనీరు, సెక్రెటరీ, ఇతర అధికారులు, యీ వాటర్ సప్లయ్ విషయాలు చూస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారందరినీ పిలిచి 30 నాడు మీటింగు పెట్టి, యీ కార్యక్రమమంతా కంప్లీట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాం.

రెండవది-సమితికే కోటా ఎలాట్ చేయమని శ్యామలరావుగారుచెప్పారు ఇక్కడ తెలంగాణా అనిగాని రాయలసీమ అనిగాని కాదు, ఎక్కడెక్కడయితే, సమితి సమావేశాలలో అధ్యక్షత వహించిన శాసనసభ్యులు మాకు సెపరేట్ కోటా కావాలని అంటున్నారో వారికి ఇస్తున్నాం మిత్రులుఅమరనాథరెడ్డిగారు ఆ జిల్లాకు ఇన్‌చార్జిగా వున్నారు. శ్యామలరావుగారు చెబితే నేను రెండుసార్లు శ్రీకాకుళం వచ్చాను. వెనుకబడిన జిల్లా. ప్రత్యేకమైన ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో— ఫుడ్ ఫర్ వర్క్ తీసుకున్నప్పుడు రెండు గంటలసేపు అందరు శాసనసభ్యులను పిలిచి ఎక్స్‌ప్లెయిన్ చేశాను. అప్పుడు లేబర్ దొరకదని అక్కడ స్టార్టు కాలేదు, ఇప్పుడు సంతోషం, శాసనసభ్యులు ముందుకు వస్తున్నారు, ఇప్పుడు వారు వేరే జిల్లాల కంటే కూడ ఎక్కువగా వాడుకోవచ్చు. ఇంక, మునిసిపాలిటీస్‌లో యీ ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం తీసుకోలేదు. నేను యీ విషయమై పర్సనల్‌గా రిప్రజెంట్ చేయడం జరిగింది కేంద్ర ప్రభుత్వానికి. భాను ప్రతాప్ సింగ్, బర్నాల గార్లకు లెటర్సు వ్రాశాను. ఇది వీలుకాదని భాను ప్రతాప్ సింగ్ గారి సెక్రటేరియట్ నుండి సమాధానం వచ్చింది. ఇది ప్రత్యేకంగా రూరల్ డెవలప్‌మెంట్ కొరకు ఉద్దేశించిన కార్యక్రమం కాబట్టి, దేశంలో ఎక్కడా ఏ మునిసిపాలిటీలోను యీ కార్యక్రమం చేపట్టలేదు కాబట్టి, ఇక్కడ కూడ చేపట్టడం వీలుపడదని చెప్పడం జరిగింది.

శ్రీ యస్. లక్ష్మారెడ్డి (మెదక్) :—అధ్యక్షా, మెదక్ జిల్లాలో సుమారు 43 ఖండసారి ఫ్యాక్టరీలున్నాయి. అక్కడ రోడ్లు డెవలప్ చేయడం కొరకు రైతులనుండి టన్నుకు పది రూపాయల చొప్పున పది సంవత్సరాలనుండి డబ్బు తీసుకుంటున్నారు. ఇంతవరకు కోట్లకొద్ది రూపాయలు జమ అయినప్పటికి, ఆ ప్రాంతంలో రోడ్ల అభివృద్ధికి ఖర్చు పెట్టడం జరగలేదు. మంత్రిగారు ఇప్పటికయినా శ్రద్ధ తీసుకుని, అక్కడ రోడ్లపై ఖర్చు పెట్టడానికి ఆలోచన చేస్తారా?

శ్రీ ఎం. బాగారెడ్డి :—అధ్యక్షా, ఇది ఫైనాన్స్ డిపార్టుమెంట్ ఎలోకేట్ చేస్తుంది. ఫైనాన్స్ డిపార్టుమెంటు నుండి యీ షుగర్ ఫ్యాక్టరీ ఏరియాస్‌కు వారు ఎలాట్ చేస్తున్నారు. ఖండసారి ఫ్యాక్టరీ ఏరియాలో ఎలాట్ చెయ్యడం లేదు. నేను మినిస్టర్‌ను అయినతరువాత, యీ సంవత్సరం ఇవ్వాలంటే, యీ ఖండసారి వారిపై పది రూపాయలు పర్ టన్ అనేది దురదృష్ట వశాత్తు ఎగ్జంప్టు చేసింది గవర్నమెంటు. అందుచేత యీ సంవత్సరం వీలుపడదు.

శ్రీ వి. పద్మరాజు (బూరుగుపాడు) :—అధ్యక్షా, నేను సవినయంగా పంచాయతీరాజ్ మినిస్టర్‌గారికి మనవిజేసేదేమంటే-మేము తూర్పు గోదావరి జిల్లా వారం అయినప్పటికి, గోదావరి అక్కడ ప్రవహిస్తున్నప్పటికి, హైదరాబాద్‌లో పూరిగుడిశెల్లో వున్న ప్రజలు ఎట్లా వున్నారో అక్కడకూడా అట్లాగే మంచినీళ్ళకు నోచుకోని ఊళ్లు 40 ఉన్నాయి. నాగళ్ళపాడు పంపింగ్ స్కీము అని అంటారు.

I therefore request the Hon'ble Minister to expedite the functioning of the scheme as early as possible because the more it is delayed the more people will suffer.

శ్రీ ఎం. బాగారెడ్డి :—పరిశీలిస్తాం.

శ్రీ బి. బాలయ్య (కామారెడ్డి) :—అధ్యక్షా, ఇదివరకు వున్న పద్ధతి ప్రకారం పంచాయతీలలోగాని, సమితులలోగాని ఎటువంటి పొరపాట్లయినా జరిగితే ఆయా సర్పంచులు, అధ్యక్షులపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించే అవకాశం వుండేది ఇప్పుడు ఎవరు వారిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతారు? అలాగే, రేపు జరగబోయే ఎన్నికలలో కౌన్సిలర్లకు, సర్పంచలకు రిజర్వేషను వున్నట్లుగానే, వీటికి కూడా యస్.సి.స్ కు, యస్.టి.స్ కు సంబంధించి రిజర్వేషను వుందా?

శ్రీ ఎం. బాగారెడ్డి :—ఈ విషయమై శాసనసభలో మనం ఒక యాక్టు
2-30 p.m. పాస్ చేసుకున్నాం. అప్పుడు ఈ విషయాలన్నీ చర్చించుకున్నాం ఈ విషయాలన్నీ సుదీర్ఘంగా చర్చించబడ్డాయి. ఇప్పుడు డైరక్టు ఎలెక్షన్ కాబట్టి నో కాన్ఫిడెన్స్ మోషన్ కు ప్రొవిజన్ లేదు. గౌరవసభ్యులు కొన్ని సూచనలు చేశారు. మునిసిపాలిటీల విషయంలో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, స్లమ్ ఏరియాలలో అభివృద్ధి కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను గ్రామాలనుంచి కూలి చేసుకునేందుకు రకరకాల ఉద్యోగాలు చేసుకుని బ్రతకడానికి ఎంతో మంది పట్టణాలకు వస్తూంటారు. వారు ఉండటానికి వసతిలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న సందర్భంలో స్లమ్స్ ఎక్కువైపోయాయి. మునిసిపాలిటీలలో స్లం ఏరియాల అభివృద్ధికై 220 లక్షల రూపాయల కార్యక్రమం తీసుకుని అన్ని మునిసిపాలిటీలకు ఈ డబ్బునే కేటాయించడం జరిగింది పట్టణ అభివృద్ధి సంస్థ సహాయంతో పేద వారికి మధ్యతరగతి వారికి ఇండ్లు కట్టించే కార్యక్రమం తీసుకోవడం జరిగింది పట్టణాలలో మంచి నీటి సమస్య చాలా ఇబ్బంది కలిగిస్తున్న విషయం అందరికి తెలిసినదే. ఇప్పుడున్న పద్ధతిన కాకుండా ఇంకా అభివృద్ధి చేయడానికి మంచినీటిబోర్డు ఒకటి వేరే పెట్టాలని మొన్ననే ముఖ్యమంత్రిగారు ఈసభలోనే చెప్పిన విషయం ఉంది. శాసనసభ సమావేశం పూర్తి అయిన తరువాత బోర్డు పెట్టే విషయంలో ఆలోచించి మంచినీటి కార్యక్రమం రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలకు సంబంధించి తీసుకుని అభివృద్ధి చేస్తామని మనవి చేస్తున్నాను. కార్పొరేషను విషయం-రద్దీ ఎక్కువైపోయి రోడ్లు చాలని పరిస్థితి ఏర్పడింది. సబ్ వేస్టు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాము. 118 లక్షల వ్యయంతో సబ్ వేస్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నాము. వీటి ద్వారా రద్దీ తగ్గించాలని ఈ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకు 58 లక్షలు కార్పొరేషను ద్వారాను మిగతావి పోలీసువారు, ఆర్.టి.సి. ద్వారాను ఖర్చు చేసి చేయబోతున్నారు, పట్టణంలో అభివృద్ధి సంస్థ ద్వారాను రింగ్ రోడ్లు, టౌన్ షిప్స్ తయారవుతున్నాయి. ఈ విధంగా రద్దీ తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. ఈ డిమాండును ఏకగ్రీవంగా పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటస్వామి:—అధ్యక్షా, పంచాయితీరాజ్ శాఖ మంత్రి గారికే ఎక్కువ సమయం ఇవ్వడంతో మమ్మల్ని తొందరగా ముగించమంటున్నారు. లేబరుకు సంబంధించిన అనేకమైన సమస్యలున్నాయి. అయ్యపురెడ్డిగారు అనేకమైన ముఖ్య విషయాలు చెప్పారు. ఒకే మాటలో చెప్పాలంటే మాట్లాడేవన్ని చేస్తామంటే సరిపోతుందా?

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—అయ్యపురెడ్డి గారు చెప్పినవి అన్నీ చేయాలంటే వెంకటస్వామిగారు పది సంవత్సరాలు లేబరు మంత్రిగా ఉండాలి.

శ్రీ జి. వెంకటస్వామి:—ప్రత్యేకించి సుందరయ్యగారు అయ్యపురెడ్డిగారు మినిమం వేజెస్ విషయమై చెప్పారు. అగ్రికల్చర్ లేబరుకు సంబంధించికాని ఇతర పరిశ్రమ లోకాని మినిమం వేజ్ సరిగా ఇంప్లిమెంట్ చేయడంలేదని చెప్పారు. అది సెంట్ పర్సంట్ కరెక్టు నేను కూడా వారి కంటె ఎక్కువగానే బాధపడుతున్నాను. అగ్రికల్చరల్ లేబరుకు మినిమం వేజెస్ ఇంప్లిమెంట్ చేయాలంటే జిల్లా ఆఫీసరుకు వెహికిల్, తాలూకా ఆఫీసరుకు వెహికిల్ ఇస్తే చుట్టుప్రక్కల ఉండే గ్రామాలలోనుండే అగ్రికల్చరల్ లేబరు పని చేస్తుంటే చెక్ చేయగలుగుతారు. రాత్రింబగళ్ళు తిరిగి ఐనా తెలుసుకోగలుగుతారు. మా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబరుకు కూడా వెహికిల్ లేదు అయ్యపురెడ్డి గారు పిఏసిలో తెలియచేశారు. లేబరు డిపార్టుమెంటులోని ఆఫీసర్ల విషయం వెహికిల్స్ విషయం చాలా స్ట్రాంగ్ గా రికమెండ్ చేశారు. అంతా నాకు విచిత్రంగా అనిపిస్తుంది. 30 సంవత్సరాలుగా నేను దేనికైతే కొట్లాడినానో, దేనిని సాధించాలని సమ్మెలు, ప్రొసెషన్లు తీశామో, ఇక్కడకు వచ్చిన తరువాత వాటి విషయమై ఏమీ చేయలేకపోతున్నాము. పాత శాసన సభ్యులు ఇక్కడ కూర్చున్నారు, నాయకులు పెద్ద మనుష్యులు వారు. 91 లక్షల రూపాయిల బడ్జెటుతో లేబరు డిపార్టుమెంటు ఎన్ని చట్టాలున్నాయో అన్నింటిని ఎట్లా ఇంప్లిమెంట్ చేయగలము?

Sri G. Rajaram —I would like to mention that if we don't finish this by 3 p.m. it will be difficult.

Mr Deputy Speaker: —We will complete before 3 p.m.

శ్రీ జి. వెంకటస్వామి:—వీటన్నింటికి ఇందులో ఉండే ఆఫీసర్లకు ట్రెనింగ్ ఇప్పించడానికి, ఎట్లా ఇంప్లిమెంట్ చేయాలనే విషయంపై కూడా, అతి తొందరగా మరల వచ్చే బడ్జెటు సెషన్ లోపలనే, ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు ఎక్కువ బడ్జెటు ఇవ్వాలని కొట్లాట సాగిస్తున్నాను, ఆ విధంగా బడ్జెటు పెరిగితే వెహికిల్స్ ఏర్పాటు చేస్తాను ఈ సంవత్సరంలోనే నాలుగు వెహికిల్స్ డిప్యూటీ కమీషనర్లకు ఇచ్చాను. ఎబాలిషను ఆఫ్ కంట్రాక్టు లేబర్ సిస్టం అమలు కావడం లేదని సుందరయ్యగారు చెప్పారు. యాక్టు వచ్చినా అమలుచేయడం లేదని అన్నారు. ప్రత్యేకమైన ఇండస్ట్రీకి ఎబాలిషన్ కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేయాలి. నేను ఎగ్జామిన్ చేస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి — 1977-78కి సిమెంటు ఇండస్ట్రి కంట్రాక్టు లేబరు ఎబాలిష్ చేయాలని రికమెండ్ చేసింది. ఇంప్లిమెంట్ చేయలేదు.

శ్రీ జి. వెంకటస్వామి:— రాష్ట్రప్రభుత్వం నోటిఫై చేయాలి. అది తీసివేశారు. గరివిడి విషయమై సుందరయ్యగారు చెప్పారు దానిపై చర్య తీసుకున్నాము. వారు హైకోర్టుకు పోయి స్టే ఆర్డరు తెచ్చారు. తరువాత తరువాత ఏమి చేయాలనే దానిపై ఇంత కాలం ఉంచారు స్ట్రయిక్‌కు పోతున్నాం అన్నారు. తప్పకుండా ఎబాలిషన్ ఆఫ్ కంట్రాక్టు లేబర్ సిస్టం విషయమై ఎక్కడెక్కడ ఇంప్లిమెంట్ చేయాలి అనే దానిపై వారికి పూర్తి విశ్వాసం ఇస్తున్నాను. తప్పకుండా ప్రయత్నం చేస్తాను. ఇప్పుడుండే చట్టాల ప్రకారం ఇంప్లిమెంట్ చేసి నిర్వహించాలంటే ఉద్యోగులు ఎంతమంది కావాలో అంతమంది లేనందున డిఫికల్టీ అవుతోంది. ఈ సంవత్సరం ప్రయత్నం చేసి కొంత ఎక్కువ ప్రయత్నం చేస్తానని మనవిచేస్తున్నాను. స్టాండింగ్ ఆర్డర్సు విషయంలో అయ్యపురెడ్డిగారు మనవిచేశారు. ఇండస్ట్రియల్ రిలేషన్స్ బిల్లులో ఉంది. ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్స్ యాక్టు, స్టాండింగ్ ఆర్డర్సు బిల్లు, ఇండియన్ ట్రేడ్ యూనియన్ యాక్టు ఈ మూడింటిని కవర్ చేసి బిల్లు ప్రపోజ్ చేశారు. అది వస్తే స్టాండింగ్ ఆర్డర్సు విషయంలో ప్రభుత్వం కాని వర్కర్లు కాని మేనేజిమెంటు కాని ఇంటర్‌ఫియర్ అయ్యే వీలులేదు. లాకౌట్ చేస్తే ఇప్పుడుండే చట్టాల ప్రకారం ఏమి చేస్తారని అయ్యపురెడ్డిగారు సుందరయ్యగారు అడిగారు. ఆ బాధ మాకూ వుంది. లాకౌట్ చేస్తే ఏమి చర్య తీసుకున్నారన్నారు.

2-40 p.m. లే ఆఫ్‌కి ప్రభుత్వం నుంచి వారు పెర్మిషన్ తీసుకోవాలి. లాక్ ఔట్‌కి పెర్మిషన్ తీసుకోనవలసిన అవసరం లేదు. ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్స్ అక్టు ప్రకారం వర్కర్స్ స్ట్రయిక్ మీద పోయే అధికారం వుంది. అట్లాగే మేనేజిమెంటు లాక్ ఔట్ చేసే అధికారం వుంది. లాక్ ఔట్‌ని ప్రొహిబిట్ చేసే అధికారం మాకు వుంది. అట్లా ప్రొహిబిట్ చేశాము ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ ఆక్టును మార్చాలని నేను కేంద్రములో డెప్యూటీ మంత్రిగా వుండగా చెప్పాను. ఏ మేనేజిమెంటు కన్సీలియేషనుకు రాడు. వారిని తెప్పించే అధికారాలు కన్సీలియేషన్ ఆఫీసరుకు వుండాలి. కన్సీలియేషన్ ఆఫీసరు మీటింగ్ పిలిస్తే ఆ మేనేజిమెంటు రానేరాదు, రాకుండా కూర్చొంటే మేము ఏమి చేయాలనే దాని మీద చట్టములో ఏమీ లేదు. అందువల్ల ఇండస్ట్రియల్ రిలేషన్స్ బిల్లులో ఆ అధికారులను యివ్వాలని కేంద్ర మంత్రి రవీంద్రవర్మగారితో మీటింగ్ పెట్టి చెప్పాలనుకుంటున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— ఇది కంకరెంట్ లిస్ట్‌లో వుంది. మనము బిల్లు తెచ్చుకోనవచ్చు. వారు చేసేవరకు వారిపైన ఆధారపడి వుండవలసిన అవసరము లేదు స్టాండింగ్ ఆర్డర్సును మోడిఫై చేసి 45 రోజులకంటె ఎక్కువ సస్పెన్స్‌లో పెట్టకూడదని చెప్పాము.

శ్రీ జి. వెంకటస్వామి :— స్టాండింగ్ ఆర్డర్సు మేనేజిమెంటు, వర్కర్స్ యూనియన్ ఇద్దరూ కలసి డెప్యూటీ కమీషనరు, రిజిష్ట్రారు దగ్గర రిజిష్టర్

చేయాలి. ఇద్దరూ ఒప్పుకుంటే అవుతాయి. మోడల్ స్టాండింగ్ ఆర్డర్సు ప్రభుత్వం తరఫునుంచి యిస్తే వాటిని వారు ప్రింట్ చేసుకుని ఆ పరిశ్రమకు అనుగుణంగా మార్పు చేసుకొని రిజిస్టర్ చేసుకుంటారు. రోజు రోజు మారుతూ వుంటాయి. మార్పులు వస్తూ వుంటాయి. మినిమమ్ వేజెస్ విషయం చెప్పారు. దానికి అడ్వైజరీ బోర్డు వుంది. మినిమం వేజెస్ కమిటీలు రెండు వున్నాయి. 1. పేపరు బోర్డుంది. ఇంకొకటి హేండ్ లూమ్ కమిటీ వీరు రికమెండ్ చేసి బోర్డుకు పంపిస్తారు. తరువాత గవర్నమెంటుకు రికమెండ్ చేస్తే అది అమలుకు పోతుంది. మాన్ డేస్ విషయం సుందరయ్యగారు చెప్పారు. 2 సంవత్సరాల కన్న మాన్ డేస్ పెరిగిన విషయం చేశారు. 3 వేల మంది వర్కర్స్ వున్న ఐ.డి.పి.ఎల్ వర్కర్స్ 41 రోజులు స్ట్రయిక్ చేశారు. ఎక్కువ స్ట్రైక్స్ వున్న ఇండస్ట్రీలో ఎక్కువ పని చేసినందువల్ల ఎక్కువ మాన్ డేస్ పోతాయని స్టాటిస్టికల్ ఫిగర్స్ వున్నాయి. అటువటింవి జరిగినవి జరగలేదని కాదు. ఇప్పుడున్న చట్టాల ప్రకారం లేబరు డిపార్టుమెంటు నడుస్తున్నది ఆఫీసర్లు తక్కువ వున్నారని అయ్యపురెడ్డిగారు చెప్పారు. ఇండస్ట్రియల్ రిలేషన్స్ బిల్లు వచ్చినా రాకపోయినా వచ్చే సంవత్సరానికి ఎన్నో మార్పులు తీసుకువస్తాము.

ఎంప్లాయిమెంటు విషయం చెప్పారు. బోగస్ కార్డులున్న వారిని, సీనియారిటీ రాకుండా పంపిస్తున్నారనే విషయంమీద పోయిన నెలలో పత్రికలలో అడ్వర్టైజ్ మెంటు చేసి సీనియారిటీని డిక్లరేషన్ చేసుకోవాలని అందరికి తెలియ చేశాము. ఈ నెల 15వ తేదీ నుంచి కొత్త స్కీమును ప్రారంభించాము. రాబోయే 6 నెలల లోపల ఎన్ని ఉద్యోగాలు వస్తున్నవి, వాటి సీనియారిటీ లిస్టు బయట పెట్టి, తరువాత ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దగ్గర ఒక లిస్టు పెట్టి ఆర్డర్సు పంపించేటపుడు రిజిస్టర్ మెయిన్‌టెయిన్ చేయాలి ఆ ఆఫీసరు అందులో ఆ పేరు వున్నదో లేదో చూసుకోవాలి. దాన్ని తరువాత పంపించాలి అని కొత్త స్కీమును ప్రారంభించాము. వచ్చే సమావేశము నాటికి రాష్ట్రములోని మొత్తము అన్ని ఎక్స్‌ఛేంజెస్‌లో ఈ సిస్టమ్ పెట్టిన తరువాత ఏటువంటి అవకతవకలు వుండవని మనవి చేస్తున్నాను

చీఫ్ ఇనస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తరఫునుంచి తీసుకునే యాక్షన్స్- ఎవరైతే చట్టాలను అమలు చేయడంలేదో వారి మీద చర్య తీసుకొంటున్నాము. దాదాపు 1200 పైన ప్రాసిక్యూట్ చేయడం జరిగింది. పంచాయత్‌రాజ్ మంత్రిగారికి ఎక్కువ టైము యిచ్చి నాకు వున్న కొద్ది టైము లో నన్ను పూర్తి చేయాలని అన్నారు. అందరి సభ్యులకు సంతృప్తికరంగా చెప్పి వుండకపోవచ్చు వచ్చే సంవత్సరానికి లేబరు డిపార్టుమెంటులో చాల మార్పులు తీసుకు వచ్చి ఇండస్ట్రియల్ పీస్ తీసుకువస్తామని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker:—I hope you will not press for the cut motions and replies of the Minister for Housing; and the Minister for Relief and Rehabilitation.

Sri Bhattam Sriramamurthy :—We are fully satisfied.

Mr. Deputy Speaker :—Alright. The question is leave be granted to withdraw the following cut motions.

To reduce the allotment of Rs. 7,18,62.000 for Housing by Rs. 100.

మెదకు జిల్లాలో విస్తృతంగా ప్రతి తాలూకాలో 2-3 యువజన భవనములు నిర్మించుటంలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 7,18,62,000 for Housing by Rs. 100.

For not providing houses the rural poor.

To reduce the allotment of Rs. 7,18,62,000 for Housing by Rs. 100.

Governmet employees and allied group must be given decent living facilities, horrible urban living condition.

To reduce the allotment or Rs. 7,18,62,000 for Housing by Rs 100.

శ్రీ డి. చిన్నమల్లయ్యగారి నియోజక వర్గములోని అన్ని గ్రామాలలో ఇండ్ల స్థలాలను యివ్వలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 27,53,45,000 Urban Development by Rs. 100.

సిద్దిపేట, మెదకు మొదలగు పట్టణములో యిండ్లులేని పేదహరిజనులకు, బలహీనవర్గాలకు సరిపడు గృహముల నిర్మించనందుకు నిరసనగా.

Demand No. XXV — R ,4,95.87,000

To reduce the allotment of Rs. 27,53,45,000 for Urban Development by Rs. 100.

Since the Government is granting exemption to the landlords and rich from the purview of the urban land ceiling Act where as the poor people are being harassed; and for not implementing the master plans in many Municipalities.

To reduce the allotment of Rs. 27,53,45,000 for Urban Development by Rs. 100.

Not providing funds for the Flyover Bridge or Subway in the twincities.

To reduce the allotment of Rs. 27,53,45,000 for Urban Development by Rs. 100.

No sectoral housing schemes with all facilities, marketing; schools etc

To reduce the allotment of Rs. 27,53,45.000 for Urban Development by Rs. 100.

నిరుద్యోగం నిర్మూలం చెయ్యలేక ఉపాధికల్పనా కార్యక్రమంలో విఫలమై ఎంప్లాయిమెంటు ఎక్చేంజిలో అవినీతిని అక్రమాలను అరికట్టలేక విఫలం అయినందుకుగాను.

To reduce the allotment of Rs. 4,95,87,000 for Labour and Emploment by Rs. 100.

మెదకు జిల్లాలో కనీస వేతనాల చట్టమును సక్రమంగా అమలు జర్పగల యంత్రాంగము సృష్టించ నందుకు నిరసనగా?

To reduce the allotment of Rs. 4,95,o7,000 for Labour and Employment by Rs. 100.

మెదకుజిల్లా (సంగారెడ్డిలో) వుండే ఎంప్లాయిమెంట్ ఆఫీసరుతో పనిచేసే సిబ్బందిలేక సరిపడు పరికరములులేక మరియు ఫర్నిచర్ కూడా లేక సక్రమంగా పని జరుగుటలేదు. కావున అవసరమైన సౌకర్యములు కల్గించనందుకు నిరసనగా?

To reduce the allotment of Rs. 4,95,87,000 for Labour and Employment by Rs 100.

To criticise the failure of the Government in solving the grownig problem of unemployment by under taking for reaching structural socio economic and educational reforms.

To reduce the allotment of Rs. 4,95,87,000 for Labour and Employment by Rs. 100.

To criticise the failure of the Government in making any begining to solve the problem of unemployment in the state.

To reduce the allotment of Rs. 4,95.87.000 for Labour and Employment by Rs. 100.

For not regularising the services of and making permanent the 12 lakh work charged, N.M.R and contingency workers working in various department.

To reduce the allotment of Rs. 4,95.87,000 for Labour and Employment by Rs. 100

Since the Govt. have failed in protecting the T.U. rights. and the interests of the working class, and failed in applying Mutha, Jathu and Hamali Act to all Markets in the State, and failed in implementing the minimum wages Act for the Agricultural labourers.

To reduce the allotment of Rs. 4,95,87,000 for Labour and Employment by Rs. 100.

Utter absence of basic aminities to the labour community.

To reduce the allotment of Rs. 4,95,87,000 for Labour and Employment by Rs. 100.

Villages suffer seasonal unemployment by introducing industries to the villages we can provide employment.

To reduce the allotment of Rs. 4,95,87,000 for Labour and Employment by Rs. 100.

Labour must be given good facilities, atleast small house.

To reduce the allotment of Rs. 4,95,87,000 for Labour and Employment by Rs. 100.

For not arranging the payment of salaries and wages to the employees of M/S. Kumar chemicals and Fertilizers Private Ltd., A joint venture of Government.

To reduce the allotment of Rs. 4,95,87,000 for Lobour and Employment by Rs. 100

అరవై సంవత్సరాల వయస్సు మించిన వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వము పెన్షన్ యివ్వనందుకు

To reduce the allotment of Rs. 4,95,87,000 for Lobour and Employment by Rs. 200.

For not providing employment exchange office at Secundera bad atleast for unskilled persons.

To reduce the allotment of Rs 4,95,87,000 for Labour and Employment by Rs. 1000.

Not providing sufficient furniture and other meterials to the employment office, Hyderabad to preserve the Index cards which are being eaten away by white ants.

To reduce the allotment of Rs. 4,95,87,000 for Labour and Employment by Rs. 100.

కరీంనగరం జిల్లాలో తునికి ఆకు కోట్టుడు తెంపుడు కూల్లు పెంచ నందులకు నిరసనగా

To reduce the allotmentment of Rs. 4,95,87,000 for Labour and Employment by Rs. 100.

కనీస వేతనాలు వ్యవసాయ కార్మికులకు పెంచనందుకు పకడ్బందిగా అమలు చేయటానికి యంత్రాన్ని ఏర్పాటు చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 34,92,07,000 for Community Development by Rs. 100.

పంచాయతీరాజ్ వ్యవస్థ పునర్నిర్మాణానికి ముఖ్యంగా—వాటికి ఆర్థిక వనరులు పెంచి ప్రజాప్రతినిధులకు సరి అయిన అధికారులు అవకాశాలు కల్పించనందుకు ఈ సంస్థలు నామమాత్రంగా శల్యావశిష్టమై అభివృద్ధి సాధించేందుకు ఉపయోగ పడనందునన్న—

To reduce the allotment of Rs. 34,92,07,000 for Community Development by Rs. 100.

మెదక్ జిల్లా నర్సాపూరు సమితిలో రక్షిత నీటి పథకము కానుకుంట దౌలతాబాదులో ఇంతవరకు ప్రారంభించనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 34,92,07,000 for Community Development by Rs. 100.

జిల్లాస్థాయిలో సమితి కౌన్సిలర్ల యొక్క ప్రాంతములు పరిశీలన చేయుటకు జిల్లాలో వున్న శాసనసభ్యులకు పరిశీలన చేయుటకు జిల్లాలో ఉన్న శాసనసభ్యులకు పరిశీలన చేసేటందుకు అవకాశములు కల్పించే అందుకు వెంటనే ఆదేశాలు ఇవ్వ నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 34,92,07,000 for Community Development by Rs. 100.

రాష్ట్రములో పంచాయతీల యొక్క రిజర్వేషన్స్ పరిశీలన చేసి అందుకు జిల్లా స్థాయిలో అందరి శాసనసభ్యులకు యొక్క అభిప్రాయము తెలుసుకోకు డానే నిర్ణయించి కేంద్రీకృత, వికేంద్రీకరణ పద్ధతికి నిరసనగా—

To reduce the allotment of Rs. 34,92,07,000 for Community Development by Rs. 100.

ఫుడ్ ఫర్ వర్క్ స్కీములో అన్నిగ్రామాలకు పనులు మంజూరుచేయ నందుకు మరియు పన్నులు మంజూరు చేయడములో అధికారులు ప్రభుత్వము పక్షపాతము వహిస్తున్నందుకు -

To reduce the allotment of Rs. 34,92,07,000 for Community Development by Rs. 100.

తెలంగాణా ప్రాంతములో ముఖ్యముగా హుజూరాబాద్ తాలూకా వంటి నీళ్లు లేని గ్రామాలకు ప్రభుత్వము మంచినీళ్లు త్రాగుటకు నల్లా స్కీమును ఏర్పాటు చేయనందుకు -

To reduce the allotment of Rs. 34,92,07,000 for Community Development by Rs 100.

హుజూరాబాదు పంచాయతీ సమితిలో పంచాయతీ కార్యాలయాల నిర్మాణము చేయనందుకు

To reduce the allotment of Rs. 34,92,07,000 for Community Development by Rs. 100.

గ్రామ పంచాయతీల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచనందుకు —

To reduce the allotment of Rs. 34,92,07,000 for Cammunity Development by Rs. 100.

గ్రామ పంచాయతీలను (సర్పంచ్‌లను) పంచాయతీ సమితిలో సభ్యులుగా వుండకుండా చేసినందుకు,

To reduce the allotment of Rs 34,92,07,000 for Community Development by Rs. 100.

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా ఫుడ్‌ఫర్ వర్క్ క్రిందచేపట్టిన పనులకు 10 శాతం డబ్బులు కేటాయించనందుకు నిరసనగా-

To reduce the allotment of Rs. 34,92,07 000 for Community Development by Rs. 100.

రాష్ట్రములో సమితి అధ్యక్షుని ఎన్నికలకు పార్టీలమార్పులు యిస్తు దీని వెంబడి జరిగే సమితి కౌన్సిల్ సభ్యులకి పార్టీలగుర్తు ఇవ్వనందుకు వెంటనే నిర్ణయం తీసుకోనందుకు నిరసనగా —

To reduce the allotment of Rs. 33,92,07,000 for Community Development by Rs 100.

For not accepting to hold elections to grampranchayatas along with the samithies simulaneously; and for not accepting to hold gram panchayath elections on party tickets whenever and where political parties demand.

To reduce the allotment of Rs. 34,92,07,000 for Community Development by Rs. 10

పంచాయతీ సమితి మరియు గ్రామ పంచాయతీ ఎన్నికలు ఒకేసారి జరుపుటకు నిర్ణయం చేయనందుకు నిరసనగా —

To reduce the allotment of Rs 34,92,07,000 for Community Development by Rs. 100

త్రాగుడు నీరు అందలేలభించక కటకట లాడుతున్న యాపట్ల గ్రామం కొల్లాపురం తాలూకా. రక్షిత మంచినీటి పధకం చేపట్టనందుకు —

To reduce the allotment of Rs. 34,92,07,000 for Community Development by Rs 100.

బోరింగ్ బావులు సర్వే సర్వత్రా పంపులు చెడిపోతే అడిగేనాధుడు లేక కోట్ల డబ్బు దుర్వినియోగం చేసి కూడా ప్రజలకు లాభం చేకూర్చనందుకు—

To reduce the allotment of Rs. 34,92,07,000 for Community Development by Rs 100.

నారుకురుపు(Guineaworm) వ్యాధికి మారుపేరు కొల్లాపురం తాలూకా యన్న సంగతి తెలిసిన రక్షిత త్రాగునీటి నిమిత్తం తాలూకా గ్రామాలలో ప్రత్యేక పధకం చేపట్టక నిరంతరం నిర్లక్ష్యం చేస్తున్నందుకు

To reduce the allotment of Rs. 34,92,07,000 for Community Development by Rs 100

తుమ్మల చెరువు, కొత్త పేట (కొల్లాపురం తాలూకా) గండ్లుపడి పదిహేను సంవత్సరములుగగడిచిన నేటికి మరమ్మత్తుకు నోచుకోనందుకు

To reduce the allotment of Rs 34,92,07,000 for Community Development by Rs 100.

విశాఖజిల్లా యలమంచిలి పంచాయతీ సమితిలో పెదపాడు జగ్గన్నపేట రోడ్డుకు మరమ్మత్తు చేయనందున—

To reduce the allotment of Rs. 34,92,07,000 for Community Development by Rs 100.

విశాఖజిల్లా యలమంచిలి తాలూకాలో ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో ఎన్.హెచ్. రోడ్డునుంచి పులిపర్తి, కృష్ణాపురం, మీదుగా వేగిరి రోడ్డును ఎన్.హెచ్. మంచి కొత్తలి రోడ్డును మరమ్మత్తు చేయనందున—

To reduce the allotment of Rs 34,92,07,000 for Community Development by Rs. 100-

విశాఖపట్నం నక్కపల్లి పంచాయతీ సమితిలో రుక్మి పురం కృష్ణాపురం రోడ్డు మధ్యనున్న కట్టనందున-

To r. ce the allotment of Rs. 34,92,07,000 for Commnnity Developmeet by Rs. 100

విశాఖజిల్లా యలమంచిలి పంచాయతీ సమితి ఎన్.ఎచ్.టి రోడ్డునుండి పోతిరెడ్డిపాలెం రోడ్డులోవున్న వాగుకు వంతెన నిర్మాణము చేయనందున-

To reduce the allotment of Rs. 34,92.07,000 for Community Development by Rs. 100.

The concept of panchayat raj, is to make the village as an inde ferent unit of Governance, this has not been done they are only existing n name, defeating the very purpose of administration at the gross root level.

To reduce the allotment of Rs. 34,92,07,000 for Community Development by Rs. 100.

For not constructing water tank at Malakajgiri village under P.W. Scheme (Hyderabad Dist.)

The motion was adopted and cut motion withdrawn.

Mr. Deputy Speaker:- -Now the question is:

"That the Government be granted a sum not exceeding Rs. 34,92 07,000 under Demand No. XL—Community Development·

"That the Government be granted a sum not exceeding Rs. 27,53,45,(00 under Demand No. XXIII—Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs. 4,95,87,000 under Demand No. XXV—Labour and Employment."

"That the Government be granted a sum not exceeding Rs, 7,18,62,000 under Demand No. XXII—Housing."

"That the Government be granted a sum not exceeding Rs. 99.88,000 under Demand No. X .XI— Relief and Rehabilitation.,

The motions were adopted and Demands granted.

Mr. Deputy Speaker:--The House now stands adjourned till 8-30 a m. on Monday, the 26th March, 1979,

2-46 p. m

[The House then adjourned to meet again at 8-30 a.m. on Monday, the 26th March, 1979.]